ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
మంగళవారం 04, ఆగస్టు 2026    16 పేజీలు

## అర్జీలను సత్వరమే పరిష్కరించాలి




**-జిల్లా కలెక్టర్ దివాకర్ టి ఎస్.**
**-ప్రజావాణిలో ప్రజల అర్జీలను స్వీకరించిన జిల్లా కలెక్టర్**

**కలెక్టరేట్, ఆగస్టు 3 (ప్రభాతవార్త)**
ప్రజలు తమ సమస్యలు తెలిపి సమర్పించిన దరఖాస్తులను పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్ జిల్లా అధికారులు ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో

16వ పేజీలో...

# మూడు దశాబ్దాల కాలంలో అంచనా వ్యయం ఐదు రెట్లు



- ప్రత్యేక శ్రద్ధ చూపిన నాటి ముఖ్యమంత్రి నేదురుమిల్లి
- అప్పట్లో తొలి అంచనా రూ.5.30కోట్లు
- ఈరోజు అది రూ.24వేలు
- 145.5 కిలోమీటర్ల గ్రావిటీ కెనాల్
- దుమ్ముగూడెం ఆనికట్ నుంచి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అదనపు అయకట్టు
- ఫీజిబిలిటీ నివేదిక దశలోనే రాజకీయ సంక్షోభం
- డిపిఆర్ వద్దే నిలిచిన మహాయజ్ఞం
- నీళ్ళు ఎదురెక్కవంటూ ప్రతిపక్షాలు గోల చేశాయన్న జలగం

## జలగం ప్రసాదరావు హయాంలోనే గోదావరి లిఫ్ట్ రూపకల్పన

**అశ్వారావుపేట/ప్రభాతవార్త**
ప్రస్తుత ప్రభుత్వాలు అత్యంత ప్రతిష్మాత్మకంగా ప్రచారం చేసుకుంటున్న సీతారామా లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టకి 1992 లోనే పునాదులు పడినట్లు హైద్రాబాద్ స్థాయి ఇరిగేషన్ ఉన్నతాధికారులు కొందరు ప్రభాతవార్త కిచ్చిన ఫీజిబిలిటీ నివేదిక తేటతెల్లం చేస్తున్నది. సాగునీటి పారుదల అంశంలో డైనమిక్ ముఖ్యమంత్రి జలగం వెంగళరావు ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చేసిన సేవలు ప్రాతఃస్మరణీయమని ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. అదే వారసత్వాన్ని

2వ పేజీలో...



### ప్రతిపక్షాలు గేలి చేశాయి : జలగం ప్రసాదరావు

దీనిపై జలగం ప్రసాదరావు ప్రభాతవార్తతో మాట్లాడుతూ., ఈ సంకల్పం తమ హయాంలో 1992లోనే పురుడు పోసుకున్నదని పేర్కొన్నారు. ఐతే నాటి రాజకీయ కుదుపు కారణంగా మరుగున పడిపోయిందని, తర్వాతి పాలకులు చాలాకాలం దీన్ని వదిలివేసినందుకు అంచనా వ్యయాలు ఇబ్బడి ముబ్బడిగా పెరిగాయని నొచ్చుకున్నారు. తాము రూపొందించిన డిజైన్లో ఇప్పుడున్నంత లిఫ్ట్ అవసరం లేదని.,చాలా భాగం గ్రావిటీమీదే నీరు కిందకి వచ్చేస్తుందన్నారు. ఐతే ఆయన ఈ సందర్భంగా ఒక ఆసక్తికర వ్యాఖ్య చేశారు. తాము ఆరోజున దుమ్ముగూడెం నుంచి గోదావరి నీటిని డ్రా చేసి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అదనపు ఆయకట్టు స్థిరీకరణ చేసేందుకు ప్రయత్నిస్తే కొందరు వామపక్ష లీడర్లూ.,ఈ యజ్ఞాన్ని తమ ఖాతాలో వేసుకునేందుకు తంటాలు పడుతున్న కొందరు సోకాల్డ్ లీడర్లూ., ఆరోజున ఈ లిఫ్ట్ ప్రయత్నాన్ని గేలిచేశారని, గోదావరి నది నుంచి ఇంత ఎత్తులో ఉన్న ఖమ్మం జిల్లాకు నీళ్ళు ఏవిధంగా ఎదురెక్కుతాయని విమర్శించారని, వాళ్ళందరి మనసులకూ ఈవిషయం తెలిసినా.,ఇప్పుడు మాత్రం అంతా తమ ఘనతేనని చెప్పుకుంటున్నారని పెదవి విరిచారు. ఏది ఏమైనా ఇకనైనా త్వరిత గతిన పూర్తిచేయాలని జలగం ఆకాంక్షించారు.

# ఆయకట్టు ఆవేదన

**చెరువులు, కుంటలపై నమ్మకం కూలింది**



- గణనీయంగా తగ్గనున్న వరి సాగు విస్తీర్ణం
- ప్రత్యామ్నాయ పంటల పైనా అంతర్మధనం

**జూలూరుపాడు, ప్రభాతవార్త**
ఈ ఏడాది తొలకరి సీజన్ వ్యవసాయరంగాన్ని మసకబార్చింది. వాణిజ్య పంటల సాగు సంగతి దయనీయ పరిస్థితుల్లో ఉండగా, వరి సాగు మాత్రం ప్రశ్నార్ధకంగా మారింది. జూన్, జూలై పంటల సాగు తరుణం మించిపోయినా ఇప్పటివరకు మండలంలో సరైన

9వ పేజీలో...

# వైద్య కళాశాల, యంగ్ ఇండియా స్కూల్ పనులు వేగవంతం చేయాలి



## మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

- వైద్య కళాశాల పనులను పూర్తి చేసి ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభించేందుకు సిద్ధం చేయాలి
- డిసెంబర్ నాటికి అన్ని పనులు పూర్తి చేయాలి
- వచ్చే విద్యా సంవత్సరం నుంచి విద్యార్థులకు అందుబాటులో ఉండాలి



**ఖమ్మం అర్బన్, ఆగస్టు 3 (ప్రభాతవార్త):**
ప్రభుత్వ వైద్య కళాశాల, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనులను వేగవంతం చేసి నిర్దేశిత గడువు లోగా పూర్తిచేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. సోమవారం రఘునాథపాలెంలోని ప్రభుత్వ వైద్య కళాశాల, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనులను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్,

2వ పేజీలో...



# గిరిజన సేవలే లక్ష్యం

**ఐటిడిఏ ఉద్యోగులకు పీఓ రాహుల్**

భద్రాచలం, ఆగస్టు 3( ప్రభాతవార్త)

16 లో...

# వైద్య కళాశాల,యంగ్ ఇండియా స్కూల్ పనులు వేగవంతం చేయాలి

మొదటి పేజీ తరువాయి..

సిపి సునీల్‌దత్‌లతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పనుల పురోగతిని సమీక్షించి అధికారులు,నిర్మాణ సంస్థ ప్రతినిధులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మాణ పనులను దశలవారీగా పూర్తిచేసేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక (షెడ్యూల్) సిద్ధం చేయాలని సూచించారు. వైద్య కళాశాల ప్రహరీ గోడ, హాస్టల్,అంతర్గత రహదారులు పూర్తిచేయాలని, అవసరమైన నిర్మాణ పనులకు సంబంధించిన రివైజ్డ్ ఎస్టిమేట్స్‌కు నిరంతరం ఫాలోఅప్ చేసి త్వరితగతిన ఆమోదాలు పొందాలని అధికారులను ఆదేశించారు. బాలికల హాస్టల్ నిర్మాణాన్ని సెప్టెంబర్ 1 నాటికి పూర్తి చేయాలని,విద్యార్థుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రాష్ట్ర వైద్య,ఆరోగ్యశాఖమంత్రి సి.దామోదర రాజనర్సింహతో టెలిఫోన్‌లో మాట్లాడి ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మాణ పనుల పూర్తి కోసం అదనంగా రూ.64 కోట్ల నిధులు మంజూరు చేయాలని కోరారు. నిర్మాణ పనులు తుది దశలో ఉన్నాయని, ప్రధానంగా విద్యుత్, మౌలిక సదుపాయాల పనులు మాత్రమే మిగిలి ఉన్నాయని, నిధులు మంజూరైతే పూర్తిచేసి కళాశాలను ప్రారంభించే అవకాశం ఉంటుందని వివరించారు.ముందుగా గ్రౌండ్, ఫస్ట్ ఫ్లోర్‌కు సంబంధించిన విద్యుత్ పనులను పూర్తిచేసి విద్యార్థుల వినియోగానికి సిద్ధం చేయాలని, సెప్టెంబర్‌లో హాస్టళ్ల నిర్మాణం,అక్టోబర్‌లో అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ పనులు పూర్తిచేసి, డిసెంబర్ చివరి నాటికి అన్ని నిర్మాణాలను పూర్తిచేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని మంత్రి స్పష్టం చేశారు.ఖమ్మంలో ముఖ్యమంత్రి కార్యక్రమం నిర్వహించనున్న నేపథ్యంలో అప్పటిలోగా అన్ని పనులను పూర్తి చేసి ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభోత్స వానికి సిద్ధం చేయాలని మంత్రి అధికారులకు సూచించారు. నిర్మాణ పనులకు సంబంధించి ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే జిల్లా కలెక్టర్, తన దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. అలాగే వైద్య శాఖ ఉన్నతాధికారులతో ఫోన్‌లో మాట్లాడి వైద్య కళాశాల పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ వేగవంతం చేయాలని సూచించారు. అనంతరం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనులను పరిశీలించిన మంత్రి మొత్తం 17 బ్లాకులు, పేరెంట్స్ లాంజ్, కిచెన్, డైనింగ్ హాల్‌తో పాటు అన్ని నిర్మాణాలను నాణ్యతతో పూర్తిచేయాలని ఆదేశించారు. ముఖ్యంగా హాస్టళ్లు, అకడమిక్ బ్లాకులు, అంతర్గత రహదారులు, ఇతర మౌలిక సదుపాయాల పనులపై ప్రత్యేక దృష్టిసారించాలని సూచించారు. వచ్చే ఏడాది ఏప్రిల్ నాటికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణాన్ని పూర్తిచేసి సంబంధిత శాఖకు అప్పగించాలని, వచ్చే విద్యా సంవత్సరం నుంచి విద్యార్థులకు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండేలా అన్ని పనులను సమయానికి పూర్తి చేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఖాదర్ బాబా, విద్యుత్ శాఖ ఎస్ఈ శ్రీనివాసచారి, ఆర్డీఓ శ్రీనివాస్, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, వైద్యశాఖ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# మూడు దశాబ్దాల కాలంలో అంచనా వ్యయం ఐదు రెట్లు

మొదటి పేజీ తరువాయి..



ఆయన కుమారుడు జలగం ప్రసాదరావూ చిత్తశుద్ధితో కొనసాగించారనడానికి ఇంతకుమించి నిదర్శనం మరోటి ఉండదు. నేదురుమిల్లి జనార్ధనరెడ్డి ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడు దుమ్ముగూడెం ఆనికట్ నుంచి లిఫ్ట్ ఏర్పాటుచేసి ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటుగా పొరుగున ఆనుకుని ఉన్న నల్గొండ,వరంగల్ జిల్లాల్లోని కొన్ని ప్రాంతాలకూ గోదారి నీటిని మళ్ళించేందుకు ఆరోజుల్లోనే పునుదులు పడ్డాయి. ప్రతీ ఏటా జూన్ నుంచి ఆగష్టు దాకా 36870 హెక్టార్ల కొత్త ఆయకట్టు కోసం 10.52 టిఎంసిఎఫ్‌టి నీటిని దారి మళ్ళించేందుకు అన్ని నివేదికలూ ఆనాడే సిద్ధమయ్యాయి. తల్లాడ రెగ్యులేటర్ కింద ఎన్ఎస్‌పి ఆయకట్టు స్థిరీకరణ, అలానే అశ్వాపురం, పాల్వంచ, కొత్తగూడెం, కల్లూరు, సత్తుపల్లి, పెనుబల్లి వంటి వెనుకబడిన ప్రాంతాల సాగుకోసం ఈ స్కీంని ఉద్దేశించినట్లు ఆ నివేదికలో స్పష్టగా ఉన్నది. డిస్చార్జ్‌హెడ్ 33.31క్యుమెక్స్, ఖరీఫ్‌లో పంపింగ్ దినాలు 153, ప్రతీరోజూ 22 గంటల పంపింగ్, 145.5కిలోమీటర్ల గ్రావిటీ కెనాల్, వంటి సేలియంట్ ఫీచర్స్ ఇందులో ఉన్నాయి. లంకాసాగర్ స్థిరీకరణకు 0.30 టిఎంసిఎఫ్‌టి నీటిని కేటాయించారు. దీనికోసం ముఖ్యమంత్రి ఒక నిపుణుల కమిటీని నియమించారు కూడా.

**గోదావరి నదిపై ఇన్‌టేక్**

దుమ్ముగూడెం ఆనికట్ కుడివైపున గోదారి నీటిని డ్రా చేయడానికి ఇన్‌టేక్ వెల్ ని ప్రతిపాదించారు. 49.38 మీటర్ల క్రస్ట్ లెవెల్‌గా చూపించారు. ఇక్కడే మొదటి దశ పంపింగ్, తదనుగుణ సాంకేతిక సమస్యల పరిష్కారాన్ని చూపుతూ నీటిని ముందుకు నడిపించాలని అందులో పొందుపరిచారు. 25 వ కిలోమీటర్ వద్ద కృష్ణసాగర్ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్, 72.60 కిలోమీటర్ వద్ద సింగభూపాలెం ట్యాంక్ ల నిర్మాణం ద్వారా జలసిరుల నిల్వలకు లక్ష్యంగా పెట్టుకున్నారు. ఐతే ప్రస్తుత సీతారామాలిఫ్ట్ లోని డిజైన్లతో పోలిస్తే పాత డిజైన్లో గ్రావిటీ కాలువల పరిధే అధికమని ఈ నివేదికలు తెలియజేస్తున్నాయి. కేవలం మూడేళ్ళలో మొత్తం ప్రాజెక్ట్ పూర్తవ్వాల్సిందేనని లక్ష్యంగా పెట్టుకున్నట్లు పేజ్ నెంబర్ 16 లో నిర్దేశించడం గమనార్హం. 4 ప్రాంతాల్లో 61,820 కిలోవాట్ల శక్తిగల (83వేల హెచ్‌పి) మోటార్లకోసం కిర్లోస్కర్ బ్రదర్స్ లిమిటెడ్‌కి ఆర్డర్ ఇవ్వాలనీ చెప్పారందులో. ఫారిన్‌ఎక్స్ఛేంజ్ ఎలిమెంట్ కి ప్రత్యేక వివరణ ఇచ్చారు. ఇలా ఆనాటి అంచనాల్లో ఎన్నో సాంకేతిక అద్భుతాలున్నాయి. ఐతే మారిన అప్పటి రాజకీయ పర్యవసానాల నేపథ్యంలో ఈ మహత్తర ఆలోచన మరుగున పడింది. ఆరోజున కేవలం రూ.547.30 కోట్లతో పూర్తవ్వాల్సిన ప్రాజెక్ట్ ఈరోజున 30 ఏళ్ళు దాటాక దాదాపు ఐదురెట్టు పెరిగి రూ.24వేల కోట్లకు చేరింది. పూర్తయ్యేనాటికి ఇంకెంత పెరుగుతుందో చెప్పలేం.

# రేగా కాంతారావును వెంటనే అరెస్ట్ చేయాలి

**-ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ద్వారా కఠిన శిక్ష విధించాలని కాంగ్రెస్ నేతల డిమాండ్**

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త:**

ఒక యువతిని లైంగికంగా, మానసికంగా వేధించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావును వెంటనే అరెస్ట్ చేయాలని బూర్గంపహాడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పూలపల్లి సుధాకర్‌రెడ్డి, పినపాక నియోజకవర్గ బి బ్లాక్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బర్ల నాగమణి, సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షులు కిషోర్ శివరాం నాయక్‌లు డిమాండ్ చేశారు.మండల కేంద్రంలోని స్థానిక మార్కెట్ యార్డులో మండల పార్టీ అధ్యక్షులు పూలపల్లి సుధాకర్ రెడ్డి అధ్యక్షతన సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ..మహిళలపై అన్యాయాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రేగా కాంతారావుపై వచ్చిన ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి,నిజాలు తేల్చాలని కోరారు.ఆరోపణలు రుజువైతే ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ద్వారా కఠిన శిక్ష విధించాలని డిమాండ్ చేశారు.తనపై వచ్చిన ఆరోపణలను నిరూపించుకునేంతవరకు రేగా కాంతారావు మహిళా లోకానికి క్షమాపణ చెప్పాలని మహిళా కాంగ్రెస్ నేత బర్ల నాగమణి అన్నారు. అప్పటివరకు పినపాక నియోజకవర్గంలో ఆయన పర్యటనలను అడ్డుకుంటామని హెచ్చరించారు. మహిళల భద్రత కోసం మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసనలు కొనసాగిస్తామని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ భజన సతీష్, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి వారాల వేణు, యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడమకంటి సుధాకర్ రెడ్డి, మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు మంద నాగరాజు, సర్పంచులు తాటివాణి, పూణే సురేందర్, బాదం వెంకటేశ్వర్ రెడ్డి, ఐఎన్టీయూసీ జిల్లా కార్యదర్శి పోతిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ కార్యదర్శి రహీం ఖాన్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నిమ్మల హరీష్, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు సుగుణ, సోషల్ మీడియా కోఆర్డినేటర్ దునుకు రాము, యూత్ కాంగ్రెస్ నాయకులు సుశాంత్ రెడ్డి, తిరుపతి చంటి, చంచలపు శ్రీనివాసరావు, చిప్పా రాజు, లాలయ్య పాల్గొన్నారు.

# పర్ణశాల పుణ్యక్షేత్రానికి విద్యుత్ లైన్ ఏర్పాటుచేయాలి

**-పలు సమస్యలపై కలెక్టర్‌కు వినతిపత్రం**

**సమర్పించిన పర్ణశాల సర్పంచ్**

**దుమ్ముగూడెం ప్రభాతవార్త:**

పుష్కరాలకు పర్ణశాల పుణ్యక్షేత్రాన్ని వచ్చే భక్తుల కోసం పలు సౌకర్యాలు ఏర్పాటు చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్‌ని పర్ణశాల గ్రామపంచాయతీ సర్పంచ్ వాగే ఖాదర్‌బాబు కలిసి విన్నవించారు. సోమవారం గ్రీవెన్స్‌లో కలెక్టర్‌ను కలిసిన సందర్భంగా కలెక్టర్‌తో మాట్లాడుతూ వచ్చే ఏడాది జరగనున్న గోదావరి పుష్కరాలకు పర్ణశాల పుణ్యక్షేత్రానికి లక్షల మంది భక్తులు వచ్చే అవకాశం ఉందని పర్ణశాల క్రాస్ రోడ్ నుండి నార చీరల ప్రాంతాన్ని తిలకించి ఆలయానికి వస్తుంటారని ఈ క్రమంలో పర్ణశాల క్రాస్ రోడ్డు నుండి ఆలయం వరకు విద్యుత్ సౌకర్యం లేక వీది దీపాలు లేక ఆ ప్రాంతమంతా చీకటి మయంగా ఉంటుందని చుట్టూ పొలాలతో నిండి ఉండడం వల్ల విషసర్పాలు నిత్యం సంచరిస్తూ ఉంటాయని పర్ణశాల క్రాస్ రోడ్ నుండి ఆలయం వరకు కొత్తగా విద్యుత్తులైన ఏర్పాటు చేస్తే వీరి దీపాలు ఏర్పాటు చేయడం వల్ల భక్తులు పుణ్యక్షేత్రానికి వచ్చి వెళ్లడానికి వీలుంటుందని తెలిపారు. దీంతోపాటు విబిజి రాంజీ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరైన నిధులు గ్రామపంచాయతీ మ్యాచింగ్ గ్రాంట్ నిధులు మొత్తం ఐదు లక్షల రూపాయలతో మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టుటకు గ్రామపంచాయతీకి ఎటువంటి స్థలం లేదని పర్ణశాలలో స్థలం చూపించి కేటాయించాలని కలెక్టర్‌కి విజ్ఞప్తి చేశారు. దీంతోపాటు పర్ణశాలకు తరచూ విద్యుత్ అంతరాయం కలుగుతుందని పర్ణశాలకు టౌన్ ఫిడర్ విద్యుత్తు లైను ఏర్పాటు చేసి ఏబి స్విచ్చులు ఏర్పాటు చేయాలని ఆయనకు విన్నవించారు. పర్ణశాల సర్పంచ్ ఇచ్చిన వినతులను సంబంధిత అధికారులను పిలిపించిన కలెక్టర్ ఈ సమస్యలను పరిశీలించి పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా సర్పంచ్ వాగే ఖాదర్ బాబుతోపాటు మాజీ సర్పంచ్ కొమరం దామోదర్‌రావు, గోసంగి కిరణ్, పూనెం నాగేశ్వరరావు, పూనెం భూపతిరావు తదితరులు పాల్గొన్నారు.

# దళారీ వ్యవస్థకు తావులేదు...

**పారదర్శికంగాసమస్యలు పరిష్కారం...**

**డిప్యూటీ కలెక్టర్ (ట్రైని) ఇంచార్జ్ తాహసిల్దార్ మురళి**

**దమ్మపేట రూరల్ ఆగస్ట్ 3 ప్రభాతవార్త**

దళారీ వ్యవస్థకు తావు లేదని, దళారులను నమ్మి మోసపోవద్దని పారదర్శకంగా సమస్యలు పరిష్కరించుకోవాలని డిప్యూటీ కలెక్టర్, దమ్మపేట ఇంచార్జ్ తాహసిల్దార్ మద్దినేని మురళి అన్నారు. సోమవారం ప్రభావా వార్తతో మాట్లాడుతూ గతంలో జరిగిన పరిణామాల దృష్ట్యా దమ్మపేట తహ సిల్దార్ కార్యాలయంలో దళారి వ్యవస్థ ను రద్దు చేశామని, దళారులను కలవ లసిన అవసరం లేదని మురళి అన్నారు. దరఖాస్తు పారదర్శకంగా ఎటు వంటి దళారి వ్యవస్థ తావు లేకుండా సమస్య పరిష్కరించడం జరుగు తుందాన్నారు. కులం, ఆదాయం, స్థానిక నివాస, జనన, మరణ ,కుటుంబ సభ్యుల ధ్రువీకరణ అన్ని రకాల దరఖాస్తుల, భూములకు సంబంధించిన సమస్యలను నేరుగా ప్రజలు తనను కలవాలని సూచించారు.దమ్మపేట రెవెన్యూ కార్యాలయాన్ని దళారీ వ్యవస్థ నుంచి రక్షించడానికి ప్రయత్నాలు ప్రారంభించామన్నారు. తను ఇక్కడ పని చేసినంతకాలం న్యాయంగా పనిచేస్తానన్నారు. భూ సమస్యలను నేరుగా పర్యవేక్షిస్తానని, నీతి, నిజాయితీగా సమస్యలు పరిష్కరించటమే తన లక్ష్యమన్నారు. అవినీతినీ ప్రోత్సహించనని, చిన్న పెద్ద భేదాలు చూడనని న్యాయం వైపు నిలబడతానన్నారు. ఎటువంటి ఒత్తిడిలు వచ్చిన ఎదుర్కొంటానన్నారు.

**అక్రమ మట్టి తోలకాలపై ఉక్కు పాదం...**

ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా మట్టి,ఇసుక తోలకాలు జరిపిన వారిపై ఉక్కు పాదం మోపుతామన్నారు. మట్టి తోలకాలతో ట్రాక్టర్లు, జెసిబిలు, ట్రీప్పర్లను పట్టుబడితే సీజ్ చేయడం జరుగుతుందన్నారు. అక్రమ మట్టి తోలకాలు జరిగే ప్రాంతాలలో ఆ గ్రామస్తులను సమన్వయం చేసుకుంటూ అధికారులతో నిఘా ఏర్పాటు చేశామన్నారు.అక్రమ మట్టి తోలకాలు జరిగితే గ్రామస్తులు తమకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

# అంగన్వాడి కేంద్రంలో తల్లిపాలు వారోత్సవం

**దమ్మపేట రూరల్ ఆగస్టు 3 ప్రభాతవార్త**

రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ఆదేశాలు మేరకు దమ్మపేట ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని దమ్మపేట వన్ సెంటర్ అర్బన్ కాలనీలో సోమవారం తల్లిపాలు వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రాజెక్టు అధికారి హేమసత్య శ్రీ, మల్లారం సెక్టార్ సూపర్వైజర్ సాలమ్మ లు ,హాజరై బిడ్డ పుట్టిన గంటలోపే తల్లిపాలు త్రాగించాలని, ఈ తల్లిపాలు వల్ల వ్యాధి నిరోధక శక్తి ఉంటుందని తల్లిపాలు యొక్క ప్రాముఖ్యతను తల్లులకు వివరించారు. ఈ కార్యక్రమంలో దమ్మపేటవన్ టీచర్ చక్రపు సుమతి, కోత మిషన్ ఏరియాటీచరు గౌసియా బేగం, ఆయాలు, గర్భిణీలు బాలింత లుహాజరైన వారిలో ఉన్నారు.

# చోరీ కేసును ఛేదించిన ఇల్లందు పోలీసులు....

**49 గ్రాముల బంగారం స్వాధీనం**
**- నిందితురాలు అరెస్ట్..**
**అప్రమత్తమైన పెట్రోలింగ్ సిబ్బందితో వెలుగులోకి కేసు**
**- డీఎస్పీ వెంకన్న బాబు**



**ఇల్లందు, ఆగస్టు 3, ప్రభాతవార్త:** పట్టణంలోని కాకతీయ నగర్‌లో జరిగిన బంగారం చోరీ కేసును ఇల్లందు పోలీసులు చాకచక్యంగా ఛేదించారు. కేసులో నిందితురాలిని అరెస్టు చేసి, ఆమె వద్ద నుంచి మొత్తం 49 గ్రాముల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నట్లు ఇల్లందు డీఎస్పీ యు. వెంకన్న బాబు తెలిపారు. సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ కేసు వివరాలను వెల్లడించారు. కాకతీయ నగర్‌కు చెందిన వృద్ధ దంపతుల ఇంట్లో పనిమనిషిగా పనిచేస్తున్న వేమూరి షిబా రాణి అలియాస్ సీత ఆర్థిక ఇబ్బందులను కారణంగా చూపుతూ యజమానుల ఇంట్లో ఉన్న బంగారు ఆభరణాలపై కన్నేసిందన్నారు. గత జూన్ 7న మధ్యాహ్న సమయంలో ఇంటి యజమానురాలు నిద్రలో ఉండగా బీరువా తెరిచి బంగారు ఆభరణాలను అపహరించినట్లు విచారణలో తేలిందన్నారు. అనంతరం చోరీ చేసిన ఆభరణాలను తన స్వగ్రామానికి తీసుకెళ్లి భర్తకు అప్పగించినట్లు తెలిపారు. చోరీ చేసిన బంగారంలో ఒక బంగారు చైన్‌ను ఇల్లందులోని సీఎస్బీ బ్యాంకులో తాకట్టు పెట్టి వచ్చిన నగదుతో అప్పులు తీర్చడంతో పాటు వ్యక్తిగత అవసరాలకు ఖర్చు చేసినట్లు డీఎస్పీ వెల్లడించారు. మిగిలిన ఆభరణాలను ఇంట్లో దాచిపెట్టి, వాటిని విక్రయించేందుకు ఖమ్మం వెళ్లాలని యత్నించినట్లు చెప్పారు. ఈ క్రమంలో ఇల్లందు కరెంట్ ఆఫీస్ సమీపంలో బస్సు కోసం వేచి ఉన్న నిందితురాలి ప్రవర్తనపై విధుల్లో ఉన్న పెట్రోలింగ్ పోలీసులకు అనుమానం రావడంతో ఆమెను అదుపులోకి తీసుకుని విచారించగా చోరీ వ్యవహారం వెలుగులోకి వచ్చినట్లు వివరించారు. నిందితురాలి వద్ద నుంచి 25 గ్రాముల రెండు వరుసల బంగారు నంతాడు, 20 గ్రాముల నల్లపూసల బంగారు గొలుసు, 4 గ్రాముల బంగారు మంగళసూత్రాల జతను స్వాధీనం చేసుకుని మొత్తం 49 గ్రాముల బంగారాన్ని రికవరీ చేసినట్లు డీఎస్పీ తెలిపారు. అప్రమత్తమైన పెట్రోలింగ్ సిబ్బంది, కేసును వేగంగా దర్యాప్తు చేసిన సీఐ, ఎస్ఐల సమన్వయంతోనే నిందితురాలిని అరెస్టు చేసి చోరీ సొత్తును స్వాధీనం చేసుకోవడం సాధ్యమైందని డీఎస్పీ వెంకన్న బాబు అభినందించారు. విలేకరుల సమావేశంలో ఇల్లందు సీఐ తాటిపాముల సురేశ్, ఎస్ఐ కొత్తపల్లి ఉమతో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# గంజాయి అక్రమ రవాణా కేసులో ఇద్దరికి జైలు...

**కొత్తగూడెం లీగల్, ఆగస్టు 3 ప్రభాతవార్త:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి ఎస్. సరిత ఇద్దరికీ 5 సంవత్సరంల జైలు శిక్ష తో 25 వేలు చొప్పున ఇద్దరికి జరిమానా విధిస్తూ సోమవారం తీర్పు చెప్పారు. బూర్గంపాడు ఎస్ఐ బాలకృష్ణ విశ్వాసనీయ సమాచారం మేరకు తన సిబ్బందితో పెట్రోలింగ్ చేయుచుండగా సారపాక బస్ స్టాప్ సెంటర్ రోడ్డు వద్ద 2020 మార్చ్ 22న హోండా స్కూటీపై ఇద్దరు వ్యక్తులు వస్తున్నారు. వారిని తనిఖీ చేయగా 20 కిలోల గంజాయి దొరికగా వారు మహబూబాద్ జిల్లా మరిపెడ బంగ్లా కు చెందిన బీమనపల్లి శ్రీనివాసులు, రావిరాల లక్ష్మీనారాయణలు గా గుర్తించి బూర్గంపాడు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా అప్పటి ఎస్ఐ. సోమేశ్వరరావు కేసు నమోదు చేసుకోగా అప్పటి సర్కిల్ ఇన్స్పెక్టర్లు పి.నవీన్ టీ.సత్యనారాయణలు దర్యాప్తు అనంతరం కోర్ట్ లో ఛార్జ్ షీట్ దాఖలు చేశారు. కోర్టులో ఏడు గురి సాక్షులను విచారించిన అనంతరం శ్రీనివాసులు లక్ష్మీనారాయణ పై నేరము నిర్ధారించి, ఇదరికి 5 సంవత్సరాలు జైలు, చెరో 25 వేల రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ తరపున పి.ఫణి కుమార్ నిర్వహించారు. కోర్టు నోడల్ ఆఫీసర్ డి.రాఘవయ్య, కోర్ట్ లైజాన్ ఆఫీసర్ ఎస్.వీరభద్రం కోర్టు డ్యూటీ ఆఫీసర్ పిసి అక్రమ్ లు సహకరించారు.

## ముచ్చర్ల క్రాస్ రోడ్ -ఏన్కూర్ ప్రధాన రహదారి

# మరమ్మతులు తక్షణమే నిర్వహించాలి

**కామేపల్లి, ఆగస్టు 3 ప్రభాతవార్త :** కామేపల్లి మండలం ముచ్చర్ల క్రాస్ రోడ్డు నుండి ఏన్కూర్ ప్రధాన రహదారి మరమ్మతులు తక్షణమే చేయాలని సీపీఎం మండల నాయకులు బాదావత్ శ్రీను ప్రభుత్వాన్ని, సంబంధిత అధికారులను సోమవారం డిమాండ్ చేశారు. గత ఐదేళ్లుగా ఈ రహదారి దయనీయ స్థితిలో





ఉందని, రోడ్డు మరమ్మతుల కోసం సీపీఎం ఆధ్వర్యంలో అనేక ఆందోళనలు, నిరసనలు నిర్వహించడంతో పాటు సంబంధిత అధికారులకు పలుమార్లు వినతిపత్రాలు అందజేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని విమర్శించారు. రు.రోడ్డు పూర్తిగా దెబ్బతిని నడంతో ప్రతి రోజు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని, ద్విచక్ర వాహనదారులు తరచూ ప్రమాదాలకు గురై కాళ్లు, చేతులు విరగొట్టుకుంటున్నారని తెలిపారు. ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారిన ఈ రహదారిని ఇకనైనా అధికారులు వెంటనే మరమ్మతు చేసి ప్రజలకు సురక్షిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని కోరారు. లేని పక్షంలో సీపీఎం ఆధ్వర్యంలో ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన



కార్యక్రమాలు చేపట్టి సంబంధిత అధికారులను నిలదీస్తామని బాదావత్ శ్రీను హెచ్చరించారు.

## భూ సర్వేపై రైతులకు అవగాహన.

**.కూసుమంచి, (ప్రభాతవార్త) :** ప్రభుత్వం కూసుమంచి మండలాన్ని పైలట్ ప్రాజెక్టుగా భూ సర్వే నిర్వహించేందుకు తీసుకుందని, అందుకు అనుగుణంగా రైతులంతా సిద్ధంగా ఉండాలని తహసీల్దార్ డీ సైదులు తెలిపారు. భూ భారతి భూ సర్వే రీ సర్వే లో భాగంగా సోమవారం ఈశ్వర మాదారం, భగత్ వీడు, మల్లేపల్లి రెవెన్యూ గ్రామాలలో పూర్తిస్థాయిలో రీ సర్వే చేయుటకు రైతులకు గ్రామ సభల ద్వారా అవగాహన సదస్సులను నిర్వహించి సర్వేలో చేపట్టే అంశాలను తహసీల్దార్ రైతులకు తెలియజేశారు. విషయమై రైతులకు సర్వే సమయంలో తమ వద్ద ఉన్న ఆధారాలు, ఆధార్ కార్డు పాత పట్టాదారు పాస్ పుస్తకాలు, వారి పొలాల దగ్గరకి ఉన్న ఇతర కాగితం రూపేనా ఎలాంటి ఆధారాలున్నా వారి పొలాల దగ్గరకి సర్వే చేయు సమయంలో తీసుకొని రావాలన్నారు. సర్వే చేపట్టే మూడు రోజుల ముందు రైతులకు నోటీసులు ఇచ్చి సర్వే తేదీలను తెలియజేస్తామని



తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్ ఖమ్మం, సర్వేయర్లు వెంకటేశ్వర్లు, మురళి లైసెన్స్ సర్వేయర్లు, మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ లు జ్యోతి, రాము, సంబంధిత గ్రామాల జిపిఒలు, సెక్రటరీలు, రైతులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

# విద్యార్థులలో అభ్యసన ఫలితాల సాధనే ధ్యేయంగా పనిచేయండి



**కామేపల్లి, ఆగస్టు 3 ప్రభాతవార్త:** విద్యార్థులలో అభ్యసన ఫలితాల సాధనే ధ్యేయంగా పనిచేయాలని జిల్లా విద్యా శాఖ అధికారి జి.సదానం దం, జిల్లా అకడమిక్ మాని టరింగ్ అధికారి పి.ప్రభాకర్ రెడ్డి ఉపాధ్యాయులను కోరారు. కామేపల్లి మండలం ముచ్చర్ల జాస్తిపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాలను సోమవారం సంద ర్శించారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనం ను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. వంట చేసే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వంట పాత్రలను కూడా శుభ్రం చేసుకున్న తర్వాత మా త్రమే వంట ప్రారంభించాలని సూచించారు. అదే విధంగా ముచ్చర్ల, జాస్తిపల్లి ప్రాథమిక పాఠశాలల పిల్లలను ఒకే దగ్గర ఉంచి బోధనాభ్యాసన ప్రక్రియలను నిర్వహించాలని కామేపల్లి మండల విద్యా శాఖ అధికారి జి.వెంకటేశ్ కు సూచించారు. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యా యులు, ఏ ఏ పీ సి, సర్పంచ్ ల సహకారాన్ని తీసుకోవాల ని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, మధ్యాహ్న భోజనం వర్కర్లు తదితరు లు పాల్గొన్నారు.

# కారేపల్లి సొసైటీ పహారీ పనులు ప్రారంభం



**కారేపల్లి ఆగస్టు 3 ప్రభాతవార్త** కారేపల్లి సొసైటీ చుట్టు ప్రహరీ గోడ నిర్మాణ పనులను సోమవారం ప్రారంభించారు. పహారి పనులను సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, సర్పంచ్ మేదరి వీరప్రతాప్(టోనీ)లు ప్రారంభించారు. ప్రహరి గోడ నిర్మాణానికి మొదటి విడుతగా వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ నియోజవర్గ స్పెషల్ అభివృద్ధి నిధులు రూ. 5లక్షలు మంజూరు చేయటం జరిగింది. ఆ నిధులతో ప్రహరి నిర్మాణ పనులకు గ్రామపంచాయతీ తీర్మాణంతోపనులను చేపట్టారు. ఈసందర్బంగా చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ సొసైటీ ద్వారా రైతులకు అన్ని రకాలు సేవలను అందిస్తున్నామని, ప్రభుత్వ పథకాలను అమలు చేయటం జరుగుతుందన్నారు. మరిన్ని సేవలు అందించటానికి సొసైటీకి అనుబంధంగా రైతు ఉత్పత్తిదారుల సంస్థ (ఎఫ్.పీ.వో) ను ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. దానిలోరూ.2వేలు కట్టి సభ్యులుగా చేరాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు తోటకూరి రాంబాబు, సొసైటీ కార్యదర్శి బొల్లు హనుమంతరావు, ఉపసర్పంచ్ పెద్దమ్మ భాగ్యలక్ష్మి, డైరక్టర్లు అడ్డగోడ ఐలయ్య, దేగల ఉపేందర్, వార్డు సభ్యురాలు అంకోలు విజయ, గ్రామపెద్దలు పెద్దమ్మ సత్యం, కేలోత్ రవి, పెండ్ర నాగేశ్, శంకర్ , రాంబాబు తదితరులు పాల్గొన్నారు.






# డైలీ వేజ్ వర్కర్ల సమస్యల పరిష్కారానికి హామీ

**-డైలీ వేజ్ వర్కర్ల సమస్యలు నేరుగా చెప్పండి.. త్వరగా పరిష్కరిస్తాం**

**-డీడీ ట్రైబల్ వెల్ఫేర్ అధికారి చందన**

**భద్రాచలం, ఆగస్టు 3( ప్రభాతవార్త ):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న డైలీ వేజ్ వర్కర్ల సమస్యలు ఏవైనా ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి సాధ్యమైనంత త్వరగా చర్యలు తీసుకుంటానని జిల్లా గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ (డీడీ) చందన తెలిపారు. సోమవారం భద్రాచలం ఐటీడీఏ సమావేశ మందిరంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన డీడీ చందనను



తెలంగాణ రాష్ట్ర డైలీ వేజ్ వర్కర్స్ యూనియన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు డైలీ వేజ్ వర్కర్ల సమస్యలను ఆమె దృష్టికి తీసుకువచ్చారు. వర్కర్లు ఎంతో కష్టపడి విధులు నిర్వహిస్తున్నారని, వారి శ్రమకు తగిన గుర్తింపు లభించేలా పెండింగ్‌లో ఉన్న వేతనాల చెల్లింపునకు చర్యలు తీసుకుంటానని చందన హామీ ఇచ్చారు. డైలీ వేజ్ వర్కర్లకు సంబంధించిన ఏ సమస్య ఉన్నా యూనియన్ నాయకులు నేరుగా తనను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర డైలీ వేజ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు రాజు, మహిళా అధ్యక్షులు రమకళ, సుజాత, ఉపాధ్యక్షురాలు తాటి ఉమా, కార్యదర్శి సోడియం బాబురావు, సహాయ కార్యదర్శి పూణ్యం సమ్మక్క, సలహాదారుడు బత్తుల శ్రీను, ఆర్గనైజర్లు విజయలక్ష్మి ్ర, వీరాస్వామి, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## ఎంఈఓగా బెక్కంటి బాధ్యతల స్వీకారం

**భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త:**



భద్రాచలం మండల నూతన విద్యాశాఖ అధికారిగా (ఎంఈఓ) బెక్కంటి శ్రీనివాసరావు సోమవారం ఉదయం బాధ్యతలు స్వీకరించారు. జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు భద్రాచలం మండల విద్యా వనరుల కేంద్రం (ఎంఆర్సీ )లో జరిగిన కార్యక్రమంలో ఆయన పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఇంతకుముందు మండల విద్యాశాఖ అధికారిగా పనిచేసిన టి.రమా నుంచి అధికారికంగా బాధ్యతలను స్వీకరించారు. అనంతరం రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యా యులు లక్ష్మీ ్మనారాయణ, స్థానిక ఐటీసీ పేపర్‌బోర్డ్ కాంట్రాక్టర్ పాకాల దుర్గాప్రసాద్, జగదీష్ కాలనీ ప్రధానోపాధ్యాయులు రాజా శ్రీనివాస్, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు బెక్కంటి శ్రీనివాసరావును పూలగుచ్ఛాలతో అభినందించి, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నూతన ఎంఈఓ బెక్కంటి శ్రీనివాసరావుకు పలువురు ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు శుభాకాంక్షలు తెలిపారు. విద్యాభివృద్ధికి సమష్టిగా కృషిచేస్తామని ఆయన పేర్కొన్నారు

## రామయ్యకు కలర్ ప్రింటర్ల విరాళం

**భద్రాచలం కల్చరర్, ఆగస్టు 3 (ప్రభాతవార్త):**



భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామివారిపై భక్తి, కృతజ్ఞతాభావంతో రాజమండ్రికి చెందిన వీరబ్రహ్మానందస్వామి సోమవారం దేవస్థానానికి రెండు కలర్ ప్రింటర్లను విరాళంగా అందజేశారు. దేవస్థానం ఈవో దామోదరరావుకు ప్రింటర్లను అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సాయిబాబా ఆలయ కోశాధికారి గొర్ల వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన స్నేహితుడు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. గత మే 9న స్వామివారి దర్శనానికి వచ్చిన సమయంలో వీర బ్రహ్మానంద స్వామి రూ.3.5 లక్షల విలువైన బంగారు బ్రాస్లెట్‌ను రామాలయంలో పోగొట్టుకున్నారని తెలిపారు. ఆ బ్రాస్లెట్ కొత్తగూడెంకు చెందిన వెంకటేశ్వర్లుకు లభించగా, భద్రాచలానికి చెందిన గొర్ల వెంకటేశ్వరరావు సహకారంతో దేవస్థానం అధికారులకు అప్పగించారని చెప్పారు. దేవస్థానం అధికారులు బ్రాస్లెట్ యజమానిని గుర్తించి భద్రంగా తిరిగి అందజేయడంతో, అది స్వామివారి అనుగ్రహంగా భావించిన వీర బ్రహ్మానంద స్వామి కృతజ్ఞతగా దేవస్థానానికి రెండు కలర్ ప్రింటర్లను విరాళంగా సమర్పించినట్లు తెలిపారు.

## దివంగత రాజయ్యకు పొదెం ఘన నివాళి

**భద్రాచలం, ఆగస్టు 3 ప్రభాతవార్త:**



భద్రాచలం మాజీ శాసనసభ్యులు, ప్రజా నాయకుడు దివంగత సున్నం రాజయ్య 6వ వర్థంతి సందర్భంగా మాజీ ఎమ్మెల్యే, ఏఐసీసీ సభ్యులు, ఏఐసీసీ శాశ్వత ఆహ్వానితులు పొదెం వీరయ్య ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజా సేవనే పరమావధిగా భావించి నిస్వార్థ రాజకీయాలకు నిలువెత్తు నిదర్శనంగా నిలిచిన నాయకుడు సున్నం రాజయ్య అని కొనియాడారు. నిరాడంబర జీవనం, నిజాయితీ, ప్రజల పట్ల అంకితభావం, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం ఆయన చేసిన సేవలు భద్రాచలం ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని పేర్కొన్నారు. పదవిని ప్రజాసేవకు ఒక సాధనంగా భావించి, స్వార్థరహిత రాజకీయాలకు ఆదర్శంగా నిలిచిన మహోన్నత నాయకుడిగా సున్నం రాజయ్యను స్మరించుకున్నారు. ఆయన ఆశయాలు, విలువలు, ప్రజల పట్ల ఉన్న ప్రేమ భావితరాలకు స్ఫూర్తిగా నిలవాలని ఆకాంక్షి స్తూ, ఆ మహానేత ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. భద్రాచలం ఏజెన్సీ ప్రాంత అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి సున్నం రాజయ్య అందించిన సేవలను చిరస్మరణీయంగా స్మరించుకుంటూ ఆయనకు వినమ్ర నివాళులు అర్పించారు.

## మచ్చ లేని గిరిజన నాయకుడుపై కేసు పెట్టడం సమంజసం కాదు

**-మండల మైనార్టీ ప్రధాన కార్యదర్శి గుల్ మహమ్మద్**

**సారపాక, ఆగస్టు 3 (ప్రభాత వార్త):**



కొన్ని రోజుల నుంచి మీడియాలో ప్రచారం జరిగినటువంటి కేసు విషయమై మా నాయకుడు రేగా కాంతారావు ఎటువంటి తప్పు చేయలేదని ఆయనపై తప్పుడు కేసులు పెట్టడం సమంజసం కాదని బిఆర్ఎస్ పార్టీ మండల మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి గుల్ మహమ్మద్ అన్నారు. ప్రజలకు సేవ చేయాలని లక్ష ్యంతో ప్రజాక్షేత్రంలో నిలబడి ప్రజా సేవ చేయాలని ఆయనను చూసి నేర్చుకున్నామని అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఆయనకు వచ్చే పేరుని సహించలేక ఈర్ష్యతో తప్పుడు కేసులు పెట్టడం సమంజసం కాదని అన్నారు. మా గిరిజన నాయకుడు అభివృద్ధి ప్రదాతని మీరు ఎన్ని ఇబ్బందులు పెట్టిన ఎన్ని కేసులు పెట్టిన క్లీన్‌గా బయటకు వస్తాడని అన్నారు. మీరు ఎంత సునకా ఆనందం పొందిన అది కొన్ని రోజుల వరకు అని గుర్తుపెట్టుకోండి...రాబోయే రోజుల్లో రేగా కాంతారావు గెలుపు ఎవరు ఆపాలనుకున్న ఆగే పరిస్థితి ఉండదు చేత కాని రాజకీయం చేయకుండా ధైర్యంగా ముందుకు వచ్చి మమ్మల్ని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని సవాల్ చేశారు.

## సీతమ్మ సాగర్ భూ నిర్వాసితులకు స్పష్టమైన హామీ ఇవ్వాలి

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**



సీతమ్మ సాగర్ ప్రాజెక్టు భూ నిర్వాసిత రైతాంగానికి నష్టపరిహారంపై స్పష్టమైన హామీని ఇవ్వాలంటూ భూనిర్వాసిత రైతాంగం సంఘం అధ్యక్షుడు కొమరం దామోదర్‌రావు జిల్లా కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగిన గ్రీవెన్స్ డే సందర్భంగా నిర్వాసిత రైతాంగంతో కలిసి కలెక్టర్‌కు ఒక వినతి పత్రాన్ని సమర్పించారు. దుమ్ముగూడెం మండలం ఎల్.ఎన్.రావుపేట, పెదబండిరేవు, సూరారం, చర్ల మండలం మామిడిగూడెం, గోగుబాక తదితర రైతులు జిల్లా గ్రీవెన్స్‌లో కలెక్టర్‌ను కలిసి తమ సమస్యలుతోపాటు నష్టం పరిహారంపై ప్రభుత్వపరంగా స్పష్టమైన హామీ రైతాంగానికి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. జిల్లాకలెక్టర్ స్పందిస్తూ అతి త్వరలో మీకు సముచితమైన పరిహారం అందిస్తామని ఆసమయంలో ప్రతీ గ్రామం నుండి ఒకరో ఇద్దరు పెద్దల్ని పిలిచి అందరి ఎదుటే మంచి పరిహారం ప్రకటిస్తామని జిల్లాకలెక్టర్ రైతాంగానికి హామీఇచ్చారు. భూనిర్వా సిత అధ్యక్షులు కొముురం దామోదరరావు, సాగి రామచంద్ర రాజు, పూనెం నాగేశ్వరరావు, భూపతిరావు, నారాయణ, కొమరం సమ్మయ్య, లక్ష్మీ ్మ దేవి, నాగమణి, సీతమ్మ, మల్లమ్మ, పలువురు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలం ఏజెన్సీ ముద్దుబిడ్డ సున్నం రాజయ్య

**దుమ్ముగూడెం, ఆగస్టు 3 (ప్రభాతవార్త):**

దుమ్ముగూడెం మండలం ములకపాడు గ్రామం వద్ద సోమవారం సున్నం రాజయ్య వర్ధంతి సభ సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు యలమంచి వంశీకృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ సభలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిపిఎం పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ డిసిసిబి చైర్మన్ యలమంచి రవికుమార్, పలువురు నాయకులు సున్నం రాజయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం రవికుమార్ మాట్లాడుతూ భద్రాచలం ఏజెన్సీ ప్రాంతం ముద్దుబిడ్డ సున్నం రాజయ్య అని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఆయన ప్రస్థానం భద్రాచలం శాసనసభ్యుడుగా మూడు సార్లు పనిచేసి అందరి మన్ననలు ఉందని ఆయన అన్నారు. ఆదివాసీ ముద్దు సున్నం రాజయ్య కరోనాతో మృతి చెంది నాలుగు ఏళ్ళు గడిచినా భద్రాచలం ఏజెన్సీ ప్రజల్లో చెరగని ముద్ర వేసుకున్నారని గుర్తు చేశారు. 2020 ఆగస్టు 3వ తేదీ రాత్రి 11గంటల సమయంలో ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సున్నం రాజయ్య మృతి చెందారని భద్రాచలం నియోజకవర్గం అభివృద్ధిలో తనదైన ముద్ర వేసుకున్న రాజయ్య చేసిన అభివృద్ధి చిరస్థాయిగా నిలుస్తుందని



రవికుమార్ అన్నారు. మూడు సార్లు ఎమ్మెల్యేగా పనిచేసినప్పటికీ సున్నం రాజయ్య నిరాడంబరంగా సామాన్య జీవితం గడుపుతూ అందరికీ ఆదర్శంగా నిలిచారని సీపీఐ(ఎం) పోరాటాలు ఉద్యమాలలో తనదైన శైలిలో సున్నం రాజయ్య పనిచేశారని ప్రాణం పోయినా సీపీఐ(ఎం)ను వీడనని సున్నం రాజయ్య పలుమార్లు ప్రకటించారని గుర్తు చేశారు. భద్రాచలం నియోజకవర్గంలో రాజయ్య చేసిన అభివృద్ధి చిరస్థాయిగా నిలుస్తోందని నేటి తరం యువతరానికి ఆదర్శ నేతగా సున్నం రాజయ్య ఆరవ వర్ధంతిని పురస్కరించుకొని ప్రజలందరూ ఉద్యమ పోరాటాల్లో పాల్గొనాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారుఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తూర్పుగోదావరి జిల్లా విఆర్‌పురం మండలం సున్నంవారి గూడెంలో 1958 ఆగష్టు 8న కన్నమ్మరాజుల దంపతులకు రాజయ్య జన్మించారు పదో తరగతి వరకు చదువుకున్న రాజయ్యకు చుక్కమ్మతో వివాహం చేశారు. భద్రాచలం ఎమ్మెల్యేగా మూడు సార్లు గెలుపొందారని దుమ్ముగూడెం మండలంలో ప్రగళ్ళపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ కోసం కోయ భాషలో నా ఆదివాసి ప్రాంతానికి సాగునీరు అందించాలని అసెంబ్లీలో మాట్లాడిన చరిత్ర కలిగిన నాయకుడు సున్నం రాజయ్య అని కొనియాడారు మండలంలో చెరువులు విద్యుత్తు రోడ్ల సౌకర్యం అనేక ఆశ్రమ పాఠశాలు మంజూరు చేయించే విషయంలో ప్రధాన పాత్ర పోషించిన రాజయ్య స్ఫూర్తితో భవిష్యత్తులో ఉద్యమించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే బ్రహ్మాచారి, మండల కార్యదర్శి కారం పుల్లయ్య, జిల్లా కమిటీ సభ్యురాలు జి పద్మ, మర్మం చంద్రయ్య, సరియం కోటేశ్వరావు, యలమంచి శ్రీను, బొల్లి సత్యనారాయణ, కొమరం చంటి, మర్మం సమ్మక్క, కాకా కృష్ణ, మడకం మహేందర్‌నాథ్, సర్పంచులు సోడి శ్రీనివాస రావు, పెద్ది చిన్నక్క, కల్లూరి లక్ష ్మయ్య, సోయం వీరాజ్, పాయం హరిబాబు, బైరెడ్డి సతీష్, చిన్నారావు, సరియం ప్రసాద్ పాల్గొన్నారు.

# సెమిస్టర్ ఫలితాల్లో ప్రియదర్శిని విద్యార్థినుల ప్రతిభ

## అత్యుత్తమ ఫలితాలతో మరోసారి సత్తా చాటిన ఇంజనీరింగ్ విద్యార్థులు

ఖమ్మం విద్యా విభాగం ఆగస్టు 3, ప్రభాత వార్త:




జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ హైదరాబాద్ విడుదల చేసిన బి.టెక్ ప్రథమ సంవత్సరం, ద్వితీయ సెమిస్టర్ ఫలితాల్లో ప్రియదర్శిని ఉమెన్స్ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థినులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి తిరుగులేని ఫలితాలను నమోదు చేశారు.ఈ సందర్భంగా కళాశాల ఛైర్మన్ కె. నవీన్ బాబు మాట్లాడుతూ, విద్యార్థినుల కృషి, అధ్యాపకుల నిబద్ధత, తల్లిదండ్రుల సహకారం వల్లే ఈ అద్భుత విజయాలు సాధ్యమయ్యాయని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇదే స్థాయిలో ప్రతిభ కనబరిచి సంస్థకు మరింత పేరు ప్రతిష్ఠలు తీసుకురావాలని విద్యార్థినులను అభినందించారు.ప్రిన్సిపాల్ డా. బి. గోపాల్ మాట్లాడుతూ, విద్యార్థులు సాధించిన ఈ ఫలితాలు కళాశాలకు గర్వకారణమని పేర్కొన్నారు. ప్రతి సెమిస్టర్‌లోనూ ఉత్తమ ఫలితాలను సాధించడం విద్యార్థుల క్రమశిక్షణ, అధ్యాపకుల నాణ్యమైన బోధనకు నిదర్శనమని తెలిపారు.,కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగం కు చెందిన తల్లూరి సుజిత - 9.40, పొన్నం ప్రియాంక ,పొలంపల్లి శాలిని శ్రీ !! షేక్ చాందిని - 8.80కంప్యూటర్ సైన్స్ అండ్ మెషీన్ లెర్నింగ్ విభాగం కు చెందినమరుతి వినీల, షేక్ అస్రిఫున్నిసా బేగం , !!యలక ఉదయ శ్రీ - 9.10ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ డేటా సైన్స్ విభాగం కు చెందినమొహమ్మద్ రాజిమున్ - 9.60, బండం ఝాన్సీ !! సొబ్బాని యామిని - 9.25ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ విభాగం కు చెందినబడిషా జాహ్నవి - 8.67, పుచ్చకాయల సౌజన్య - 8.24, రసాల ప్రసన్న - 8.24 సిజిపిఎస్ సాధించి ఉత్తమ స్థానాల్లో నిలిచారు. విద్యార్థుల అభినందన కార్యక్రమంలో అకాడెమిక్ డైరెక్టర్ అట్లూరి వెంకటరమణ, కళాశాల విభాగాధిపతులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.




## నిర్మాణం పనులు వెంటనే పూర్తి చేయాలి

### -కాంగ్రెస్ మాజీ కార్పొరేటర్ రాపర్తి శరత్ అదనపు కలెక్టర్‌కు ఫిర్యాదు

ఖమ్మం ఆగస్టు 3, ప్రభాత వార్త:



ఖమ్మం నగర పరిధిలోని 50వ డివిజన్ బైపాస్ రోడ్డులో నిర్మాణం పనులను వెంటనే చేపట్టి పూర్తిచేయాలని 50వ డివిజన్ మాజీ కాంగ్రెస్ కార్పొరేటర్ రాపర్తి శరత్ జిల్లా అదనపు కలెక్టర్ శ్రీజకు వినతి పత్రం అందజేశారు. జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం జరిగిన గ్రీవెన్స్‌లో రాపర్తి శరత్ సమర్పించిన వినతి పత్రంలో పలు అంశాలను ప్రస్తావించారు. నాణ్యత, సేఫ్టీ మెజర్మెంట్స్ పాటించకుండా నిర్మాణ పనులు చేస్తున్న కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. బైపాస్ రోడ్డు మెయిన్ రోడ్డు రాపర్తినగర్‌లో సుమారు రెండు కోట్ల నిధులతో డ్రైనేజీ నిర్మాణ పనులు మూడు నెలలుగా నత్తనడకన జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు రాకపోకలు చేయాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని స్కూల్ పిల్లలు స్కూలుకు వెళ్లలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, విద్యుత్తు మరమ్మతు పనులు చేయలేదని, అకౌంట్లో డబ్బులు లేకపోవడం వల్ల మంజూరు చేసిన చెక్కు కూడా డ్రా కాలేదని దీనివల్ల చేయాల్సిన పనులు తీవ్ర జాప్యం అవుతున్నాయని వివరించారు. ప్రజలకు ఇబ్బందులు రాకుండా వెంటనే నిర్మాణ పనులను పూర్తి చేయాలని లేనిపక్షంలో కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సూరపనేని బాబురావు,గుడిపూడి వీరయ్య,కొమ్మినేని వీరయ్య, కొల్లి అశోక్,లోకం రమేష్,పట్నం సుబ్బారావు,రాపర్తి రవికుమార్, అరవింద్ కుమార్, రాజా, మోహన్మల్లెల వీరభద్రం పాల్గొన్నారు.

## సౌత్ ఇండియా ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్ లోసత్తా చాటిన త్రివేణి విద్యార్థులు

ఖమ్మం విద్యా విభాగం ఆగస్టు 3 ప్రభాత వార్త:



సౌత్ ఇండియా ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్ త్రివేణి విద్యార్థులు సత్తా చాటారు.ఖమ్మంలోని టీఎన్జీవోఎస్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన పోటీలలో ఖమ్మం త్రివేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబర్చి పలు విభాగాల్లో విజేతలుగా నిలిచి పాఠశాలకు గర్వకారణంగా నిలిచారు.ప్రథమ స్థానం సాధించిన విద్యార్థులు:ఎన్. భవిష్య,జె. జాస్మిక,కె. భవిష్ జె.జస్వంత్ ,బి. కీర్తన - వెపన్ (బి గ్రూప్)పి. రోహిత్ సంజయ్ రాజ్ తోపాటు పలువురు విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు.విజేతలందరినీ త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి అభినందించారు. పాఠశాల ప్రిన్సిపాల్ రాజేంద్ర ప్రసాద్ , వైస్ ప్రిన్సిపాల్స్ స్వప్న, ముస్తఫా, సిఆర్ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ,క్యాంపస్ ఇంచార్జ విక్టర్ చార్లెస్, ట్రాన్స్పోర్ట్ ఇంచార్జ సందీప్ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థినీవిద్యార్థులు పాల్గొన్నారు.

## ఎంఈఓగా బాధ్యతలు చేపట్టిన బెక్కంటికి సన్మానం

దుమ్ముగూడెం,ఆగస్టు 3 (ప్రభాతవార్త):

భద్రాచలం మండల విద్యాశాఖ అధికారిగా బెక్కంటి శ్రీనివాసరావును ఉన్నతాధికారులు నియమించడం పట్ల నరసాపురం హైస్కూల్ సిబ్బంది సోమవారం ఆయనను ఘనంగా సన్మానించారు.నరసాపురం గ్రామంలోని సూది రెడ్డి నాగిరెడ్డి ఆదిలక్ష్మమ్మ మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బెక్కంటి శ్రీనివాసరావును భద్రాచలం మండల విద్యాశాఖాధికారిగా(ఎఫ్.ఏ.సి.)గా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విద్యాశాఖాధికారి నియమించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు,విద్యార్థులు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఘనంగా సన్మానించారు. అలాగే నూతనంగా భద్రాచలం ఎంఈఓ బాధ్యతలు చేపట్టిన బెక్కంటి శ్రీనివాసరావును దుమ్ముగూడెం ఎంఈఓ సున్నం సమ్మయ్య, ఏజే ప్రభాకర్‌లు సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా బెక్కంటిని శాలువాతో సన్మానించారు.



## కనుబుద్ధి దేవాను సన్మానించిన పొదెం వీరయ్య

దుమ్ముగూడెం ప్రభాతవార్త:




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టీపీసీసీ మీడియా కమ్యూనికేషన్స్ కోఆర్డినేటర్‌గా దుమ్ముగూడెం మండలానికి చెందిన కనుబుద్ది దేవాను రెండోసారి నియమించిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఫారెస్ట్ కార్పొరేషన్ ఛైర్మన్ మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య సోమవారం దేవాను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం అప్పగించిన బాధ్యతలను నిర్వర్తించి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషిచేయాలని తెలిపారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తెల్లం హరికృష్ణ, మాజీ మండల అధ్యక్షుడు వీరమాచినేని వినీల్,అడబాల వెంకటశ్వరావు, టీవీ రావు, లంక శివ తదితరులు పాల్గొన్నారు. తన నియామకానికి సహకరించిన టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, టీపీసీసీ మీడియా అండ్ కమ్యూనికేషన్స్ విభాగం రాష్ట్ర అధ్యక్షులు సామ రామ్మోహన్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోట దేవిప్రసన్న, మీడియా కమ్యూనికేషన్స్ విభాగం రాష్ట్ర కన్వీనర్ గీతాలకు ఆయన ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

## గంజాయి అక్రమ రవాణా కేసులో ఇద్దరికి ఐదేళ్ల జైలు శిక్ష

బూర్గంపహాడ్,ఆగస్టు 3 ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం మొదటి అదనపు జిల్లా అండ్ సెషన్స్ న్యాయమూర్తి ఎస్.సరిత గంజాయి అక్రమ రవాణా కేసులో ఇద్దరు నిందితులకు ఐదేళ్ల కఠిన కారాగార శిక్షతోపాటు రూ.25 వేల చొప్పున జరిమానా విధిస్తూ సోమవారం తీర్పు వెలువరించారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం,2020 మార్చి 22న భారత్ బంద్ సందర్భంగా బూర్గంపహాడ్ పోలీస్ స్టేషన్‌కు చెందిన అప్పటి ఎస్ఐ బి. బాలకృష్ణ తన సిబ్బందితో కలిసి సారపాక బస్‌స్టాప్ సెంటర్ సమీపంలో పెట్రోలింగ్ నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో హోండా స్కూటీపై అనుమానాస్పదంగా వెళ్తున్న ఇద్దరిని ఆపి తనిఖీ చేయగా, వారి వద్ద నుంచి 20 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.విచారణలో నిందితులు మహబూబాబాద్ జిల్లా మరిపెడ బంగ్లా గ్రామానికి చెందిన బీమనపల్లి శ్రీనివాసులు, రావీరాల లక్ష్మీ నారాయణగా గుర్తించారు. అనంతరం బూర్గంపహాడ్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేయగా, అప్పటి ఏఎస్ఐ కె. సోమేశ్వరరావు కేసు నమోదు చేశారు. తదుపరి అప్పటి సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు పి. నవీన్, టి. సత్యనారాయణ దర్యాప్తు పూర్తి చేసి చార్జిషీట్‌ను కోర్టులో దాఖలు చేశారు.విచారణ సందర్భంగా ఏడుగురు సాక్షులను పరిశీలించిన కోర్టు, నిందితులపై అభియోగాలు రుజువయ్యాయని నిర్ధారించి ఇద్దరికీ ఐదేళ్ల కఠిన కారాగార శిక్షతోపాటు రూ.25 వేల చొప్పున జరిమానా విధించింది.ఈ కేసులో ప్రాసిక్యూషన్ తరఫున అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి.ఫణికుమార్ వాదనలు వినిపించారు. కోర్టు నోడల్ అధికారి డి. రాఘవయ్య, కోర్టు లైజాన్ అధికారి ఎస్.వీరభద్రం, కోర్టు డ్యూటీ ఆఫీసర్ పీసీ అక్రమ్ కేసు విచారణలో సమన్వయం చేసి సహకరించారు.

## 58 డివిజన్‌లో అభివృద్ధి పనులు పరిశీలించిన సుడా ఛైర్మన్

ఖమ్మం అర్బన్, జులై3 (ప్రభాతవార్త):

ఖమ్మం నగరం 58వ డివిజన్ బిసికాలనీలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను సుడా ఛైర్మన్ పువ్వాళ్ళ దుర్గప్రసాద్ సోమవారం పరిశీలించారు. ఈ మధ్య కాలంలో కోటి రూపాయలను సుడా నిధుల నుండి అభివృద్ధి పనులకు కేటాయించిన సందర్భంగా డివిజన్‌లో తిరుగుతూ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ డివిజన్ నందు కాంగ్రెస్ పార్టీ హయంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో 5 కోట్ల రూపాయల అభివృద్ధి పనులు జరిగాయని వీటిని మరింత వేగవంతం చేసి నగరాన్ని అభివృద్ధిలో ముందంజలో ఉంచడమే తమ లక్ష్యం అని అన్నారు.. అదేవిధంగా డివిజన్‌లోనే గవర్నమెంట్ స్కూల్,అంగన్వాడీ కేంద్రాన్ని పరిచీలించారు.వారి వెంట జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు శెట్టి రంగారావు, గ్రంధాలయం ఛైర్మన్ ఖాదర్ బాబా, మార్కెట్ కమిటీ ఛైర్మన్ యరగర్ల హనుమంతరావు, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, డివిజన్ నాయకులు నాంపల్లి శంకరయ్య, పాలడుగు నాగేశ్వరావు, నల్లమల వేణు, కుంచేపు ఆశయ్య, కర్నె నరేందర్, సిపిఐ జిల్లా నాయకులు బోడా వీరన్న,మున్సిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.






# దళితులపై పాలకులు వివక్ష వీడాలి

**ప్రభుత్వం స్పందించకుంటే**

**ఉద్యమాలు ఉధృతం చేస్తాం**

**కలెక్టరేట్ ముట్టడి విజయవంతం**

**కొత్తగూడెం టౌన్, ఆగస్టు 3 ప్రభాతవార్త:**

దళితుల అభివృద్ధి, సంక్షేమం విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న వివక్షపూరిత విధానాలను విరమించి, రాజ్యాంగం కల్పించిన హక్కులను పూర్తిస్థాయిలో అమలు చేయాలని డీహెచ్‌పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సలిగంటి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. దళితుల సమస్యల పరిష్కారం కోసం డీహెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ఎదుట నిర్వహించిన ధర్నా అనంతరం జిల్లా అధికారులకు వినతిపత్రం



సమర్పించారు. ఈ సందర్భంగా పేరాల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ, ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజనులతో పాటు తరతరాలుగా నివసిస్తున్న దళితులకు కూడా సమాన హక్కులు, సంక్షేమ పథకాల ప్రయోజనాలు, అభివృద్ధి అవకాశాలు కల్పించాలని కోరారు. సాగు చేస్తున్న అసైన్డ్ భూములకు పట్టాలు మంజూరు చేసి భూ హక్కులను రక్షి ంచాలని డిమాండ్ చేశారు. ఎస్సీ సబ్‌ప్లాన్ పథకాన్ని పునరుద్ధరించి నిధులను పూర్తిగా విడుదల చేయడంతో పాటు, దళిత యువ పారిశ్రామికవేత్తలకు మంజూరైన ఇండస్ట్రియల్ రుణాల సబ్సిడీని వెంటనే విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం జిల్లా కార్యవర్గ సభ్యులు గనిగళ్ళ వీరాస్వామి విశంశెట్టి పూర్ణచంద్రరావు కంచర్ల జమలయ్య డిహెచ్పిఎస్ జిల్లా అధ్యక్షులు దొంతమాల చెన్నయ్య, రాష్ట్ర సహాయ కార్యదర్శి కే రత్నకుమారి పోలమూరు ధనలక్ష్మి ్మ మద్దాల హరిత జంగం మోహన్ రావు మామిడాల ధనలక్ష్మి ్మ వరుసు రామకృష్ణ పొలామూరి శ్రీనివాస్ మండల రాజు, రవికిషోర్ మేదిని లక్ష్మీ ్మ దారా లక్ష్మి ్మ ఇమ్మానుయేల్ నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

**సర్పంచ్ కుంజా వినోద్**

**ములకలపల్లి ఆగస్టు 3 ప్రభాతవార్త :**



ఆగస్టు 9న నిర్వహించనున్న ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని మండల వ్యాప్తంగా అత్యంత ఘనంగా నిర్వహించాలని సోమవారం జగన్నాథపురం సర్పంచ్ కుంజా వినోద్ పిలుపునిచ్చారు. ఈ వేడుకల ఏర్పాట్లపై ములకలపల్లి మండలం జగన్నాథపురం రైతు వేదికలోని సర్పంచ్ కుంజా వినోద్ అధ్యక్షతన అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ వినోద్ మాట్లాడుతూ... ఆగస్టు 9న మండలంలోని ప్రతి గ్రామంలో ఆదివాసీ జెండాను ఎగురవేయాలని సూచించారు. ఆదివాసీలందరూ ఐక్యంగా ఉంటూ, మన జాతి సంక్షేమం మరియు హక్కుల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. సంస్కృతీ సంప్రదాయాలను కాపాడుకుంటూనే, హక్కుల సాధనకు ఐక్యమత్యంతో కృషి చేయాలన్నారు. మాజీ సర్పంచ్ కారం సుధీర్, మడకం చిరుమప్ప, మడకం శ్రీను, పాయం నరసింహా రావు, కీసరి ప్రకాష్, పూనెం వెంకటేష్, ఎడమ రమేష్, ఇరప ప్రసాద్, కొడిమె వెంకటేష్, మిడియం నారాయణ, కూరం రామకృష్ణ,సున్నం రాజులు,వివిధ గ్రామాల ఆదివాసీ నాయకులు, సంఘాల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## జగన్నాథపురంలో 'అంజున మెడికల్ షాప్' ప్రారంభం

**ములకలపల్లి, ఆగస్టు 3 ప్రభాత వార్త :**

మండల పరిధిలోని జగన్నాథపురం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన 'అంజున మెడికల్ షాప్' ను స్థానిక గ్రామ సర్పంచ్ కుంజా వినోద్ సోమవారం రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. గ్రామానికి చెందిన ప్రముఖ గ్రామీణ వైద్యులు సుభాని కుమారుడు అనీద్ ఈ మెడికల్ షాప్‌ను అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా సర్పంచ్ కుంజా వినోద్ మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన మందులు సకాలంలో అందుబాటులో ఉండడం ఎంతో అవసరమని అన్నారు. వ్యాపారాభివృద్ధితో పాటు ప్రజలకు నమ్మకమైన సేవలు అందిస్తూ మంచి పేరు సంపాదించుకోవాలని నిర్వాహకులకు సూచించారు. సొంత గ్రామంలోనే మెడికల్ షాప్ అందుబాటులోకి రావడం వల్ల వైద్య అవసరాల కోసం దూర ప్రాంతాలకు వెళ్లే ఇబ్బందులు తగ్గుతాయని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ రచయిత,కాలమిస్ట్, సీనియర్ జర్నలిస్ట్ ఉస్మాన్ ఖాన్ మండల గ్రామీణ వైద్యుల యూనియన్ నాయకులు కొమ్ము నాగరాజు, డి. సత్యనారాయణ, రాంబాబు, కన్నా, పద్మారావు, రామాచారి, అలాగే గ్రామ పెద్దలు అడపా నాగేశ్వరరావు, అనుమాల నరసింహారావు, ఇనుగంటి రాము, పోతుగంటి లక్ష్మణ్, దుర్గాప్రసాద్, గౌస్, జగదీశ్, కొప్పుల రాంబాబు, కారం సుధీర్, మడకం శ్రీనివాస్, జబ్బార్, జానీ, కుంజా కృష్ణలతో పాటు ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు.



## శాంతి భద్రతల పరిరక్షణకు

# టూ టౌన్‌కు శాశ్వత సీఐ ఎప్పుడూ..?

**రెండు నెలలుగా ఇన్‌చార్జి**

**పాలనతో కీలక నిర్ణయాల్లో జాప్యం**

**కార్మిక ప్రాంతంలో శాంతిభద్రతలకు**

**శాశ్వత అధికారి అవసరం**

**నేర నియంత్రణ, రాత్రి గస్తీ, ప్రజా**

**సేవలకు మరింత బలోపేతానికై విజ్ఞప్తి**

**కొత్తగూడెం క్రైమ్, ఆగస్టు 3 ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో అత్యంత కీలకమైన పోలీస్ స్టేషన్లలో ఒకటైన కొత్తగూడెం టూ టౌన్ పోలీస్ స్టేషన్‌కు శాశ్వత సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సీఐ)ను నియమించాలన్న డిమాండ్ రోజురోజుకూ బలపడుతోంది. సింగరేణి కార్మిక ప్రాంతం, వాణిజ్య కేంద్రం, అధిక జనసాంద్రత కలిగిన ప్రాంతాలకు సేవలందించే ఈ స్టేషన్‌లో రెండు నెలలుగా ఇన్‌చార్జి పాలన కొనసాగుతుండటంపై స్థానిక ప్రజలు, కార్మిక సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో కార్మిక కాలనీలు, వాణిజ్య సంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు ఉండటంతో పాటు ప్రతిరోజూ వేలాది మంది రాకపోకలు సాగిస్తుంటారు. ఇలాంటి కీలక పరిధిలో శాశ్వత సీఐ లేకపోవడం వల్ల పరిపాలనా స్థాయిలో కొన్ని నిర్ణయాలు ఆలస్యమవుతున్నాయనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. స్థిరమైన అధికారి ఉంటే స్థానిక సమస్యలపై పూర్తి అవగాహన ఏర్పడి, నేరాల నియంత్రణ, రాత్రి గస్తీ, కమ్యూనిటీ పోలీసింగ్, ప్రజలతో సమన్వయం వంటి అంశాలు మరింత సమర్థవంతంగా అమలవుతాయని స్థానికులు చెబుతున్నారు. ముఖ్యంగా చిన్నచిన్న వివాదాలు పెద్ద సమస్యలుగా మారకుండా ముందస్తు చర్యలు తీసుకోవడంలో శాశ్వత సీఐ పాత్ర కీలకమని అభిప్రాయపడుతున్నారు.సింగరేణి ప్రాంతం కావడంతో కార్మిక సమస్యలు, పారిశ్రామిక అంశాలు, పండుగలు, ప్రజా కార్యక్రమాల సమయంలో పోలీసు యంత్రాంగంపై అదనపు బాధ్యతలు ఉంటాయి. అలాంటి పరిస్థితుల్లో పూర్తిస్థాయి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఉంటే చట్టవ్యవస్థ నిర్వహణ మరింత పటిష్ఠంగా ఉంటుందని స్థానికులు పేర్కొంటున్నారు. ప్రస్తుతం ఇన్‌చార్జి అధికారులు




విధులను సమర్థంగా నిర్వహిస్తున్నప్పటికీ, శాశ్వత అధికారి నియామకం వల్ల ప్రజలకు మరింత వేగవంతమైన సేవలు అందే అవకాశం ఉంటుందని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. జిల్లా కేంద్రంలోని అత్యంత కీలకమైన ఈ పోలీస్ స్టేషన్‌కు వీలైనంత త్వరగా శాశ్వత సీఐను నియమించాలని ప్రజలు, కార్మిక సంఘాల నాయకులు, సామాజిక సంస్థల ప్రతినిధులు పోలీసు ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు. శాశ్వత సీఐ నియామకంతో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజల్లో మరింత విశ్వాసం పెరుగుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

**శాశ్వత సిఐ న్యూ ఏర్పాటు చేయండి: ఎండి రజాక్, ఐఎన్టీయూసీ ఏరియా ఉపాధ్యక్షుడు**



కార్మిక ప్రాంతమైన టూ టౌన్ పరిధిలోని రామవరం, రుద్రంపూర్, గౌతమ్ పూర్, ధన్బాద్ తో పాటు టూ టౌన్ పరిధిలోని అన్ని గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణ కోసం కచ్చితంగా శాశ్వత సిఐ నియామకం అవసరం ఉంది రెండు నెలలైనా ఇన్చార్జి పాలన కొనసాగడంతో శాంతిభద్రతలకు కొంత విఘాతం ఏర్పడుతుంది జిల్లా ఎస్పీ ప్రత్యేక చొరవ తీసుకొని నియమించాలని కోరుతున్నాను.

**శాంతి భద్రతల పరిరక్షణకు విఘాతం కలుగుతుంది: సుధాకర్ రాజు, కార్పొరేటర్**



కొత్తగూడెం టూ టౌన్ పరిధిలో శాశ్వత సిఐ లేని కారణంగా శాంతిభద్రతలకు కొంత విఘాతం కలుగుతోంది. రాత్రి సమయంలో కొంతమంది యువకులు అల్లర్లు గొడవలకు పాల్పడుతున్నారు. ఇవన్నీ కంట్రోల్ కావాలంటే శాశ్వత సిఐ అవసరం ఎంతైనా ఉంది. ప్రజల భద్రతకు సీఐ సాబ్ ను నియమించాలి.

**ప్రజా ఫిర్యాదుల పరిష్కారం కోసం : మొగరం శివ, పాల వ్యాపారి**



టూ టౌన్ పరిధిలోని కార్మిక ప్రాంతమైన రుద్రంపూర్ లో నివాసం ఉంటున్నాము. మేము పాల వ్యాపారం చేసుకుని జీవిస్తున్నాము. మా ప్రాంతంలో వ్యాపారులు, కాలేజీలు, నివాసాలు ఎక్కువ శాంతిభద్రతల కోసం ప్రజా ఫిర్యాదుల త్వరిత పరిష్కారం కోసం శాశ్వత సిఐ ఉంటే చాలా బాగుంటుంది పోలీసు ఉన్నతాధికారులు స్పందించి 2 టౌన్ పోలీస్ స్టేషన్కు శాశ్వత సిఐని వెంటనే నియమించాలని కోరుతున్నాము.

**కార్మికుల భద్రత కోసం సిఐ అవసరమెంతైనా ఉంది: మాధవ్ నాయక్, బిఎంఎస్ నేత**



సింగరేణి కార్మిక ప్రాంతంలో బొగ్గు రవాణా తో పాటు ఇతర కార్యక్రమాల కల్లాపాలు ఎక్కువగా జరుగుతూ ఉంటాయి దానికి తోడు అల్లర్లు గొడవలు కూడా ఎక్కువే కాబట్టి టూ టౌన్ కి శాశ్వత సీఐ నియమించాల్సిన అవసరం ఎంతైనా ఉంది గత రెండు నెలలుగా శాశ్వత సీఐ లేకపోవడం వల్ల పరిపాలనపై కొంత ప్రభావం పడుతుంది ప్రజలకు మెరుగైన సేవలు అందించడం కోసం క్రైమ్ కంట్రోల్ రాత్రి కత్తిని మరింత బలోపేతం చేయడం కోసం వెంటనే సిఐను నియమించాలని ప్రజల తరఫున కోరుచున్నాము.

**గొడవలు, అల్లర్లు కంట్రోల్ కావాలంటే సిఐ ఉండాలి: కాపు కృష్ణ టీబిజీకేఎస్ నేత**



సింగరేణి కార్మిక ప్రాంతంలో తరచూ ఎక్కడో చోట గొడవలు అల్లర్లు జరుగుతూనే ఉంటాయి. పార్టీలపరంగా యూనియన్ల పరంగా సమావేశాలు సభలు ఏర్పాటు చేసిన తర్వాత ఇతర పార్టీల వారు లేదా ఇతర యూనియన్ కు సంబంధించిన నాయకులు సేవకులు చేస్తూ టయానికి కాలుతూగుతూ ఉంటారు అలాంటి సమయంలో శాశ్వత సిఐ ఉంటే శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ముందే పసిగట్టి కంట్రోల్ చేయడం సాధ్యమవుతుంది దీనిపై ఉన్నతాధికారులు స్పందించి 2 టౌన్ కు శాశ్వత సీఐను నియమించాలి.

# మార్పు కోరుతూ సెప్టెంబర్ 1 న ఛలో డిల్లీ గోడపత్రిక

**అశ్వాపురం,ప్రభాతవార్త, ఆగస్టు 03:**

అశ్వాపురం మండల భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో మార్పు కావాలి(బాధ్లావు జరూరి హై)అనే నినాదంతో నిర్వహించనున్న ఆగస్టు 6 నుండి 12 వరకు ప్రజా చైతన్య యాత్రలు,సెప్టెంబర్ 1న ఢిల్లీలో జరిగే చలో ఢిల్లీ మహా ర్యాలీకి సంబంధించిన గోడ పత్రికను మండల కేంద్రం లోని సిపిఐ పార్టీ కార్యాలయం నందు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కమటం వెంకటేశ్వరరావు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలు ఐక్యంగా నిరసించాలని పిలుపునిచ్చారు.ప్రజల సమస్యల పరిష్కారానికి ఉద్యమాలే మార్గమని పేర్కొన్నారు.అదే విధంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అభివృద్ధికి సంబంధించి



పలు ప్రధాన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు.ముఖ్యంగా సీతారామ ప్రాజెక్టు-సీతమ్మ బ్యారేజ్ ద్వారా జిల్లా రైతాంగానికి సాగునీరు అందించాలని,బీటీపీఎస్, సీతారామ ప్రాజెక్టు, కేటీపీఎస్‌తో పాటు ఇతర ప్రాజెక్టుల నిర్మాణాల వల్ల భూములు కోల్పోయిన నిర్వాసితులకు తగిన పరిహారం చెల్లించాలని,అలాగే భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కార్మికుల కోసం ఈఎస్ఐ ఆసుపత్రిని ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆగస్టు 6 నుండి 12 వరకు నిర్వహించే ప్రజా చైతన్య యాత్రలను, అలాగే సెప్టెంబర్ 1న ఢిల్లీలో జరిగే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రజలకు పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల కార్యదర్శి అనంతనేని సురేష్,ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వేల్పుల మల్లికార్జున్,ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి, ఈనపల్లి పవన్ సాయి, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు అక్కినపల్లి నాగేంద్రబాబు,ఏఐటీయూసీ మండలం గౌరవ అధ్యక్షులు జక్కుల రామచంద్రరావు, సిపిఐ మండలం సహాయ కార్యదర్శిలు మేలపుర సురేందర్ రెడ్డి,దండి నాగేష్, రెడ్డిబొయిన వెంకన్న,మద్ది వెంకటరెడ్డి,చింతల రమేష్, రాము తదితరులు పాల్గొన్నారు.

# వెంకటాపురంలో మహిళా గ్రామసభ

**అశ్వాపురం,ప్రభాతవార్త, ఆగస్టు 03:**

వెంకటాపురం గ్రామపంచాయతీలోని గ్రామపంచాయతీలో సర్పంచ్ మడకం మూలమ్మ అధ్యక్షతన మహిళా గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామ సభకు ముఖ్య అతిథిగా అంగన్వాడీ సూపర్వైజర్ ధనలక్ష్మి హాజరయ్యారు.ఈ సభ నుద్దేశించి సర్పంచ్ మడకం మూలమ్మ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని,రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు అన్ని రకాలుగా పెద్ద పీట వేస్తుందని,మహిళలు ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలను వినియోగించుకోవాలన్నారు.ఈ మహిళా గ్రామసభ సందర్భంగా త్రాగునీరు,ఆరోగ్యం,పారిశుధ్యం,భద్రత,మహిళల సామాజిక సమస్యలను చర్చించారు.గ్రామ



పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలో మహిళల అవసరాలను ప్రాధాన్యతగా చేర్చారు.గ్రామ పంచాయతీ లో ప్రజలకు విశిష్ట సేవలందిస్తున్న అంగన్ వాడి టీచర్లను,ఆశా వర్కర్లను ప్రత్యేకంగా గ్రామ పంచాయతీ పాలకవర్గం తరుపున సన్మానించారు.అనంతరం గ్రామ పంచాయతీలోని అంగన్ వాడి సెంటర్ నందు తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అంగన్ వాడి సూపర్వైజర్ ధనలక్ష్మి మాట్లాడుతూ పుట్టిన పిల్లలకు ఆరు నెలల పాటు కేవలం తల్లిపాలు మాత్రమే పట్టించాలని,ఇది బిడ్డ శారీరక,మానసిక వికాసానికి,తల్లి ఆరోగ్యానికి ఎంతో అవసరమన్నారు. బిడ్డకు పుట్టిన వెంటనే ఇచ్చే పాలు ఒక వ్యాక్సిన్ లా పనిచేస్తాయని,ఇవి బిడ్డలో వ్యాధులతో పోరాడే శక్తిని పెంచుతాయని ఈ సందర్భంగా సూచించారు. కార్యక్రమాల అనంతరం అంగన్వాడి సూపర్వైజర్ ధనలక్ష్మిని, గ్రామపంచాయతీ సర్పంచ్ మడకం మూలమ్మను గ్రామ ప్రజలు,పెద్దలు సన్మానించారు.ఈ కార్యక్రమంలోఅంగన్ వాడి టీచర్లు రాయల కళావతి,బొర్రా రజిత,సున్నం పద్మ,ఇర్పా లలిత,గ్రామ పంచాయతీ కార్యదర్శి,వార్డు సభ్యులు,ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల పట్ల ఆరోపణలు ఎదుర్కొంటున్న మాజీ ఎమ్మెల్యే రేగా

**బి ఆర్ ఎస్ నుంచి వెంటనే కాంతారావును సస్పెండ్ చేయాలి.**

**మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పేరం వెంకటేశ్వరరావు**

**పినపాక, ప్రభాత వార్త, ఆగష్టు 03.**

మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న పినపాక మాజీ ఎమ్మెల్యే,బిఆర్ఎస్ పార్టీ మాజీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావును వెంటనే పార్టీ నుంచి సస్పెండ్ చేసి,విచారణకు ఆ పార్టీ సహకరించాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పేరం వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా సోమవారం ఇ బయ్యారం క్రాస్ రోడ్ లో గల ఆ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు.మహిళల పట్ల గౌరవం,భద్రతకు సంబంధించిన అంశాల్లో రాజకీయాలకు అతీతంగా వ్యవహరించాలన్నారు. హైదరాబాద్‌లోని పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో ఓ యువతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు రేగా కాంతారావుపై కేసు నమోదు అయిన విషయం తెలిసిందే అని ఆయన అన్నారు. దిశ కమిటీ మండల అధ్యక్షులు మద్దెల సమ్మయ్య, పాండురంగాపురం సర్పంచ్ ఈసం భవతి మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే రేగాపై ఇప్పటికే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారని తెలిపారు. చట్టపరమైన ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో ఆరోపణలపై పూర్తి స్థాయి విచారణ జరగాలని,అదే సమయంలో ప్రజల్లో విశ్వాసం కల్పించేలా బిఆర్ఎస్ పార్టీ తక్షణ క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. పార్టీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ బోడ రమేష్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ప్రసాద్ మాట్లాడుతూ ఈ అంశంపై బిఆర్ఎస్ పార్టీ అధినేత,మాజీ ముఖ్యమంత్రి, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఇప్పటి వరకు ఎలాంటి అధికారిక ప్రకటన చేయకపోవడం పలు అనుమానాలకు తావిస్తున్నదని విమర్శించారు. మహిళల భద్రత, గౌరవం వంటి సున్నితమైన అంశాల్లో రాజకీయ పార్టీలు ఒకే విధమైన ప్రమాణాలను పాటించాలని, వ్యక్తులను బట్టి వైఖరి మారకూడదని అన్నారు.గతంలో ఇలాంటి ఆరోపణలు ఎదుర్కొన్న మాజీ ఉప ముఖ్యమంత్రి డాక్టర్ తాటికొండ రాజయ్య, భూ ఆరోపణలపై ఈటల రాజేందర్ ను వెంటనే పదవి నుంచి తొలగించిన విషయాన్ని వారు గుర్తు చేశారు.అదే ప్రమాణాలను ఇప్పుడు రేగా కాంతారావు విషయంలో కూడా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తి విచారణ పూర్తయ్యే వరకు పార్టీ పదవులకు దూరంగా ఉండేలా చర్యలు తీసుకోవడం వలన మ హిళల పట్ల పార్టీకి ఉన్న నిబద్ధతను చాటుకోవచ్చని అభిప్రాయపడ్డారు. అనంతరం సర్పంచుల సంఘం అధ్యక్షులు పూణెం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మహిళల గౌరవం విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని స్పష్టం చేశారు.ఆరోపణలు రుజువయ్యాయా లేదా అన్నది న్యాయస్థానం,దర్యాప్తు సంస్థలు నిర్ణయించే అంశమని, అయితే విచారణకు ఆటంకం కలగకుండా, ప్రజల్లో విశ్వాసం నెలకొనేలా పార్టీ అంతర్గత క్రమశిక్షణ చర్యలు అవసరమని అన్నారు. చట్టాన్ని ప్రతి ఒక్కరూ గౌరవించాలని న్యాయ ప్రక్రియకు సహకరించాలని పిలుపునిచ్చారు. పలువురు నాయకుల్లు మాట్లాడుతూ ఈ వ్యవహారంలో బిఆర్ఎస్ పార్టీ వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోకపోతే మండల వ్యాప్తంగా మహిళలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. రోడ్లపై బైఠాయించి నిరసనలు నిర్వహించడంతో పాటు మహిళా సంఘాలు, ప్రజా సంఘాలను కలుపుకొని ఉద్యమాన్ని మరిం త ఉధృతం చేస్తామని ,మహిళల భద్ర త, గౌరవ పరిరక్షణ ప్రతి రాజకీయ పార్టీ, ప్రతి ప్రజాప్రతి నిధి బాధ్యతన్నారు . ఆరోపణలపై పారదర్శ కమైన దర్యాప్తు జరగడంతో పాటు, నిజానిజాలు వెలుగులోకి రావాలని, బాధితురాలికి న్యాయం జరిగేలా అధికారులు చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు బాబు రావు, సుమలత, శివశంకర్,కిరణ్ కుమార్, ఉమా మహేశ్వరి, పాపారావు, అలివేలు, సింధుజ, ఉపసర్పంచులు రాజేష్,నవీన్ , రామ్మోహన్, శిరీష, తిరుపతి, ఆర్ నర్సమ్మ, రవి, కాంగ్రెస్ నాయకులు కోడి రెక్కల సాయికుమార్, ఉడుముల లక్ష్మారెడ్డి, హేమంత్ రెడ్డి, కొంబత్తిని శ్రీను, చందర్రావు, హరీష్, సతీష్ చారి,కాంతారావు నాయకులు పాల్గొన్నారు

# సింగరేణికి డీప్ సైడ్ బ్లాక్ కోసం ఎమ్మెల్యే పాయం కృషి అభినందనీయం



**మణుగూరు, ప్రభాతవార్త ఆగస్టు 02:**

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా కీలకమైన డీప్ సైడ్ బొగ్గు బ్లాక్‌ను సింగరేణి సంస్థకే కేటాయించేలా నిరంతరం కృషి చేసిన ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



చిత్రపటాలకు సోమవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నాయకులు పాలాభిషేకం నిర్వహించారు.

ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మణుగూరు మండల అధ్యక్షుడు పిరినాకి నవీన్ మాట్లాడుతూ సింగరేణి పరిరక్షణ, కార్మికుల ఉపాధి భద్రత, మణుగూరు ప్రాంత అభివృద్ధిని కాంక్షిస్తూ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రభుత్వం దృష్టికి ఈ అంశాన్ని తీసుకెళ్లి నిరంతరం కృషి చేశారన్నారు. ప్రభుత్వ సానుకూల నిర్ణయం ద్వారా వేలాదిమంది కార్మికుల కుటుంబాలకు భరోసా లభించడంతో పాటు స్థానిక ఆర్థికాభివృద్ధి, యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని హర్షం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షుడు కురం రవి, జిల్లా ముఖ్య నాయకులు దొబ్బల వెంకటప్పయ్య, రాష్ట్ర నాయకులు సామా శ్రీనివాసరెడ్డి, మహిళా అధ్యక్షురాలు కూరపాటి సౌజన్య, ఐఎన్టీయూసీ నాయకులు కృష్ణం రాజు, గట్టయ్య , స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నెల్లిపాక లో తల్లిపాల వారోత్సవాలు



**అశ్వాపురం,ప్రభాతవార్త, ఆగస్టు 03:**

తల్లి పాల వారోత్సవాల్లో భాగంగా నెల్లిపాక బంజర అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ ముంద్రు వెంకట రామకృష్ణ ముఖ్య అతిథిగా హాజరై గర్భిణీలు బాలింతలకు తల్లి పాలు,పౌష్టికాహార ప్రాధాన్యత గురించి తెలియజేయడంతో పాటు అంగన్వాడీ ద్వారా ప్రభుత్వం వారికి అందించే గుడ్లు,బాలామృతం లను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, నెల్లిపాక బంజర ప్రధానోపాధ్యాయులు శంకర్,ప్రాథమిక పాఠశాల నెల్లిపాక బంజర ప్రధానోపాధ్యాయురాలు దివ్యశ్రీ,అంగన్వాడీ టీచర్లు మంగతాయారు,రత్నకుమారి అలివేలు గారు,ఎఎన్ ఎం భవాని,ఆశ వర్కర్ చిట్టెమ్మ,పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ధరణి మాతకు ముప్పు.. అది మన తప్పు..

### పచ్చటి లోకానికి మనమే రక్షకులు.
### పచ్చని చెట్లు..
### ప్రశాంతంగా పారే సెలయేళ్లు

**ఏన్కూరు, ప్రభాతవార్త**

కిలకిలలాడే పక్షుల నడుమ..సాగిపోవలసిన మానవ జీవన యానం నేడు కాంక్రీట్ జంగిల్స్ మధ్య కాలుష్య కసారాల నడుమ ఉక్కిరి బిక్కిరి అవుతుంది.సర్వ సకలాలను భరించి..సకల జీవకోటిని కన్నా..బిడ్డల సాగుతున్న ఈ ధరణి మాత నేడు తన వేదనను మూగ రోదనలా వినిపిస్తోంది.కాలచక్రం వేగంగా మారుతున్న కొద్దీ..మానవుని అత్యాశ హద్దులు దాటుతున్న కొద్దీ భూదేవి పైన భారం పెరిగిపోతుంది.

**కనిపించని విషం కాలుష్య రాక్షసి..**

నేడు పీల్చే గాలిలో విషం..తాగే నీటిలో కలుషితం.. పండే పంటల్లో రసాయనాల అవశేషాలు తాండవిస్తున్నాయి.ఆ ధునికత పేరుతో మనం పీల్చుతున్న గాలి ఆక్సిజన్ కాదు.అది ఒక కాలాకూట విష వాయువు.



యావత్ మానవాళికి.. ప్రకృతి ఉరితాడుగా మారుతుంది.పరిశ్రమల నుంచి వెలువడే కాలుష్య మరితమైన నీరు..పొగ..ప్లాస్టిక్ మహమ్మారి భూగర్భని ఛిద్రం చేస్తుంటే..ప్లాస్టిక్ సంచులు సముద్రంలోకి చేరి అన్యాయంగా జలచరాల ప్రాణాలను బలి గోంటున్నాయి.ఏటికేడు ఉష్ణోగ్రతలు పెరిగిపోతుండటం.. రుతుపవనాలు మారిపోతుండటం.. అనూహ్య వర్షాలు.. భయంకరమైన కరువు కాటకాలు.. ఇవన్నీ భూతాపం మన ముందుకు తెస్తున్న ముప్పుకు ప్రత్యక్ష సాక్షాలు.

**వృక్షమే ప్రాణాధారం..**

చెట్లను నరికితే ప్రాణాలను నరుక్కున్నట్లే..అని పెద్దలు ఊరికే అనలేదు.ఒకప్పుడు ఊరు..వాడా విస్తరించిన పచ్చని అడవులు నేడు సిమెంట్ రోడ్లకి.. బహుళ అంతస్తుల భవనాలకి బలి అవుతున్నాయి. ప్రకృతికి పచ్చదనము..ఏ విధంగా ఊపిరో..మానవునికి వృక్ష సంపద అదే విధంగా రక్షా కవచం.ఆక్సిజన్ ను అందిస్తూ.. కార్బన్ డై ఆక్సైడ్ ను పీల్చుకునే ఈ హరిత వనాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది.

**మనం మారకపోతే ముప్పే..**

ప్రకృతిని దోచుకోవడంలో చూపిన శ్రద్ధ..దానిని కాపాడుకోవడంలో చూపకపోతే మానవాళి మనగడే ప్రశ్నార్థకం అవుతుంది.కాలం మించిపోలేదు.. ఇప్పటికైనా మనం మేల్కొనాలి..ఇంట్లో మొక్కను నాటి.. దానిని కంటికి రెప్పలా కాపాడుకోవాలి.ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా బహిష్కరించి.. జీవన శైలిని అలవాటు చేసుకోవాలి. వర్షపు నీటిని సంరక్షించుకుంటూ.. భూగర్భ జలాలను కాపాడుకోవాలి. పర్యావరణ హిత ఇంధనాలు..సౌర విద్యుత్తు వాడకానికి ప్రాధాన్యత ఇవ్వాలి.భూమి అనేది మన పూర్వీకుల నుంచి మనకు సంక్రమించిన ఆస్తి మాత్రమే కాదు..మన భవిష్యత్తు తరాల వారు మనకు అప్పుగా ఇచ్చిన పవిత్ర నిధి..ఈ ధరణిని పచ్చగా..పసిడిగా కాపాడుకోవడం మన అందరి విధి బాధ్యత.

# కాకతీయుల పాలనలో దండన ఇలానేనా..

### ప్రైవేట్ పాఠశాలలో విద్యార్థినిపై దాడి ఆరోపణలు....
### ప్రిన్సిపాల్, ఉపాధ్యాయురాలు తీవ్రంగా కొట్టారంటూ తల్లిదండ్రుల ఆగ్రహం..
### "క్రమశిక్షణ పేరుతో శారీరక దండనకు హక్కు ఎవరిది?" - విచారణకు డిమాండ్

**ఇల్లందు, ప్రభాతవార్త:**

ఇల్లందు పట్టణంలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో చోటుచేసుకున్నట్లు చెబుతున్న విద్యార్థినిపై శారీరక దాడి ఘటన స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. సంబంధిత పాఠశాలలో చదువుతున్న ఓ విద్యార్థినిని ప్రిన్సి పాల్, ఓ ఉపాధ్యాయురాలు కలిసి తీవ్రంగా కొట్టారని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నట్లు సమాచారం. ఈ ఘటనపై విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానిక పెద్దలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది.

సమాచారం ప్రకారం, పాఠశాల యాజమాన్యం విద్యార్థినిని శిక్షించిన విషయాన్ని కుటుంబ సభ్యులకు తెలియజేసింది. దీంతో ఆగ్రహంతో పాఠశాలకు చేరుకున్న తల్లిదండ్రులు యాజమాన్యాన్ని నిలదీసినట్లు తెలిసింది. "మా పిల్లల భవిష్యత్తు కోసం అడిగినంత ఫీజులు చెల్లిస్తున్నాం. హాస్టల్లో ఉంచింది చదువు చెప్పించేందుకే కానీ కొట్టించేందుకు కాదు" అంటూ వారు



ఇల్లందులో ప్రైవేట్ పాఠశాల యజమాన్యం పై విమర్శల హోరు.

తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసినట్లు సమాచారం. ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు కుటుంబ సభ్యులు సిద్ధమైనట్లు తెలిసింది. అయితే విద్యార్థిని గ్రామానికి చెందిన కొందరు పెద్దలు మధ్యవర్తిత్వం వహించి ఇరు వర్గాలతో చర్చలు జరపడంతో అప్పటికప్పుడే వివాదం సద్దుమణిగినట్లు ప్రచారం జరుగుతోంది. అయినప్పటికీ ఈ విషయం పట్టణం, మండల వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.

**"కాకతీయుల పౌరుషం" వ్యాఖ్యలపై వివాదం**

ఈ ఘటన అనంతరం పాఠశాల యాజమాన్యానికి చెందిన వ్యక్తి తాను తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న వ్యక్తినని, "కాకతీయుల పౌరుషం"తో వ్యవహరిస్తానంటూ వ్యాఖ్యానించినట్లు ప్రచారం జరుగుతోంది. దీనిపై అధికారిక ధృవీకరణ లేకపోయినా,ఆ వ్యాఖ్యలు స్థానికంగా తీవ్ర చర్చకు దారితీశాయి.పలువురు సామాజిక వేత్తలు, ఉద్యమకారులు మాత్రం ఒకే మాట చెబుతున్నారు. తెలంగాణ ఉద్యమం ప్రజల హక్కుల కోసం జరిగిన పోరాటమని, కాకతీయుల పౌరుషం అంటే అన్యాయాన్ని ఎదిరించే ధైర్యం తప్ప చిన్నారులపై ప్రతాపం చూపడం కాదని వారు అభిప్రాయపడుతున్నారు. ఏ ఉద్యమం పేరును గానీ, చారిత్రక వారసత్వాన్ని గానీ విద్యార్థులపై శారీరక హింసకు సమర్థనగా ఉపయోగించరాదని వారు పేర్కొంటున్నారు.

**చట్టం ఏమంటోంది..?**

విద్యార్థులపై శారీరక శిక్ష విధించడాన్ని విద్యాశాఖ మార్గదర్శకాలతో పాటు బాలల హక్కుల పరిరక్షణకు సంబంధించిన నిబంధనలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. క్రమశిక్షణ పేరుతో విద్యార్థులను కొట్టడం, అవమానించడం, మానసికంగా వేధించడం వంటి చర్యలు చట్టపరమైన పరిణామాలకు దారితీసే అవకాశం ఉందని న్యాయ నిపుణులు చెబుతున్నారు.

**అధికారులు స్పందించాలన్న డిమాండ్**

ఘటనపై విద్యాశాఖ అధికారులు, సంబంధిత శాఖలు సమగ్ర విచారణ చేపట్టి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. ఆరోపణలు నిజమైతే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు సురక్షితమైన విద్యా వాతావరణం కల్పించేలా చర్యలు చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# సీపీఐ నాయకులపై నమోదైన కేసు కొట్టివేత

**పాల్వంచ,ఆగస్టు 3,ప్రభాత వార్త:**

మండల పరిధిలోని మొండికట్ట గ్రామంలో 2016లో పోడు సాగుదారులకు మద్దతుగా నిలిచిన సీపీఐ నాయకులు,పోడు రైతులపై నమోదైన కేసును కొత్తగూడెం ద్వితీయ అదనపు జిల్లా న్యాయస్థానం సోమవారం కొట్టివేసింది. 2016లో మొండికట్ట గ్రామంలో పోడు సాగు చేస్తున్న రైతులపై అటవీ శాఖ అధికారులు చర్యలు చేపట్టిన సమయంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు తదితర నాయకులు పోడు రైతులకు అండగా నిలిచారు.ఈ ఘటన నేపథ్యంలో అప్పటి అటవీ శాఖ అధికారులు సీపీఐ నాయకులతో పాటు పోడు సాగుదారులైన చిల్లా కృష్ణ,ముగెతే వెంకటమత్యం,బాద్ చెన్నయ్య, కందుకూరి మల్లేష్,చిట్ల కుమారస్వామి,నాగేశ్వరరావు, శంకర్,వనపర్తి శ్రీను,తిప్పన కొండల్, వనపర్తి దేవి,తిప్పన రేణుక,వడ్డే భద్రయ్య,వెంకన్న తదితర మొత్తం 23 మందిపై కేసులు నమోదు చేసి జైలుకు పంపించారు.ఈ కేసుపై సుదీర్ఘ విచారణ అనంతరం కొత్తగూడెం సెకండ్ అడిషనల్ జడ్జి సోమవారం కేసును కొట్టివేస్తూ తీర్పు వెలువరించారు.నిందితుల తరఫున సీనియర్ న్యాయవాదులు వై.ఉదయభాస్కర్, కోటం రాజు, ఉప్పుశెట్టి సునీల్ కుమార్ వాదనలు వినిపించారు.తీర్పు అనంతరం సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం మాట్లాడుతూ,పోడు భూములకు పట్టాలు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. పోడు సాగుదారుల హక్కుల కోసం కమ్యూనిస్టు పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.

# రాజయ్య బాటలోనే ప్రజా పోరాటాలు..!

### -మచ్చలేని మహనీయుడికి సీపీఎం ఘన నివాళి
### -ఆగస్టు 10 జైల్ భరోను విజయవంతం చేయాలని పిలుపు

**భద్రాచలం, ఆగస్టు 3 (ప్రభాతవార్త):**




ప్రజా సమస్యల పరిష్కారమే జీవిత లక్ష్యంగా మూడుసార్లు ఎమ్మెల్యేగా సేవలందించిన మాజీ ఎమ్మెల్యే సున్నం రాజయ్య ప్రజా ఉద్యమాలకు చిరస్మరణీయ స్ఫూర్తి అని సీపీఎం నాయకులు కొనియాడారు. ఆయన ఆరో వర్ధంతి సందర్భంగా సోమవారం భద్రాచలం అంబేద్కర్ సెంటర్లోని సున్నం రాజయ్య, కుంజా బొజ్జి స్తూపాల వద్ద నిర్వహించిన స్మారక సభలో పలువురు నాయకులు నివాళులర్పించి ఆయన సేవలను స్మరించారు.సీపీఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సున్నం రాజయ్య అవినీతి మచ్చలేని నాయకుడిగా ప్రజల మధ్యే ఉంటూ భద్రాచలం అభివృద్ధి కోసం జీవితాంతం పోరాడారని అన్నారు. అసెంబ్లీలో సైతం మాతృభాషలోనే ప్రజా సమస్యలను ప్రస్తావించి ప్రభుత్వాలను నిలదీసిన నాయకుడిగా గుర్తుండిపోతారని పేర్కొన్నారు. రాజయ్య ఆశయాలను కొనసాగిస్తూ ప్రజా ఉద్యమాలను మరింత బలోపేతం చేయడమే ఆయనకు నిజమైన నివాళి అని అన్నారు.సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు అన్నవరపు కనకయ్య మాట్లాడుతూ అధికారంలో ఉన్నా లేకపోయినా రాజయ్య ప్రజల పక్షాన నిలిచారని చెప్పారు. పోలవరం ప్రభావాన్ని ముందుగానే హెచ్చరించడంతో పాటు భద్రాచలాన్ని ముంపు నుంచి కాపాడేందుకు ఆమరణ నిరాహార దీక్షలు సహా అనేక ఉద్యమాలకు నాయకత్వం వహించారని గుర్తు చేశారు. కరకట్ట బలోపేతం, ఐదు గ్రామ పంచాయతీల విలీనం వంటి హామీలు ఇప్పటికీ అమలు కాలేదని విమర్శించారు.సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు ఏ.జే. రమేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఆగస్టు 10న చేపట్టనున్న జైల్ భరో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రజలందరూ పెద్ద ఎత్తున పాల్గొని కేంద్ర ప్రభుత్వ విధానాలకు నిరసన తెలియజేయాలని కోరారు.కార్యక్రమానికి ముందు పార్టీ సీనియర్ నాయకుడు జీఎస్ శంకర్‌రావు పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం సీపీఎం నాయకులు సున్నం రాజయ్య స్తూపానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సభ లో ఎంబీ నర్సారెడ్డి, బండారు శరత్‌బాబు, సున్నం గంగ, వై. వెంకటరామారావు, బీబీజీ తిలక్, ఎం. రేణుక, నాయకులు పాల్గొన్నారు.

# భూభారతి ఎఫ్టీఎస్‌లకు ఉద్వాసన..?

**15 నెలలుగా జీతాలు లేక ఆర్థిక కష్టాల్లో అవుట్సోర్సింగ్ ఉద్యోగులు**

**రాష్ట్రవ్యాప్తంగా 304 మందిని తొలగించే ప్రతిపాదనపై ఆందోళ**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 25 మందిలో ఎక్కువ మందికి ఉద్వాసన భయం**

**జూనియర్ అసిస్టెంట్లకు శిక్షణ**

**తమ సేవలకు ముగింపు పలకనున్నారంటూ పెన్‌డౌన్**

**కలెక్టర్ ను కలిసిన ఎఫ్టిఎస్ సిబ్బంది...**

కొత్తగూడెం కలెక్టరేట్, ఆగస్టు 3 ప్రభాతవార్త

భూసేవలను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడంలో ఎనిమిదేళ్లుగా కీలక పాత్ర పోషించిన ఎఫ్టీఎస్ ఉద్యోగులు ప్రస్తుతం ఉద్యోగ భద్రత, వేతనాల కోసం పోరాటం చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రభుత్వానికి సాంకేతికంగా అండగా నిలిచిన ఈ ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందన్నది ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా ఆసక్తికరంగా మారింది.... ఎనిమిదేళ్లుగా ప్రభుత్వ భూ వ్యవస్థకు సాంకేతిక వెన్నెముకగా నిలిచిన భూభారతి ఫీల్డ్ టెక్నికల్ స్టాఫ్ (ఎఫ్టీఎస్) ఉద్యోగులు ఇప్పుడు తమ ఉద్యోగాలే కోల్పోయే పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. ఒకవైపు 15 నెలలుగా జీతాలు అందక కుటుంబ పోషణ భారంగా మారగా, మరోవైపు ఉద్యోగాల కోత ప్రతిపాదన వారి భవిష్యత్తుపై తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా 636 మంది ఎఫ్టీఎస్ ఉద్యోగుల్లో 304 మందిని తగ్గించే చర్యలు జరుగుతున్నాయనే సమాచారంతో సోమవారం జిల్లాలోని ఎఫ్టీఎస్ సిబ్బంది పెన్‌డౌన్ చేపట్టి నిరసన వ్యక్తం చేశారు.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ప్రతి మండలానికి ఒక్కరిని చొప్పున మొత్తం 25 మంది ఎఫ్టీఎస్ లను అవుట్‌సోర్సింగ్ విధానంలో నియమించారు. భూభారతి రిజిస్ట్రేషన్లు, భూ రికార్డుల నిర్వహణ, డేటా ఎంట్రీ, సాంకేతిక సమస్యల పరిష్కారం వంటి కీలక బాధ్యతలను వీరే నిర్వహిస్తున్నారు. అయితే తాజా సమాచార ప్రకారం జిల్లాలో కేవలం ఐదు మండలాల్లో మాత్రమే ఎఫ్టీఎస్ లను కొనసాగించి, మిగతా మండలాల్లో వారి సేవలను నిలిపివేసే అవకాశం ఉందని ఉద్యోగులు చెబుతున్నారు.

**పేరుకే భూభారతి కోసం... అన్ని పనులూ మాతోనే...!**

2018లో ఐఎల్ఆర్ఎంఎస్ పోర్టల్ కోసం నియమించబడిన ఎఫ్టీఎస్ ఉద్యోగులు తర్వాత ధరణి వ్యవస్థ, ప్రస్తుతం భూభారతి పోర్టల్ నిర్వహణలో కీలకంగా పనిచేస్తున్నారు. భూ రిజిస్ట్రేషన్లు, 22ఏ అంశాలు, సాదా బైనామా, మార్కెట్ విలువల నమోదు, పౌర సేవలు, ఫిర్యాదుల పరిష్కారం, ఎన్నికల డేటా, ఖిసర్ఖి కార్యక్రమం, గ్రీవెన్స్ పరిష్కారం... ఇలా రెవెన్యూ శాఖలోని దాదాపు అన్ని ఆన్‌లైన్ సేవలను నిర్వహిస్తున్నామని ఉద్యోగులు చెబుతున్నారు. పేరుకు మాత్రమే భూభారతి ఎఫ్టీఎస్ ఉద్యోగులమని, కానీ రెవెన్యూ శాఖలో ఏ ఆన్‌లైన్ పని వచ్చినా తమతోనే వెట్టి చాకిరీ చేయిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**15 నెలలుగా జీతం లేదు... అయినా విధులు మాత్రం కొనసాగుతున్నాయి**

2025 ఏప్రిల్ నుంచి ఇప్పటి వరకు 15 నెలల వేతనాలు అందక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఉద్యోగులు చెబుతున్నారు. పిల్లల చదువులు, ఇంటి అద్దెలు, బ్యాంకు రుణాలు, వైద్య ఖర్చులు, కుటుంబ పోషణ అన్నీ భారంగా మారాయని వాపోతున్నారు. అయినప్పటికీ ప్రజలకు సేవల్లో ఎలాంటి అంతరాయం కలగకుండా విధులు నిర్వర్తిస్తున్నామని పేర్కొంటున్నారు. ఇతర శాఖల ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ప్రతి నెల మొదటి తేదీన జీతాలు జమవుతున్నప్పటికీ, తమకు మాత్రం 15 నెలలుగా వేతనాలు అందకపోవడం అన్యాయమని అంటున్నారు.

**జూనియర్ అసిస్టెంట్లకు శిక్షణ... ఎఫ్టీఎస్ లకు గుడ్‌బై..?**

ఈ నెల 1వ తేదీ నుంచి తహసీల్దార్ కార్యాలయాల్లో పనిచేస్తున్న జూనియర్ అసిస్టెంట్లకు భూభారతి పోర్టల్‌పై ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. దీంతో తమ స్థానంలో జూనియర్ అసిస్టెంట్లతో పనులు చేయించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోందని ఎఫ్టీఎస్ ఉద్యోగులు భావిస్తున్నారు. ఇప్పటివరకు తాము నిర్వహిస్తున్న పనులను ఇకపై జూనియర్ అసిస్టెంట్లకు అప్పగించే అవకాశముందని, అందుకే తమ సేవలను నిలిపివేయడానికి రంగం సిద్ధమైందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**ఎనిమిదేళ్ల సేవలకు ఇదే ప్రతిఫలమా..?**

"ఎనిమిదేళ్లుగా ప్రభుత్వానికి అంకితభావంతో పనిచేశాం. ముందే సమాచారం ఇచ్చి ఉంటే ప్రత్యామ్నాయ ఉపాధి చూసుకునేవాళ్లం. ఇప్పుడు ఒక్కసారిగా ఉద్యోగం లేదంటే మా కుటుంబాలు రోడ్డున పడతాయి" అంటూ పలువురు ఉద్యోగులు కన్నీటి పర్యంతమవుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 636 మంది ఎఫ్టీఎస్ ఉద్యోగులను యథావిధిగా రెన్యువల్ చేసి కొనసాగించాలని, పెండింగ్‌లో ఉన్న 15 నెలల వేతనాలను వెంటనే విడుదల చేయాలని, ప్రతి నెల 1వ తేదీన వేతనాలు జమయ్యేలా చర్యలు తీసుకోవాలని ఎఫ్టీఎస్ సిబ్బంది డిమాండ్ చేస్తున్నారు.

**కలెక్టర్ను కలిసిన ఎఫ్టీఎస్ సిబ్బంది...**

భూ భారతి ఫీల్డ్ టెక్నికల్ స్టాఫ్ ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించే వరకు విధులకు హాజరు కాలేమని తెలంగాణ భూ భారతి ఫీల్డ్ టెక్నికల్ స్టాఫ్ అసోసియేషన్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా శాఖ ప్రకటించింది. పెండింగ్‌లో ఉన్న జీతాలను వెంటనే విడుదల చేయాలని, సేవల కొనసాగింపుపై ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని, ఉద్యోగ భద్రతతో పాటు ఇతర న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని సంఘం కోరింది. ప్రభుత్వం నుంచి స్పష్టమైన హామీ, నిర్ణయం వచ్చే వరకు విధులకు హాజరు కావడం సాధ్యం కాదని వెల్లడించింది. తమ సమస్యలను ప్రభుత్వం అత్యవసరంగా పరిశీలించి, పెండింగ్ జీతాలు చెల్లించడం, సేవల కొనసాగింపుపై స్పష్టత ఇవ్వడం, న్యాయమైన డిమాండ్లన్నింటినీ పరిష్కరించేలా తక్షణ చర్యలు చేపట్టాలని తెలంగాణ భూ భారతి ఫీల్డ్ టెక్నికల్ స్టాఫ్ అసోసియేషన్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా శాఖ విజ్ఞప్తి చేసింది.

# ఆయకట్టు ఆవేదన

**చెరువులు, కుంటలపై నమ్మకం కూలింది**

**గణనీయంగా తగ్గనున్న వరి సాగు విస్తీర్ణం**

**ప్రత్యామ్నాయ పంటల పైనా అంతర్మథనం**





జూలూరుపాడు ప్రభాతవార్త, ఆగస్టు 3

ఈ ఏడాది తొలకరి సీజన్ వ్యవసాయరంగాన్ని మసకబార్చింది. వాణిజ్య పంటల సాగు సంగతి దయనీయ పరిస్థితుల్లో ఉండగా, వరి సాగు మాత్రం ప్రశ్నార్థకంగా మారింది. జూన్, జూలై పంటల సాగు తరుణం మించిపోయినా ఇప్పటివరకు మండలంలో సరైన వర్షపాతం నమోదు కాలేదు. తీవ్ర వర్షాభావ పరిస్థితుల్లో నీటితో కళకళలాడాల్సిన చెరువులు, కుంటలు నీళ్ల లేక వెక్కిరిస్తున్నాయి. ఆయకట్టు రైతాంగానికి ప్రధాన వనరులైన చెరువులు, కుంటలు ఈ ఏడాది వరి సాగుకు సహకరించనంటున్నాయి. పర్యవసానంగా మాగాణి భూములు బీళ్ళుగా మారే పరిస్థితులు కళ్ళముందే కనిపిస్తున్నాయని ఆయకట్టు ఆవేదన చెందుతోంది. గత ఏడాది ఈ సీజన్లో నీళ్లతో నిండి గ్రామానికి జీవం ఇచ్చిన చెరువులు, కుంటలు ఇప్పుడు ఎండిన గాయాల్లా కనిపిస్తున్నాయి. వాటిని చూసినప్పుడల్లా రైతుల గుండెలు ఆవేదన చెందుతున్నాయి. "ఈసారైనా పంట బాగుంటుంది" అన్న ఆశతో విత్తనాలు సిద్ధం చేసుకున్న రైతులు, ఇప్పుడు ఆ విత్తనాలనే చేతిలో తిప్పుకుంటూ నిస్సహాయంగా చూస్తున్నారు. చివరకు మండలంలో వరి సాగు విస్తీర్ణం ప్రశ్నార్థకంగా మారనుంది. ఒకవైపు అప్పుల భారంతో నలిగిపోతూ, మరోవైపు ప్రకృతి దెబ్బతో కుంగిపోతున్న రైతులు.. "ఇంకా ఎంతకాలం ఇలా?" అన్న ప్రశ్నతో దుఃఖిస్తున్నారు. ప్రత్యామ్నాయ పంటలు వేయాలనుకున్నా, ఏది వేస్తే కనీసం నష్టాలు తక్కువగా ఉంటాయో అర్థం కాక అంతర్మథనంలో మునిగిపోతున్నారు. చెరువులు నిండితేనే మా జీవితం నిండుతుందన్న నమ్మకం కూలిపోయిన ఈ పరిస్థితిల్లో, రైతుల బతుకులు ఆశల అంచున నిలిచాయి. ఇరిగేషన్ శాఖ పరిధిలో మండలంలో మొత్తం 22 చెరువులు, కుంటలు ఉండగా వీటిలో ప్రధానంగా 15 చెరువులు, కుంటల కింద అత్యధిక విస్తీర్ణంలో ప్రతి ఏటా వరి పంట సాగులోకి వస్తుంది.

జమ్మికుంట ఆయకట్టు విస్తీర్ణం 53 ఎకరాలు, మేడికుంట ఆయకట్టు 80 ఎకరాలు, కప్పలకుంట 73 ఎకరాలు, విప్పలకుంట 85 ఎకరాలు, దొడ్డా వెంకటరత్నం కుంట 55 ఎకరాలు ఎర్రవాగు ప్రాజెక్ట్ 925 ఎకరాలు, నాగులకుంట 90 ఎకరాలు, ఎదుళ్ళవాగు ఆనకట్ట 477 ఎకరాలు, ఊరకుంట 35 ఎకరాలు, గోపాల చెరువు 50 ఎకరాలు, దండాల చెరువు 311 ఎకరాలు, కూచికుంట 62 ఎకరాలు, లక్షీ మ్రదేవి కుంట 50 ఎకరాలు, పెద్దవాగు ఆనకట్ట 148 ఎకరాలు, శనగచెరువు 271 ఎకరాల ఆయకట్టు ఉండగా, చెరువుల్లో నీళ్ల లేకపోవడంతో ప్రస్తుతం ఆయకట్టు సాగు కష్టతరంగా మారింది. తొలకరికి ముందుగానే రైతులు వరి నారుమడులు కట్టి సాగుకు సిద్ధమయ్యారు. వర్షాభావం కారణంగా రైతుల ఆశలు సాగుపై సన్నగిల్లుతున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి నీటి వనరులపై చర్యలు తీసుకోకపోతే, ఈ ఖరీఫ్ సీజన్ రైతుల గుండెల్లో చెరగని గాయంగా మిగిలిపోతుందనే ఆందోళన వ్యక్తమవుతోంది.

# కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై సమరశంఖం పూరించాలి

**-వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ కమిటీ సభ్యుడు మచ్చ వెంకటేశ్వర్లు పిలుపు**

దుమ్ముగూడెం, ఆగస్టు 3 (ప్రభాతవార్త):




కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక కర్షక ప్రజా వ్యతిరేక విధానాలపై సమరశంఖం పూరించాలని ఆగస్టు 10వ తేదీన పోరాటాలకు సిద్ధం కావాలని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ కమిటీ సభ్యుడు మచ్చ వెంకటేశ్వర్లు ప్రజలకు పిలుపునిచ్చారు. సోమవారం ములకపాడు గ్రామంలోనున్న యలమంచి సీతారామయ్య భవన్‌లో సీఐటీయూ రైతు వ్యవసాయ కార్మిక సంఘాల మండల సదస్సు కొమరం చంటి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మచ్చ వెంకటేశ్వర్లు, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు కె.బ్రహ్మాచారి, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు యలమంచి వంశీకృష్ణ, సిఐటీయు జిల్లా కోశాధికారి జి.పద్మ,గిరిజన సంఘం జిల్లా నాయకుడు కారం పుల్లయ్యలు పాల్గొని ప్రసంగించారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను కార్పోరేట్లకు కట్టబెడుతున్నారని విమర్శించారు. ప్రజల ఓట్లతో గెలిచి ప్రజా సంపదను దోచుకుంటున్న మోడీ ప్రభుత్వం కార్పోరేట్ సంస్థల ప్రయోజనం కోసం 29 కార్మిక చట్టాలను మార్చిందన్నారు. కార్మిక చట్టాలను మార్చుడం వల్ల ఎనిమిది గంటల పని హక్కు ఉద్యోగ భద్రత కనీస వేతన చట్టం సంఘం పెట్టుకునే హక్కులను హరిస్తుందని విమర్శించారు. అదే విధంగా రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరల చట్టం చేయాలని రైతులు కోరుతున్నా కేంద్ర ప్రభుత్వం గిట్టుబాటు ధర చట్టం చేయడం లేదని విమర్శించారు. దేశంలో ఉన్న రైతాంగానికి నష్టం కలిగించే విధంగా అమెరికాతో వాణిజ్య ఒప్పందాలు చేసుకుంటున్నారని వారు దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకుడు మర్మం చంద్రయ్య, గిరిజన సంఘ నాయకుడు సరియం కోటేశ్వరరావు, రైతు సంఘం మండల నాయకుడు బొల్లి సత్యనారాయణ, వీర్రాజు, కృష్ణవేణి, సీతమ్మ పాల్గొన్నారు.

# అయోధ్య స్థూప ఆవిష్కరణను జయప్రదం చేయండి



**మణుగూరు,ప్రభాతవార్త, ఆగస్టు 03:**

సిపిఐ మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ,ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కీర్తిశేషులు కామ్రేడ్ బొల్లోజు అయోధ్య స్మారక స్థూప ఆవిష్కరణ ఈనెల 6వ తేదీ గురువారం మణుగూరు మండలం రామంజవరం గ్రామంలో సుమారు 22 అడుగుల స్థూప ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించనున్నామని, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి ,కొత్తగూడెం ఎమ్మెల్యే కోణంనేని సాంబశివరావు గారు, పినపాక శాసనసభ్యులు శ్రీ పాయం వెంకటేశ్వర్లు గారు, రైతు సంఘం రాష్ట్ర నాయకులు పాకాల పార్టీ వెంకటేశ్వరరావు (పెద్దబ్బాయి)సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు భాగం హేమంతరావు, సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం గారు, కల్లూరు వెంకటేశ్వరరావు గారు, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య గారు, మరియు రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు ప్రజాసంఘాల బాధ్యులు పెద్ద ఎత్తున తరలి రానున్నారని కావున ఈ యొక్క స్థూపావిష్కరణ కార్యక్రమానికి సిపిఐ మణుగూరు మండల పట్టణ ప్రజలు , పార్టీ కార్యకర్తలు సానుభూతిపరులు ప్రజాసంఘాల బాధ్యులు నాయకులు,పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరు అయోధ్య గారి కోసం ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ,పినపాక నియోజకవర్గ కార్యదర్శి సరెడ్డి పుల్లారెడ్డి గారు గురువారం మణుగూరు సిపిఐ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో విజ్ఞప్తి చేశారు.

కేంద్ర ప్రభుత్వ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఎన్నికల ముందు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 6వ తేదీ బయ్యారం నుండి ప్రజా చైతన్య యాత్ర మొదలై ఉదయం 11 గంటలకు రామంజవరం గ్రామం లో సభ నిర్వహించనున్నామని భోజనానంతరం సాయంత్రం నాలుగు గంటలకు రామంజవారం గ్రామం నుండి బైక్ ద్వారా మణుగూరు అంబేద్కర్ సెంటర్ వరకు ప్రజా చైతన్య యాత్ర కొనసాగుతుందని అక్కడ సాయంత్రం ఐదు గంటలకు కార్నర్ మీటింగ్ నిర్వహణ ఉంటుందని అక్కడి నుండి నేరుగా ఆశ్వాపురం వెళుతుందని వారు తెలియజేశారు. ఈ పత్రిక విలేకరుల సమావేశంలో మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి మున్నా లక్ష్మీకుమారి పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్,మండల కార్యదర్శి జక్కుల రాజబాబు సిపిఐ జిల్లా సమితి సభ్యులు సోందే కుటుంబరావు, ఎస్కె సర్వర్, ఏఐటీయూసీ మండల అధ్యక్షులు రాయల భిక్షం, పట్టణ సహాయ కార్యదర్శి చింతల దశరథ0, ఆధర్ల రాములు, కొత్తపల్లి సీతారాములు,కన్నెబోయిన ప్రసాద్..తదితరులు పాల్గొన్నారు,




# నాయకత్వ లక్షణాల వికాసానికి బాలసభ దోహదం.






**అశ్వాపురం,ప్రభాతవార్త, ఆగస్టు 03:**

విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాల వికాసానికి బాలసభ దోహదపడుతుందని రామచంద్రపురం గ్రామపంచాయతీ సర్పంచ్ బూరెడ్డి స్వాతి అన్నారు. రామచంద్రాపురం ప్రాథమికోన్నత పాఠశాలలో సోమవారం బాలసభ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, బాధ్యతాయుతమైన ఆలోచన,ప్రజాస్వామ్య విలువలను పెంపొందించే లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది.ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ భూరెడ్డి స్వాతి వెంకటరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై బాలసభ ప్రాముఖ్యతను వివరించారు.పాఠశాలల్లో బాలసభలను ఎలా నిర్వహించాలి,వాటి ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ నైపుణ్యాలు,క్రమశిక్షణ, సామాజిక బాధ్యత ఎలా పెంపొందుతాయో వివరించి విద్యార్థులను ప్రోత్సహించారు.ఉపాధ్యాయులు కూడా ఎన్నికల విధానం,ప్రజాస్వామ్య ప్రక్రియ,ఓటు విలువ గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా విద్యార్థులు ప్రజాస్వామ్య పద్ధతిలో తమ ప్రతినిధులుగా నలుగురు విద్యార్థులను ఉత్సాహంగా ఎన్నుకున్నారు.అనంతరం బాలసభ విధివిధానాలు, విద్యార్థుల సమస్యల పరిష్కారం,పాఠశాల అభివృద్ధిలో విద్యార్థుల భాగస్వామ్యం,భవిష్యత్తులో బాలసభలను మరింత సమర్థవంతంగా నిర్వహించే అంశాలపై విస్తృతంగా చర్చించారు.అదే సందర్భంగా స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకుని గ్రామ సర్పంచ్ మరియు గ్రామపంచాయతీ సెక్రటరీ విద్యార్థులకు ఫ్రెండ్షిప్ బ్యాండ్లను అందజేసి, స్నేహం, పరస్పర గౌరవం, ఐక్యత వంటి విలువలను పెంపొందించుకోవాలని సూచించారు.విద్యార్థులు ఆనందంగా బ్యాండ్లను ధరించి స్నేహితుల దినోత్సవాన్ని ఉత్సాహంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి పాఠశాల ప్రధానోపాధ్యాయులు, వార్డు సభ్యులు,గ్రామ పెద్దలు,గ్రామపంచాయతీ సిబ్బంది,ఉపాధ్యాయ బృందం,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఏఐటీయూసీ పోరాట ఫలితమే సింగరేణి కి పీకే ఓసీ డిప్ సైడ్ బ్లాక్ గని



**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 02:**

మణుగూరుఏరియా పీకే ఓసి 2 డిప్ సైడ్ బ్లాక్‌ను సింగరేణి సంస్థ ఆక్షన్‌లో సాధించుకోవడం ఏఐటీయూసీ నిర్వహించిన ఖిసేవ్ మణుగూరుఖి పోరాట విజయమని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ ) మణుగూరు ఏరియా బ్రాంచ్ కార్యదర్శి వై. రాంగోపాల్ తెలిపారు. ఆయన సోమవారం విలేకరులతో మాట్లాడారు. మణుగూరు ఏరియా భవిష్యత్తు మరియు కార్మికుల మనుగడ కోసం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ధర్నాలు, నిరాహార దీక్షలు, పట్టణ బంద్, రాస్తారోకో వంటి అనేక నిరసన కార్యక్రమాలు చేపట్టామని ఆయన గుర్తుచేశారు. కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు వాసిరెడ్డి సీతారామయ్య, కే. రాజ్‌కుమార్‌లతో కలిసి సీఎం రేవంత్ రెడ్డిపై ఒత్తిడి తెచ్చి ఈ బ్లాక్‌ను సాధించామన్నారు. ఈ విజయం మణుగూరు కార్మికులు, ప్రజలు, వర్తక వర్గాలందరిదని స్పష్టం చేశారు. ఈ సమావేశం లో బ్రాంచి నాయకులు మల్లెల రామనరసయ్య, మేకల ఈశ్వరరావు, ఆవుల నాగరాజు, సురేందర్, గంగాధర్ రావు, శివకుమార్, కృష్ణ పాల్గొన్నారు.

# వరద ప్రభావిత ప్రాంతాల్లో వైద్య శిబిరాలు



**అశ్వాపురం,ప్రభాతవార్త, ఆగస్టు 03:**

అశ్వాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఉమాదేవి ఆదేశాలతో అశ్వాపురం మండలంలోని గోదావరి వరద ప్రభావిత గ్రామాలు రాంనగర్,పాత చింతిర్యాల గ్రామాల్లో సోమవారం వైద్య శిబిరాలు నిర్వహించారు. మండలం లో అన్ని సబ్ సెంటర్లలో వైద్య శిబిరాలు నిర్వహించి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు.గ్రామాల్లో





తల్లిపాల ప్రాముఖ్యతను గురించి, పరిసరాలు, వ్యక్తిగత పరిశుభ్రత గురించి, సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ వైద్య శిబిరాల్లో పీహెచ్ సీ సిబ్బంది,ఏఎన్ఎం లు,ఆశ వర్కర్ లు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వర్షాకాలంలో బాలింతలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి.



**అశ్వాపురం,ప్రభాతవార్త, ఆగస్టు 03:**

వర్షాకాలం సీజన్లో బాలింతలు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు ఆహార విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ సావిత్రి అన్నారు.మండలంలోని గొందిగూడెం గ్రామపంచాయతీలో సర్పంచ్ తాటి వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన తల్లి పాల వారోత్సవాల సందర్భంగా సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ తల్లి పాలు శిశువుల ఆరోగ్యానికి అమృతంతో సమానమని పేర్కొన్నారు.ఐసిడిఎస్ సూపర్వైజర్ సావిత్రి మాట్లాడుతూ,శిశువు జన్మించిన మొదటి గంటలోపే తల్లిపాలు (కొలస్ట్రం) పట్టించడం ఎంతో అవసరమని,తల్లి పాలు శిశువుకు సంపూర్ణ పోషకాహారంతో పాటు వ్యాధి నిరోధక శక్తిని అందిస్తాయని బాలింతలకు వివరించారు.అలాగే వర్షాకాలంలో బాలింతలు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు ఆహార విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనంతరం కార్యక్రమానికి హాజరైన చిన్నారులకు ఐరన్ సుక్రోజ్ సిరప్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి మధు,అంగన్‌వాడీ టీచర్లు హేమలత, కళ్యాణి,శారద, ఏఎన్ఎం యశోద,ఆశ వర్కర్ రమణ పాల్గొన్నారు.

# శ్రమ శక్తి అవార్డు గ్రహిత కూరపాటికి సన్మానం.

**అశ్వాపురం,ప్రభాతవార్త, ఆగస్టు 03**

:టిఎన్టియుసి నాయకులు, శ్రమ శక్తి అవార్డు గ్రహీత,భారజల ప్లాంటు మణుగూరు ఉద్యోగిగా విశిష్ట సేవలందించిన కూరపాటి శ్రీనివాసరావు



పదవీ విరమణ సందర్భంగా అశ్వాపురం గ్రామ పంచాయతీ పాలకవర్గం సర్పంచ్ బానోత్ సదర్ లాల్,ఉప సర్పంచ్ తుళ్లూరి ప్రకాష్ రావు,సోమవారం కూరపాటి దంపతులను వారి నివాసంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా అశ్వాపురం గ్రామపంచాయతీ సర్పంచ్ సదర్ లాల్ మాట్లాడుతూ 1992వ సంవత్సరంలో తుళ్లూరు బ్రహ్మయ్య టిఎన్ టియుసి కార్మిక సంఘాన్ని ఏర్పాటు చేశారన్నారు. మొదటి నుంచి భార జల కర్మాగారం లో గుర్తింపు పొందిన కార్మిక సంస్థ టిఎన్టియుసి అని,ఎన్నో అసోసియేషన్ ఎన్నికలలో సత్తా చాటిందన్నారు. ఇటీవల జరిగిన అసోసియేషన్ ఎన్నికలలో కూడా సంఘం తన సత్తా చాటిందని,ఆ గుర్తింపు మూలంగానే అశ్వాపురం గ్రామపంచాయతీకి 3 సార్లు సర్పంచ్ గా సేవలు అందించే అవకాశం తమ కుటుంబానికి దక్కిందన్నారు. టిఎన్టియుసి నాయకులు కూరపాటి శ్రీనివాసరావు కరోనా సమయంలో సుమారు 100 రోజులు కరోనా బాధితులకు చుట్టుపక్కల గ్రామాలలో భోజనాలు తయారుచేసి తన సేవలను అందించారన్నారు.ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారని ఈ పదవి విరమణ ఆయన ఉద్యోగానికి కానీ ఆయన వ్యక్తిత్వానికి కాదు అని భవిష్యత్తులో కూడా ఆయన ప్రజాసేవ చేయాలని కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు మోర్నేని చంద్రకళ,చెట్టుపల్లి రామ దేవి,పాయం నాగేంద్రబాబు పాల్గొన్నారు.




# పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే జారె

**దమ్మపేట, ఆగస్టు 3 ప్రభాతవార్త:** అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ సోమవారం దమ్మపేట మండలంలో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఈ పర్యటనలో భాగంగా మండలపల్లి ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో రూ. 57 లక్షల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే స్థానిక నాయకులతో కలిసి ఘనంగా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రయాణికులకు, స్థానిక ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా నాణ్యతా ప్రమాణాలతో రోడ్డు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను



ఆదేశించారు. అదేవిధంగా గ్రామీణ ప్రాంత మహిళలకు రవాణా భారం తగ్గించేందుకు ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సదుపాయాన్ని సమర్థవంతంగా అమలు చేస్తోందని తెలిపారు. ఆర్టీసీ కార్మికుల సంక్షేమానికి తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, వారి హక్కులు మరియు శ్రేయస్సు కోసం నిరంతరం కృషి చేస్తామని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.అనంతరం దమ్మపేట మండల రెవెన్యూ కార్యాలయాన్ని ఎమ్మెల్యే సందర్శించి పరిపాలనా పరమైన అంశాలపై ట్రైనీ కలెక్టరు(తహశీల్దార్)తో వివరంగా చర్చించారు. రెవెన్యూ కార్యాలయంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షించి, ప్రజా సమస్యలను వేగంగా పరిష్కరించాలని అధికారులకు సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలను సందర్శించిన అధికారి

**అశ్వారావుపేట అర్బన్, ఆగస్టు 3 ప్రభాతవార్త:**



మండల కేంద్రం అశ్వారావుపేటలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ స్టడీ సెంటర్ ను అదనపు పరీక్షల నియంత్రణ అధికారి ఎ రమాదేవి సోమవారం పరిశీలించారు. ఈ క్రమంలో అశ్వారావుపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2026 27 విద్యా సంవత్సరానికి అంబేద్కర్ ఓపెన్ డిగ్రీ స్టడీ సెంటర్ ను ప్రారంభిస్తున్నట్లు అదనపు పరీక్షల నియంత్రణ అధికారిణి డాక్టర్ ఏ రమాదేవి ప్రకటించారు.ఈ విద్యా సంవత్సరానికి బీఏ బీకాం బీఎస్సీ అడ్మిషన్లు ఈనెల 7వ తేదీ వరకు అప్లై చేసుకోవచ్చని తెలియజేశారు. ఓపెన్ డిగ్రీలో చేరాలంటే ఇంటర్ ఓపెన్ ఇంటర్ పాలిటెక్నిక్ ఐటిఐ లలో ఏదైనా పాసైన విద్యార్థులు అర్హులని తెలిపారు. మరిన్ని వివరాలకు డిగ్రీ కళాశాలలోని ఓపెన్ యూనివర్సిటీ స్టడీ సెంటర్ ను సంప్రదించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## సర్ ప్రక్రియను పరిశీలించిన సోయం

**దమ్మపేట, ఆగస్టు 3 ప్రభాతవార్త:**

మండలంలోని కొమ్మగూడెం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఓటరు సవరణ(సర్) ప్రక్రియను బీఆరఎస్ నాయకులు సోయం వీరభద్రం సోమవారం పరిశీలించారు. సర్ ప్రక్రియ చివరి రోజు కావడంతో ఓటరు జాబితా సవరణ దరఖాస్తులను పరిశీలించి పలు అంశాలపై పంచాయతీ అధికారులు, బిఎల్ఓలతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సోయం సత్యనారాయణ, గోపి, ఊకే నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

## వినతుల పరిష్కారంలో జాప్యానికి తావివ్వొద్దు : జిల్లా కలెక్టర్ అంకిత్

**కొత్తగూడెం కలెక్టరేట్, ఆగస్టు 3 ప్రభాతవార్త:**



సోమవారం ఐడీఓసీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల వినతులు, ఫిర్యాదులను జిల్లా కలెక్టర్ అంకిత్ అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, డిఆర్ఓ పద్మావతి లతో కలిసి స్వీకరించారు. భూ సంబంధిత వివాదాలు, రెవెన్యూ అంశాలు, సంక్షేమ పథకాల అమలు, ఉపాధి, పెన్షన్లు, గృహాలు, మౌలిక వసతులు, సామాజిక భద్రత తదితర సమస్యలను ప్రజలు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ... ప్రజావాణి కార్యక్రమం ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకు ప్రభుత్వం కల్పించిన అత్యంత కీలక వేదిక అని అన్నారు. ప్రజల నుంచి అందిన ప్రతి వినతిని అత్యంత ప్రాధాన్యంతో పరిశీలించి, నిర్ణీత గడువులోగా పరిష్కరించేలా సంబంధిత శాఖల అధికారులు బాధ్యతతో వ్యవహరించాలని ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో నిరక్ష్యం, జాప్యానికి ఎలాంటి అవకాశం ఉండకూడదని స్పష్టం చేశారు. ప్రతి వినతిని క్షుణ్ణంగా పరిశీలించి, సమస్య స్వభావాన్ని బట్టి సంబంధిత శాఖలకు వెంటనే పంపించి, గడువులోగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# పంద్రాగస్టు వేడుకలకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి

**జిల్లా కలెక్టర్ అంకిత్**

**కొత్తగూడెం, ఆగస్టు 3 ప్రభాతవార్త:**

కొత్తగూడెం ప్రగతి మైదానంలో నిర్వహించనున్న 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను దేశభక్తి, పండుగ వాతావరణంలో అట్టహాసంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదేశించారు. సోమవారం ఐడీఓసీ కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా స్థాయి అన్ని శాఖల అధికారులతో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సన్నాహక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జిల్లాకు ప్రతిష్ఠాత్మకమైన కార్యక్రమమని, ప్రతి శాఖకు



అప్పగించిన బాధ్యతలను సమయానికి పూర్తి చేసి వేడుకలను విజయవంతం చేయాలని సూచించారు. ప్రగతి మైదానంలో ప్రధాన వేదికను ఆకర్షణీయంగా రూపొందించడంతో పాటు ప్రోటోకాల్‌కు అనుగుణంగా ప్రజాప్రతినిధులు, స్వాతంత్ర్య సమరయోధులు, అధికారులు, విశిష్ట అతిథులు, మీడియా ప్రతినిధు లు, విద్యార్థులు, ప్రజలకు ప్రత్యేక సీటింగ్ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ప్రవేశ, నిష్క్రమణ మార్గాలను సక్రమంగా ఏర్పాటు చేసి బ్యారికేడ్లు, పార్కింగ్, సూచిక బోర్డులు, తాగునీటి సదుపా యం, పారిశుద్ధ్యం, మొబైల్ టాయిలెట్లు తదితర ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, డిఆర్ఓ పద్మావతి, జిల్లా స్థాయి అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మంత్రి తుమ్మలకు వేంసూరు రైతుల ఆహ్వానం

**దమ్మపేట, ఆగస్టు 3 ప్రభాతవార్త:**

మండల పరిధిలోని గండుగులపల్లిలోని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు క్యాంపు కార్యాలయంలో సోమవారం వెంసూర్ మండల పామాయిల్ రైతులు, తుమ్మల అభిమానులు, సీనియర్ నాయకులు కలిశారు. రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా మా ప్రాంత ప్రజలు అడిగిన వెంటనే వెంసూరు వద్ద గ్రీన్ ఫీల్డ్ హైవే ఎగ్జిట్ ఏర్పాటు చేశారని, కల్లూరు గూడెం పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణం పూర్తి కావచ్చిందని, అలాగే మా పొలాలకు గోదావరి జలాలను అందించిన ఘనత మీదేనని ఈ సందర్భంగా ఆ ప్రాంత రైతులు తుమ్మలకు కృతజ్ఞతలు తెలిపారు. మేము మా ప్రాంత రైతులు పామాయిల్ పంటను వేయటం ద్వారా సంతోషంగా ఉన్నామని మా మండల రైతులు ఆత్మీయ సమావేశానికి మీరు తప్పక రావాలని వారు మంత్రి తుమ్మలను ఆహ్వానించారు.

## పెదవాగు ప్రాజెక్టు పునరుద్ధరణలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

**అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 3 ప్రభాతవార్త:**



మండలంలోని పెదవాగు ప్రాజెక్టు గండి పడి తెగిపోయినప్పటికి దాన్ని పునరుద్ధరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర తొలి ట్రైకార్ చైర్మన్ తాటి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. సోమవారం అశ్వారావుపేట మండలంలోని పలు గ్రామాల్లో బీఆరఎస్ నాయకులతో కలిసి ఆయన పర్యటించి వినాయకపురంలో చిలకలగండి ముత్యాలమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి పలువురిని పరామర్శించి ఆర్థిక సహాయాలు చేశారు. గుమ్మడివల్లి గ్రామంలోని పెద్దవాగు ప్రాజెక్టును బీఆరఎస్ నాయకులతో కలిసి పరిశీలించిన తాటి వెంకటేశ్వర్లు కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. మాజీ ముఖ్యమంత్రి జలగం వెంగళరావు హయాంలో గిరిజనులు, దళితులు, చిన్న, సన్నకారు రైతుల సాగునీటి అవసరాల కోసం నిర్మించిన ఈ ప్రాజెక్టు గండిపడి దెబ్బ తిన్నప్పటికీ, పునరుద్ధరణలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. ఉమ్మడి ఖమ్మ ం జిల్లాలో ముగ్గురు మంత్రులు, స్థానిక ప్రజాప్రతినిధులు ఉన్నప్పటికీ ప్రాజెక్టు పనులు పూర్తి చేయలేకపోయారని విమర్శించారు. సుమారు రూ.3.5 కోట్లతో చేపట్టిన పనులు తూతూమంత్రంగా జరిగాయని, రైతులకు ఒక్క ఎకరానికి కూడా సాగునీరు అందని పరిస్థితి నెలకొందన్నారు. ఈ కార్యక్రమంలో 14వ వార్డు కౌన్సిలర్ డా. ఉదయజ్యోతి, డా. భుక్యా ప్రసాద్‌రావు, కాసాని చంద్రమోహన్, కాసాని నాగేషా పద్మ, సత్యవరపు సంపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి తుమ్మలను కలిసిన డిప్యూటి కలెక్టర్

**దమ్మపేట, ఆగస్టు 3 ప్రభాతవార్త:**

దమ్మపేట మండల పరిధిలోని గండుగులపల్లి క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును అండర్ ట్రెయినీ డిప్యూటీ కలెక్టర్, దమ్మపేట మండల రెవెన్యూ అధికారిగా ఇంచార్జ్ బాధ్యతలు నిర్వహిస్తున్న మద్దినేని మురళి సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మలకు డిప్యూటీ కలెక్టర్ పుష్పగుచ్ఛం అందించగా డిప్యూటీ కలెక్టర్కు తుమ్మల అభినందనలు తెలిపారు. మండల ప్రజల సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేయాలని, ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను సకాలంలో ప్రజలకు అందేలా చూడాలని తుమ్మల ఆదేశించారు.

# తల్లిపాలే శిశువుకు..సంపూర్ణ పోషణ




**ఏన్కూరు,ఆగస్టు 03, ప్రభాతవార్త**

:ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా ఎర్రబోడు తండా..రాయమాదారం..గ్రామాలలో అంగన్వాడి కేంద్రాల ఆధ్వర్యంలో తల్లిపాల ( ఎ ా వ ు ఖ ్య త ్ ా ఎ అవగాహన..ర్యాలీ..నిర్వహించారు.ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్ లు రత్నకుమారి.. సత్యవతి మాట్లాడుతూ..గర్భిణీలు బాలింతలకు తల్లిపాల ప్రాముఖ్యతను వివరించారు.పుట్టిన వెంటనే శిశువుకు ముర్రుపాలు పట్టించడం ఎంతో అవసరమన్నారు.పుట్టిన బిడ్డకు తొలి ఆరు నెలల వరకు కేవల ము తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని వారు సూచించారు.తల్లిపాలల్లో శిశువు ఎదుగుదలకు అవసరమైన అన్ని పో షకాలు ఉండటంతో పాటు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని వారు వివరించారు.పుట్టిన ప్రతి శిశువుకు ఒక గంట లోపే తల్లిపాలు పట్టించడం



ఎంతో అవసరమని వారు అన్నారు.మొదట వచ్చే ముర్రు పాలు పసుపు రంగులో..చి క్కగా ఉండి శిశువుకు వ్యాధి నిరోధక శక్తిని అందిస్తాయని వారు వివరించారు.తల్లిపాలు శిశువుకు తొలి ఆహారం.. తొలి టీకా..ప్రకృతి ప్రసాదించిన అమృతం అని వారు పేర్కొన్నారు.ఆగస్టు ఒకటో తేదీ నుండి..ఏడో తేదీ వరకు ప్ర పంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా..దేశ వ్యాప్తంగా అంగన్వాడీ కేంద్రాల ద్వారా ఇలాంటి అవగాహన కార్యక్ర మాలు నిర్వహిస్తున్నారని వారు అన్నారు.తల్లులు తల్లిపాలపై ఉన్న అపోహలను తొలగించుకోవాలని..శిశువుల ఆరోగ్యవంతమైన భవిష్యత్తు కోసం ప్రతి తల్లి..తల్లిపాలను తప్పని సరిగా అందించాలని వారు పిలుపునిచ్చారు.త ల్లిపాలు ఇవ్వడం వల్ల శిశువు ఆరోగ్యంగా ఎదగడంతో పాటు..తల్లి బిడ్డల మధ్య అనుబంధం మరింత బలపడు తుందని వారు తెలిపారు.అదే విధంగా తల్లికి రొమ్ము క్యాన్సర్ వచ్చే ప్రమాదం తగ్గడంతో పాటు గర్భాశయం త్వర గా యధాస్థితికి చేరుకుంటుందని..తదుపరి గర్భధారణకు సహజముగా విరామం లభిస్తుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ భవాని,సర్పంచులు లలిత,సోనీ,ఆశా కార్యకర్తలు బుజ్జి,రాణి,ఏఎన్ఎంలు విజయ క ్ ు వ ా రి , ఆ య ్ ా ల ు ప్ర మీల,కుమారి,గర్భి ణీలు,బాలింతలు,పిల్లల తల్లులు,గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

## ఐదో వార్డులో ఉచిత ఆరోగ్య శిబిరం



**వైరా టౌన్ ఆగస్టు 3 (ప్రభాతవార్త)**

వైరా మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డులో సోమవారం ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ కట్టా స్వరూప రాణి పాల్గొన్నారు. డాక్టర్ సాయి నిఖిత శిబిరానికి వచ్చిన రోగులను పరీక్షించి, వారి ఆరోగ్య పరిస్థితులకు అనుగుణంగా అవసరమైన సూచనలు, జాగ్రత్తలను వివరించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ కట్టా స్వరూప రాణి మాట్లాడుతూ, వర్షాకాలంలో ప్రజలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ప్రతి కుటుంబం తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా అనేక అంటువ్యాధులను నివారించవచ్చని అన్నారు. జ్వరం, దగ్గు, వైరల్ ఇన్ఫెక్షన్లు లేదా ఇతర ఆరోగ్య సమస్యలు తలెత్తిన వెంటనే వైద్యులను సంప్రదించి, వారి సూచనల మేరకు చికిత్స పొందాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం లలిత కుమారి, అంగనవాడి టీచర్ శ్రీదేవి ,ఆశా వర్కర్ రేణుక ,ప్రమీళ, మహేశ్వరి, ఆయా రేణుక పాల్గొన్నారు.

## రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ యువజన కార్యదర్శిగా మిట్టపల్లి

### ॰సెక్రెటరీగా యంద్రపుడీ శివశంకర్ ప్రమాణ స్వీకారం

**వైరా టౌన్ ఆగస్టు 3 (ప్రభాతవార్త)**



తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ యువజన విభాగం కార్యదర్శిగా మిట్టపల్లి కిరణ్ కుమార్, సెక్రెటరీగా యంద్రపుడి శివ శంకర్ ప్రమాణస్వీకారం చేశారు. మాట్లాడుతూ,మాపై నమ్మకం విశ్వాసం ఉంచి ఈ బాధ్యతలు అప్పగించేందుకు కృషి చేసిన రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ,తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు వనమా విశ్వేశ్వరరావు,తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ యువజన సంఘం అధ్యక్షులు సిరువ అనిల్‌కు వారు కృతజ్ఞతలు తెలిపారు. పెద్దల మార్గదర్శకత్వంలో తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభను మరింత బలోపేతం చేయడంతో పాటు ఆర్యవైశ్యుల సంక్షేమం, అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు. యువతను సంఘ కార్యకలాపాల్లో మరింత భాగస్వామ్యం చేయడానికి కృషి చేస్తానని, నిత్యం అందరికీ అందుబాటులో ఉంటూ అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానని పేర్కొన్నారు. తనకు శుభాకాంక్షలు తెలిపిన సంఘ నాయకులు, సభ్యులు, మిత్రులకు మిట్టపల్లి కిరణ్ కుమార్, శివశంకర్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## ఆదివాసి సాంస్కృతిక ర్యాలీకి మంత్రి సీతక్క కు ఆహ్వానం

**కారేపల్లి ఆగస్టు 3 ప్రభాతవార్త**



ఈనెల తొమ్మిదవ తేదీన కొత్తగూడెం లో నిర్వహించు భారీ ఆదివాసి మహా సాంస్కృతిక ర్యాలీకి వ ు ఖ ్య అ తి ది : గా హాజరుకావాలని ఆహ్వాన పత్రిక అందజేసినట్లు ఉమ్మడి ఖమ్మం జిల్లాల ఉపాధ్యక్షులు పులసమ్ భద్రం అన్నారు. మండల కేంద్రమైన కారేపల్లి లో సోమవారం మాట్లాడుతూ ఆగస్టు 9 ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా భద్రాది కొత్తగూడెం జిల్లా కేంద్రంలో జరుగు భారీ ఆదివాసి మహా సాంస్క ృతిక ర్యాలీకి ముఖ్య అతిథిగా విచ్చేయాలని తుడుందెబ్బ,ఆదివాసి సంఘాల ప్రతినిధులుమంత్రివర్యులు సీతక్క నువ్వు కలిసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సీతక్క గ కొత్తగూడెం మహా సంస్క ృతిక ర్యాలీకి తాను అగ్రభాగాన పాల్గొంటూ నాతో పాటు ఆదివాసి ఎమ్మెల్యేలు,ప్రజాప్రతినిధులను.. సాంస్క ృతిక ర్యాలీకి పాల్గొనేటట్టు చేస్తానని స్పష్టం చేశారు. ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడానికి ఆదివాసి సంఘాల ప్రతినిధులు ఉద్యోగస్తులు,విద్యార్థులు మహిళలు సమన్వయంతో ముందుకు పోవాలని సూచించారు. ఈ ఆహ్వాన పత్రిక అందజేసినవారిలో ..తుడుందెబ్బ జాతీయ ఉపాధ్యక్షులు కోడెం వెంకటేశ్వర్లు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ముక్తి రాజు, ఆదివాసి పొలిటికల్ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ వాసం రామకృష్ణ దొర, రాష్ట్ర ఉపాధ్యక్షులు అలెం కోటి, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు పులుసం భద్రం, ఇల్లందు మండల అధ్యక్షులు గుమ్మడి రామ్ కుమార్, కొత్తగూడెం డివిజన్ పొలిటికల్ జేఏసీ కన్వీనర్ వాసం అంజిబాబు, పినపాక మండల నాయకులు పిట్టల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## భూ సేకరణ గ్రామ సభ కు హాజరైన డిప్యూటీ కలెక్టర్



**కామేపల్లి, ఆగస్టు 3 ప్రభాతవార్త :**

కామేపల్లి మండలం పొన్నె కల్లు గ్రామంలో సోమవారం జరిగిన ఎస్ ఆర్ ఎల్ ఐ పి కెనాల్ ప్యాకేజీ పంపిణీ గ్రామ సభకు భూసేకరణ డిప్యూటీ కలెక్టర్ సదానందం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెగ్ మార్క్ పని ప్రారంభమైందని అధికారులకు ఆయన వివరించారు.ఈ కార్యక్ర మంలో తాసిల్దార్ కేవీ శ్రీనివాసరావు ,ఆర్ ఐ విజయ భాస్కర్,సర్పంచ్ గుగులోత్ భూమిక, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## దాతల సహకారంతో అంగన్వాడీ కేంద్రానికి స్థలం కేటాయింపు



**కారేపల్లి ఆగస్టు 3 ప్రభాతవార్త**

పంచాయతీలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు దాతల సహకారం ఉండాలని పేరుపల్లి గ్రామ సర్పంచ్ బానోత్ పద్మావతి వీరభద్రం అన్నారు. గ్రామపంచాయతీ కార్యాలయం నందు సోమవారం జరిగిన కార్యక్రమంలోఅంగన్వాడీ భవన నిర్మాణం కోసం స్వర్గీయ పర్స సూర్యప్రకాశరావు ఛాయాదేవి గార్ల జ్ఞాపకార్థం గ్రామ పంచాయతీకి ఇచ్చిన స్థలములో అంగన్వాడి భవన నిర్మాణం కోసం పంచాయతీ ద్వారా స్థలపత్రాన్ని సూపర్వైజర్ సత్య శీల కు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామపంచాయతీలో మోలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నట్టు తెలిపారు. సహృదయంతో గ్రామపంచాయతీకి స్థలాన్ని కేటాయించిన దాతల సేవలు మరువలేని అన్నారు. వార్డుల వారీగా కార్యాచరణ ప్రణాళిక కనుగుణంగా అభివృద్ధి పనులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. .ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ కార్యదర్శి సురేష్ భానోత్ వీరభద్రం అంగన్వాడి టీచర్లు గ్రామ ప్రజలు మరియు అంగన్వాడి సూపర్వైజర్ సత్య శీల తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలే పిల్లలకు సంపూర్ణ ఆరోగ్యం

**॰కారేపల్లి ఆగస్టు 3 ప్రభాతవార్త**

తల్లిపాలే పిల్లలకు సంపూర్ణ ఆరోగ్యం సమకూరుస్తుందని పోషక విలువలు గల ఆహారాన్ని చిన్నారులకు అందిస్తే వారి ఎదుగుదలకు ఉపయోగపడుతుందని తొడిదిలగూడెం గ్రామ సర్పంచ్ బానోత్ ప్రియాంక అన్నారు. పంతుల్ నాయక్ తండ అంగన్వాడి కేంద్రంలో సోమవారం "తల్లిపాల వారోత్సవాల" కార్యక్రమాన్ని నిర్వహించారు బిడ్డ పుట్టిన గంటలోపు మొదటగా వచ్చే ముర్రుపాలు ఖీ బిడ్డకు మొదటి టీకా" తో సమానమని తెలిపారు. పుట్టినప్పటి నుండి బిడ్డకు ఆరు నెలలు పూర్తయ్యే వరకు కేవలం తల్లిపాలే త్రాగించాలి తల్లిపాలలో బిడ్డ ఎదుగుదలకు అవసరమయ్యే అనేక రకాలైన పోషకాలు బిడ్డకు అందుతాయని, అన్నారు. తల్లిపాలు అనారోగ్య సమస్యలు రాకుండా కాపాడతాయని నేటి ఆరోగ్యకరమైన బిడ్డలే రేపటి పౌరులుగా ఎదుగుతారని తెలిపారు ఈ కార్యక్రమంలో ఐ సి టి ఎస్ సూపర్వైజర్ ఎం రమణ ఎం ఎల్ హెచ్ వి సి హెచ్ విద్యా ఏఎన్ఎం కే.కోటమ్మ అంగన్వాడి టీచర్లు జి అరుణ జి విజయ కుమారి జి రాజకుమారి ఆశా కార్యకర్త బి పద్మ గర్భిణీలు బాలింతలు వారి కుటుంబ సభ్యులు ప్రీ స్కూల్ పిల్లలు పాల్గొన్నారు.

## అభివృద్ధిలో మహిళల పాత్ర కీలకం

**కారేపల్లి ఆగస్టు 3 ప్రభాతవార్త**

పంచాయతీలో ప్రధానంగా మోలిక సదుపాయాల కల్పన లక్ష్యంగా పనిచేస్తున్నామని పంచాయతీ అభివృద్ధిలో మహిళలే కీలకపాత్ర అని టేకులగూడెం గ్రామ సర్పంచ్ గుమ్మడి సందీప్ అన్నారు. సోమవారం సర్పంచ్ అధ్యక్షతన గ్రామ అభివృద్ధి ప్రణాళిక బాలలు బాలికలు మహిళల గురించి సమీక్షించినట్లు తెలిపారు. సర్పంచ్ మాట్లాడుతూ మన గ్రామ పంచాయతీ అభివృద్ధి పథంలో ఉండాలి అంటే గ్రామ అభివృద్ధి ప్రణాళిక( జిపిడిపి) ప్రధానమైనది అన్నారు. స్థానిక ప్రణాళికలో భాగంగా మాలిక వసతులు తాగునీరు సాగునీరు పారిశుధ్యం స్థానిక అవసరాలను గుర్తించడం జరిగిందన్నారు. అదేవిధంగా సుస్థిర అభివృద్ధి లక్ష్యాలలో భాగంగా గ్రామపంచాయతీ లో స్థానికంగా సమస్యలను పరిష్కరిస్తూ ప్రధానంగా అభివృద్ధి మీద దృష్టి పెట్టాలని కోరుతూ గ్రామ ప్రజల భాగస్వామ్యం మహిళల పాత్ర ముఖ్యమైనది అన్నారు ఈ కార్యక్రమంలో కార్యదర్శి కోటేశ్వరరావు వార్డు నెంబర్లు ఈవో ఏ వరస సునీత మాజీ సర్పంచ్ అనసూర్య గ్రామ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

# నూతన జాతీయ విద్యా విధానం రద్దుకై ఉద్యమిస్తాం

**రాజ్యాంగ స్ఫూర్తికి అత్యంత ప్రమాదకరం మోడీ**

**ఏఐఎస్ఎఫ్**

**జిల్లా అధ్యక్షులు మడుపల్లి లక్ష్మణ్**



కల్లూరు, ఆగస్టు 03, ప్రభాతవార్త

జాతీయ నూతన విద్యా విధానం రద్దుకై విద్యార్థులు ఉద్యమించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మడుపల్లి లక్ష్మణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక కల్లూరు మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏఐఎస్ఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మడుపల్లి లక్ష్మణ్ పాల్గొని మాట్లాడుతూ నేడు దేశంలో నూతన విద్యావిధానం పేరుతో యూనివర్శిటీల స్వయం ప్రతిపత్తి దెబ్బ తీసే ప్రయత్నం చేస్తున్నారని ఆయన విమర్శించారు. యూనివర్శిటిలను మూడు, నాలుగు. రకాలుగా విభజన చేసి విద్యను కార్పొరేటీకరణ, ప్రైవేటీకరణ, కమర్షలైజేషన్, కాషాయికరణ చేస్తుందని వారు అన్నారు. ఈ విధానాలు ప్రభుత్వం విద్య వ్యవస్థను ధ్వంసం చేయడానికి తీసుకుంటున్న చర్యలని వారు ఆరోపించారు. కేంద్రీయ విశ్వవిద్యాలయాలలో ఆరెస్సెస్ ఎజెండా అమలుకు బిజెపి ప్రయత్నం చేస్తుందని, ఆరెస్సెస్ నేపథ్యం ఉన్నవారినే యూనివర్శిటీలలో నియమాకాలు చేస్తుందని అన్నారు. కేంద్ర బడ్జెట్లో విద్యారంగానికి కనీసం 10 శాతం బడ్జెట్ కేటాయింపులు చేయకుండా, జిడిపిలో 6 శాతం నిధులు కేటాయించకుండా ఎలా నూతన విద్యావిధానం అమలు చేస్తారని ఆయన ప్రశ్నించారు. నూతన విద్యావిధానం, విశ్వవిద్యాలయాల ఫండ్ కట్స్, ఫెలోషిప్స్ ఇవ్వకపోవడం, ఖాళీలు భర్తీ చేయకుండా ఉండడం, యూనివర్శిటీలలో ప్రజాస్వామ్య వాతావరణం లేకుండా చేయడంపై ఉద్యమించాలని ఆయన కోరారు. నూతన జాతీయ విద్యా విధానంలో ఎక్కడ కూడా ఉచిత విద్య అనే పదాన్ని కూడా పొందుపరచకుండా నూతన జాతీయ విద్యా విధానంలో పేదవారికి ఉచిత విద్యా లేనట్టేనని అయన పేర్కొన్నారు. పాఠ్యపుస్తకాలలో ప్రజాస్వామ్యం, సెక్యులర్ పదాలను, డార్విన్ సిద్ధాంతాన్ని తొలగించి దాని స్థానంలో బ్రిటిష్ ముస్కర్లకు తొత్తగా వ్యవహరించిన ఆర్ఎస్ఎస్, హెడ్వార్గ్, వీర సావర్కర్ మొదలగు వారి జీవిత చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చడంలో ఆంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు. దేశ చరిత్రను, తెలంగాణ సాయుధ పోరాట వాస్తవాలను వక్రీకరించడంలో బిజెపి ముందుందని అన్నారు. విభిన్న జాతులు కలిగిన వారు భారతదేశంలో ఉన్నారని, భిన్నత్వంలో ఏకత్వంగా ఉన్న దేశంలో ఒక కులాన్ని ఒక మతాన్ని ప్రోత్సహించే బిజెపి భారతదేశ చరిత్రను వక్రీకరిస్తున్నది అయన అన్నారు. జిల్లా ఉపాధ్యక్షులు షేక్ నాగుల మేర ఎఐటియుసి ఉపాధ్యక్షులు వేము రాంబాబు తదితరులు పాల్గొన్నారు.




## పోలీస్ పరీక్షలకు సిద్ధమైన జేవియర్ డిగ్రీ కాలేజీ విద్యార్థులు

సత్తుపల్లి జులై 3 ప్రభాత వార్త



సత్తుపల్లి జెవిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు పోలీస్ పోటీ పరీక్షలకు సన్నద్ధమైన విద్యార్థులకు నమూనా పరీక్ష స్థానిక జేవియర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం ఏర్పాటు చేశారు. పోలీసు పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న విద్యార్థిని విద్యార్థులకు నమూనా పరీక్షలు సతీష్ అకాడమీ ఖమ్మం వారి ఆధ్వర్యంలో నిర్వహించగా ఈ నమూనా పరీక్షకు 160 మంది విద్యార్థులు హాజరయ్యారు.ఈ పరీక్షలో అత్యంత ప్రతిభ పొందిన తొలి 40 మంది విద్యార్థులు కళాశాలలో ఉచితంగా కోచింగ్ ఏర్పాటు చేస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ గోపి తెలియ జేశారు. వైస్ ప్రిన్సిపాల్ వై మహేష్ కెరీర్ గైడెన్స్ సెల్ కన్వీనర్ డాక్టర్ ఎస్ బాబు టి ఎస్ కే సి కన్వీనర్ డాక్టర్ పద్మారాణి సతీష్ అకాడమీ డైరెక్టర్ జి సతీష్ అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## చినియా తండా అంగన్వాడి కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన సిడిపిఓ నిర్మల జ్యోతి

కల్లూరు, ఆగస్టు 3, ప్రభాత వార్త



కల్లూరు మున్సిపాలిటీ పరిధిలో ఉన్న చినియా తండ అంగన్వాడి కేంద్రాన్ని సోమవారం సిడిపిఓ నిర్మల జ్యోతి ఆకస్మికంగా తనిఖీ చేశారు. చినియా తండ అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో సిడిపిఓ మాట్లాడుతూ బిడ్డకు తల్లిపాలు అత్యంత ప్రాముఖ్యమని పుట్టిన వెంటనే వీలైనంత త్వరగాతల్లిపాలు పట్టించాలని మేధాశక్తి మరియు ఎటువంటి రుగ్మతలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తల్లులు హ్యాండ్ వాష్ పరిశుభ్రత పాటించాలని అవగాహన కల్పించారు. అదే విధంగా ఆగస్టు ఒకటో తేదీ నుండి ఏడో తేదీ వరకు ప్రతి అంగన్వాడీ కేంద్రంలో అన్నప్రాసన కార్యక్రమాలు సామాజిక కార్యక్రమాలు నిర్వహించి తల్లులకు తల్లిపాల గురించి శిశు మరణాల గురించి అత్యంత అవగాహన కల్పించడం జరుగుతుందని తెలియజేశారు. కల్లూరు సెక్టార్ సూపర్వైజర్ ఉష రాణి, అంగన్వాడి టీచర్ అచ్చుమ్మ, తల్లులు పిల్లలు పాల్గొన్నారు.

## పామ్ ఆయిల్ గేమ్ చేంజర్ మంత్రి తుమ్మలకు వేంసూరు మండల రైతులు ఆహ్వానం

వేంసూర్,ఆగస్టు 3,ప్రభాతవార్త.



ఆగస్టు రెండో వారంలో మా మండల పామాయిల్ రైతుల ఆత్మీయ సమావేశానికి మీరు తప్పకుండా రావాలని ఏం సూరు మండల పామాయిల్ రైతులు రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ని ఆహ్వానించారు. దమ్మపేట మండల పరిధిలోని గండుగులపల్లి గ్రామంలో సోమవారం ఉదయం వెంసూర్ మండల పామాయిల్ రైతులు, తుమ్మల అభిమానులు, సీనియర్ నాయకులు మంత్రి తుమ్మల ని కలిశారు. రాష్ట్రములో ఎక్కడా లేనివిధంగా మా ప్రాంత ప్రజలు అడిగిన వెంటనే వెంసూరు వద్ద ఎగ్జిట్ ఏర్పాటు చేశారని, కల్లూరు గూడెంపామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణం పూర్తి కావచ్చిందని, అలాగే మా పొలాలకు గోదావరి జలాలను అందించిన ఘనత మీదేనని ఈ సందర్భంగా ఆ ప్రాంత రైతులు తుమ్మలకి తెలిపారు. మేము మా ప్రాంత రైతులు పామాయిల్ పంటను వేయటం ద్వారా సంతోషంగా ఉన్నామని మా మండల రైతులు ఆత్మీయ సమావేశానికి మీరు తప్పక రావాలని వారు మంత్రి తుమ్మలను రైతులు ఆహ్వానించారు.

## ఒకే కాలనీ.. ఒకే పోలింగ్ బూత్!

**ఎన్నికల సంఘం ఆదేశాలపై బీజేపీ హర్షం**

**జిల్లా వ్యాప్తంగా అమలు చేయాలి బిజెపి నేతవీరంరాజు**

సత్తుపల్లి ఆగస్టు 3 ప్రభాతవార్తా



ష్ట్రవ్యాప్తంగా ఓటరు జాబితా సవరణ కార్యక్రమం జరుగుతున్న వేళ, ఒకే కుటుంబం ఒకే కాలనీ ఓట్లు వేర్వేరు వార్డులు, పోలింగ్ బూత్‌లలో చెల్లాచెదురుగా ఉండటపై బీజేపీ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్ణి వీరంరాజు చేసిన కృషికి సత్ఫలితం లభించింది.గతంలో ఆయన చేసిన విజ్ఞప్తికి స్పందించిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఈ సమస్యనుపరిష్కరించాలని ఖమ్మం జిల్లా కలెక్టర్‌ను, జిల్లా ఎన్నికల అధికారిని ఆదేశించారని అన్నారు. అయితే అప్పట్లో క్షేత్రస్థాయిలో అమలు కాపోవటంతోపూర్తిస్థాయిలో అమలయ్యేలా మరోసారి సీఈఓదృష్టికితీసుకెళ్లడంతో, అధికారులు తక్షణ చర్యలకు ఉపక్రమించారు. ఈ మేరకు స్పందించిన రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారికి, జిల్లా కలెక్టర్‌కు వీరంరాజు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.సత్తుపల్లినియోజకవర్గంలోని అన్ని గ్రామాలతో పాటు ఖమ్మం జిల్లాలోని ప్రతి గ్రామంలోనూ ఈ విధానం ఖచ్చితంగా అమలయ్యేలా జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. కింది స్థాయి అధికారులు సైతం ఈ ఆదేశాలను అమలు చేసి ఓటర్ల ఇబ్బందులు తొలగించాలని వీరంరాజు విజ్ఞప్తి చేశారు.ఆక్రమణలకు గురవుతున్న ఆర్ అండ్ బి రోడ్డు....సత్తుపల్లి టు విజయవాడ వెళ్లే రహదారి మెట్ట ఆంజనేయ స్వామి గుడి దాటిన తర్వాత ఆర్ అండ్ బి పాత రోడ్డు ఆక్రమణ గురవుతున్న సంబంధిత ఆర్ అండ్ బి, సింగరేణి అధికారులు సైతం పట్టించుకోవడం లేదని బిజెపి నేత భాస్కర్ని వీరంరాజు ఆరోపిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సైతం 33 అడుగులు రోడ్డు వెడల్పు ఉండగా ఈ ప్రధాన రోడ్డు మాత్రం అధికారుల నిరక్ష ్యంల్ల వల్ల ఆక్రమణ ఏకంగా 20 అడుగుల కే ఉందని దీనివల్ల వాహనదారులకు రాకపోకలకు ఇబ్బంది కలుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కొత్త రోడ్డు నిర్మాణం వేగంగా జరుగుతున్నప్పటికీ ఈ పాత రోడ్డు ఆర్ అండ్ బి, సింగరేణి, వారుఎవరికి వాళ్లు మాకెందుకులే అని వదిలేస్తుంటే ప్రభుత్వ ఆస్తులు కళ్ళముందే అన్యాక్రాంతం అవుతుంటే అధికారులు ఉండి కూడా పట్టించుకోవడం లేదని వీరంరాజు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఇరు శాఖల అధికారులు స్పందించి ఆక్రమణలను తొలగించిరోడ్డుయధావిధిగా పునరుద్ధరించాలని, మండల రూరల్ అధ్యక్షులు సాలి శివకృష్ణతో, వీరంరాజు, రోడ్ని పరిశీలించి వారు అధికారులను కోరుతున్నారు.

## ప్రారంభమైన అల్పాహార పథకం

కల్లూరు, ఆగస్టు 03, ప్రభాత వార్త



ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన అల్పాహారం అందించడంతో పాటు విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచడం కోసం ఉద్దేశించిన సీఎం బ్రేక్ ఫాస్ట్ పథ్నక సోమవారం నుండి కల్లూరు మండలం లో ప్రారంభమైంది. కార్యక్రమంలో భాగంగా సోమవారం విద్యార్థులకు రాగి ఇడ్లీ, పాలు అందజేశారు.

## కాకర్లపల్లి పంచాయతీలో దోమల మందు స్ప్రే చేయిస్తున్న సర్పంచ్

సత్తుపల్లి జులై 3 ప్రభాత వార్త



మండల పరిధిలోని మేజర్ పంచాయతీగా ఉన్నకాకర్లపల్లి గ్రామ పంచాయతీలో రానున్న వర్షాకాలం దృష్ట్యా పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని సర్పంచి పొదిలి మారే శ్వరరావు ఆధ్వర్యంలో సోమవారం దోమల మందు స్ప్రే చేయించారు. పంచాయతీలోని వీధిలోని ప్రజలు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని లేని పక్షంలో రానున్న వర్షాకాలం సీజన్లో దోమలు చేరి వివిధ రకాల వ్యాధులు సంక్రమించే అవకాశం ఉన్న దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలని సర్పంచ్ ప్రజలను కోరారు. దోమల మందు స్ప్రే తో పాటు గ్రామంలో ఖాళీ ప్రదేశాల్లో, వీధుల్లో పెరిగిన పిచ్చి మొక్కలు పెరగకుండాసైతం మందు స్ప్రే చేయడం జరిగింది.అలానే గ్రామ ప్రజలకి వర్షాకాలం దృష్ట ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఇంకా ఊరికి కావలసిన జాగ్రత్తలు తీసుకుంటా మనీ ప్రజలకి వివరించారు .అదే విధంగా ఇంకా ఎటువంటి సమస్యలు ఉన్న తనదృష్టికి తీసుకురావాలి అని గ్రామ ప్రజలను సర్పంచ్ మారే శ్వరరావు కోరటం జరిగింది. ఉప సర్పంచ్ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు...

# మృతుల కుటుంబాలను పరామర్శించిన కందాళ

**నేలకొండపల్లి, ఆగస్టు 3 ప్రభాతవార్త:**

ఇటీవల అనాసారం గ్రామంలో మృతి చెందిన పాలేరు డివిజన్ ఆత్మ కమిటీ మాజీ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు జోగుపర్తి వీరభద్రయ్య కుటుంబాన్ని సోమవారం పాలేరు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి పరామర్శించారు. మృతుడు జోగుపర్తి వీరభద్రయ్య చిత్రపటంకు ఆయన పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మృతుడు వీరభద్రయ్య కుటుంబానికి ఆయన తన ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని తెలిపారు. అలాగే, ఇటీవల మృతి చెందిన జోగుపర్తి వీరయ్య కుటుంబాన్ని పాలేరు మాజీ



శాసనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి పరామర్శించారు. మృతుడు జోగుపర్తి వీరయ్య చిత్రపటం కు ఆయన పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, నేలకొండపల్లి గ్రామ సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి, కోనాయిగూడెం గ్రామ సర్పంచ్ కోటి సైదారెడ్డి, నాచేపల్లి పిఏసిఎస్ అధ్యక్షుడు తన్నీరు సత్యనారాయణ, తిరుమలాపురం గ్రామ సర్పంచ్ కమ్మదన ప్రవీణ్ రాజేశ్వరపురం గ్రామ సర్పంచ్ దండా రంగయ్య, మండల బిఆర్ఎస్ నాయకులు షేక్. హుస్సేన్, ఎండి.వాజిద్, వెంకటనారాయణ, చాగంటి మధుసూదనరావు, కొండా కనక ప్రసాద్, పగిడికత్తుల రాంబాబు, మాదాసు ఆదాం తదితరులు పాల్గొన్నారు.

## యువత సామాజిక సేవలో ముందుండాలి : రాయల

**నేలకొండపల్లి, ఆగస్టు 3 ప్రభాతవార్త :**



యువత సామాజిక సేవలో ముందుండాలని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు వెల్లడించారు. సోమవారం యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి బచ్చలకూరి నాగరాజు పుట్టిన రోజు వేడుకలు నిర్వహించారు. బర్త్ డే కేక్ ను ఆయన కట్ చేసి బచ్చలకూరి నాగరాజుకు తినిపించారు. పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న పలు సంక్షేమ కార్యక్రమాల పై యువత విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. ప్రతీ ఒక్కరూ పుట్టిన రోజు సందర్భంగా మొక్కలు నాటాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో బచ్చలకూరి నాగరాజు తో పాటు రాష్ట్ర యూత్ కాంగ్రెస్ కార్యదర్శి జెర్రిపోతుల అంజని, రాయగూడెం సర్పంచ్ బోయిన వేణు, యూత్ కాంగ్రెస్ నాయకులు షేక్ సైదా, షేక్ మహబూబుపాషా, లాల్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయం భూములను కాపాడండి..!

**నేలకొండపల్లి, ఆగస్టు 3 ప్రభాతవార్త:**

దేవాలయం భూములను కాపాడాలని అమ్మగూడెంకు చెందిన అడపాల రమేష్ సోమవారం కలెక్టర్ కు వినతి పత్రంను అందించారు. రాజేశ్వరపురం గ్రామానికి చెందిన శ్రీరాజగోపాలస్వామి దేవాలయంకు సర్వే నెంబర్ 258 లో 17.12 ఎకరాలు, సర్వే నెంబర్ లో 263 లో 3,29 ఎకరాలు, సర్వే నెంబర్ 264 లో 15.12 ఎకరాలు మొత్తం 36.13 ఎకరాలు భూమి ఉంది. దేవాలయం భూములను కొంత మంది భూఆక్రమణ చేయటంతో పాటు మరి కొంత మంది ఏకంగా ఆక్రమణతో పాటు విక్రయాలు కూడ చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. దేవాలయం భూముల లో బోర్లు కూడా వేశారని ఆరోపించారు. భూమిలో నుంచి పైపులైన్లు దర్జాగా వేసుకున్నారన్నారు. దేవాలయంకు చెందిన భూమి ని ఆక్రమణ చేసి విక్ర యాలు చేపడుతున్న వారి పై సమగ్ర విచారణ చేసి దేవాలయం భూమిని స్వాధీనం చేసుకుని, దేవాలయం భూములను కాపాడాలని, ఆక్రమణదారుల పై తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## తీజ్ వేడుకల్లో పాల్గొన్న కందాళ



**కూసుమంచి, ఆగస్టు 3 (ప్రభాతవార్త) :**

రాజుపేట స్వగ్రామంలో సోమవారం నిర్వహించిన తీజ్ ఉత్సవాల్లో మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి పాల్గొని గిరిజన సాంప్రదాయ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాలకు ఖితీజ్ఖి పండుగ ప్రతీక అని కొనియాడారు. లంబాడీల ఆచార వ్యవహారాలు ఎంతో విశిష్టమైనవని, ప్రతి ఒక్కరూ గిరిజన సంస్కృతిని గౌరవించి కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం భక్తిశ్రద్ధలతో నిర్వహించిన పూజల్లో పాల్గొని, అక్కడి యువతులు, మహిళలు పాడిన సాంప్రదాయ పాటలు, నృత్యాలను తిలకించి వారిని అభినందించారు.

## బీఆర్ఎస్ సర్పంచుల సంఘం మండల అధ్యక్షునిగా భిక్షంనాయక్



**కూసుమంచి, ఆగస్టు 3 (ప్రభాతవార్త) :**

కూసుమంచి మండల బీఆర్ఎస్ సర్పంచ్ ల సంఘం మండల అధ్యక్షునిగా గుర్వాయిగూడెం సర్పంచ్ బాణోత్ భిక్షంనాయక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కూసుమంచి మండల రాజుపేట గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, ముఖ్య నాయకుల ఆత్మీయ సమ్మేళన సమావేశానికి సోమవారం పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి సమక్షంలో మండలంలో బీఆర్ఎస్ పార్టీకి ప్రాతినిధ్యం వహించే సర్పంచ్ లు 12మంది ఏకగ్రీవంగా భిక్షంనాయక్ ను ఎన్నుకున్నట్లు పార్టీ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా భిక్షంనాయక్ మాట్లాడుతూ మండలంలో బీఆర్ఎస్ పార్టీకి ప్రాతినిధ్యం వహించే ప్రజాప్రతినిధులంతా ఐక్యంగా ఉండి సమస్యలు పరిష్కరించుకోవాలని కోరారు. గ్రామాలలో పార్టీ బలోపేతమే లక్ష్యంగా ముందుకెళ్లాలన్నారు. ఎక్కడ సమస్య ఉత్పన్నమైనా ముక్తకంఠంతో నిరసన తెలపడంతోపాటు, ఒకరికొకరు సహాయసహకారాలు అందించుకోవడమే ఈ సంఘం ముఖ్య ఉద్దేశం అన్నారు. అధ్యక్షునిగా బాణోత్ భిక్షంనాయక్ గుర్వాయిగూడెం, ఉపాధ్యక్షులుగా ఇద్దరు సర్పంచ్ లను జక్కేపల్లి ఎస్సీ కాలనీ సర్పంచ్ తంగెళ్ల లక్ష్మణ్, గైగొళ్లపల్లి సర్పంచ్ బాదావత్ అనూష, ప్రధానకార్యదర్శిగా కార్యదర్శిగా ఈశ్వరమాదారం సర్పంచ్ కొలిశెట్టి శ్రీనివాస్, సహాయ కార్యదర్శిగా జుజ్జులరావుపేట సర్పంచ్ దాట్ల సదీష్, కోశాధికారిగా భగత్ వీడు సర్పంచ్ భూక్యా వసంత, గౌరవ అధ్యక్షునిగా నల్లబోలు చంద్రారెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కమిటీలో ఉన్న సర్పంచ్ లతో పాటు మిగతా గ్రామాల సర్పంచ్ లు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద విద్యార్థికి ఆర్థిక సహాయం

**నేలకొండపల్లి, ఆగస్టు 3 ప్రభాతవార్త:**

ఓ నిరుపేద విద్యార్థికి ఉన్నత చదువులకు ఉపాధ్యాయురాలు అండగా నిలిచి ఆదర్శంగా నిలిచింది. రాయగూడెం గ్రామ లోని ప్రభుత్వ పాఠశాల నందు గత ఏడాది పదో తరగతిలో అత్యంత ప్రతిభ కనపరిచిన విద్యార్థి కె.పృథ్వీ చరణ్ కు ఆ పాఠశాల ఉపాధ్యాయురాలు బాసటగా నిలిచింది. పేదరికం వలన విద్య ఆగకూడదని సరస్వతీ పుత్రుడుకు ఉన్నత విద్యను అందించేందుకు హిందీ ఉపాధ్యాయురాలు వి.మాధవీలత ముందుకొచ్చింది. ఉన్నత చదువుల కోసం నేనున్నాను అంటూ ఉపాధ్యాయురాలు దాతృత్వం ను చాటుకుంది. ఆ విద్యార్థి ఇంటర్ చదువుల కోసం రూ.80 వేల నగదు ను సోమవారం ఆర్థిక సహాయంగా అందజేసి తన ఔన్నత్యాన్ని చాటుకున్నారు. ఉపాధ్యాయురాలు మాధవిలతను పలువురు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో రాయగూడెం ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బీ.వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు సుంతరమోని నాగార్జున, బెల్లంకొండ సత్యనారాయణ, జీ.రాజు, బీ.నాగేశ్వరరావు, బీ.తిరుమలప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.






## 5 నుంచి సమగ్ర భూ సర్వే గ్రామ సభలు

**నేలకొండపల్లి, ఆగస్టు 3 ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర భూ సర్వే పై అవగాహన కల్పించేందుకు ఈనెల 5వ తేదీన నుంచి గ్రామ సభలు నిర్వహించనున్నట్లు నేలకొండపల్లి మండల తహశీల్దార్ పి.రాంప్రసాద్ వెల్లడించారు. సోమవారం నేలకొండపల్లి లోని మండల తహశీల్దార్ కార్యాలయం నందు స్థానిక విలేకరులతో తహశీల్దార్ పి.రాంప్రసాద్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సర్వే, సరిహద్దుల చట్టం ప్రకారం భూ సర్వే చేసేందుకు మండలం లోని పలు గ్రామాలను ఎంపిక చేసినట్లు తెలిపారు. భూ సర్వే చేసే విధానం పై అవగాహన కల్పించేందుకు గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ నెల 5వ తేదీన కొంగర (రైతు వేదిక), తిరుమలాపురం ( గ్రామ పంచాయతీ కార్యాలయం), రామచంద్రాపురం (గాంధీ సెంటర్) లలో సభలు నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ నెల 6 వ తేదీన చందాపురం(అనాసాగారం, గ్రామ పంచాయతీ కార్యాలయం ), ఆచార్లగూడెం ( గ్రామపంచాయతీ కార్యాలయం). కోనాయిగూడెం (గ్రామపంచాయతీ కార్యాలయం) లలో సభలు జరగనున్నట్లు తెలిపారు. గ్రామ ప్రజలు, రైతులు పాల్గొని భూ సర్వే పై అవగాహన కల్పించుకోవాలని ఆయన తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ ఆలస్యం మధుసూధనరావు తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి



**నేలకొండపల్లి, ఆగస్టు 3 ప్రభాతవార్త:**

సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ మాధవి వెల్లడించారు. సోమవారం కొత్తకొత్తూరు గ్రామ పంచాయతీ కార్యాలయము నందు ఉచిత వైద్య శిభిరం ను నిర్వహించారు. ఈ వైద్య శిభిరంలో రోగులకు వివిధ వైద్య పరీక్షలు నిర్వహించారు. మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ మాధవి మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని చెప్పారు. బయట ఆహార పదార్థాలను తినకుండా సాధ్యమైనంత వరకు ఇంటి ఫుడ్ కు ప్రాధ్యానత ఇవ్వాలని చెప్పారు. మన చేతుల్లోనే మన ఆరోగ్యం ఉందన్న విషయంను తెలుసుకోవాలని ఆమె అన్నారు. దోమ పుట్టకుండా, కుట్టకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో కొత్తకొత్తూరు గ్రామ సర్పంచ్ మాళోత్ కళావతి, ఉప సర్పంచ్ వల్లాల రాధాకృష్ణ, గ్రామ పంచాయతీ కార్యదర్శి గుండు రవి, ఏఎన్ఎం రమణ, సూపర్వైజర్ విజయకుమారి, ఆశా కార్యకర్త అరుణ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన దర్బార్‌లో 150కిపైగా అర్జీలు

**పూర్తి వివరాలతో దరఖాస్తులు చేయాలి**

**అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు**

**ఆన్‌లైన్‌లో నమోదు చేసి విడతల వారీగా పరిష్కారం**

**ఏపీఓ డేవిడ్ రాజ్**

భద్రాచలం, ఆగస్టు 3( ప్రభాతవార్త )

గిరిజన దర్బార్‌లో అర్జీలు సమర్పించే గిరిజనులు తమ సమస్యలను స్పష్టంగా వివరించి, అవసరమైన గుర్తింపు పత్రాలతో దరఖాస్తులు చేయాలని సహాయ ప్రాజెక్టు అధికారి (జనరల్) డేవిడ్ రాజ్ సూచించారు. అర్హులైన ప్రతి గిరిజన కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా యూనిట్ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. సోమవారం భద్రాచలం



ఐటీడీఏ సమావేశ మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్‌లో ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అధికారిక పనుల నిమిత్తం అందుబాటులో లేకపోవడంతో, డీడీ ట్రైబల్ వెల్ఫేర్ చందన, ఎస్‌డీసీ ఆనంద్ కుమార్, ఆర్‌సీఓ అరుణకుమారి, ఏడీఎంహెచ్‌వో సైదులుతో కలిసి డేవిడ్ రాజ్ గిరిజనుల నుంచి అర్జీలు స్వీకరించారు. దర్బార్‌లో పోడు భూముల సమస్యలు, భూ వివాదాలు, ట్రైకార్ సబ్సిడీ రుణాలు, స్వయం ఉపాధి రుణాలు, కిరాణా, ఫ్యాన్సీ దుకాణాల ఏర్పాటు, సౌర విద్యుత్, విద్యుత్ కనెక్షన్లు, బోరు మోటార్లు, ఒంటరి మహిళలు-వితంతువులకు ఆర్థిక ప్రోత్సాహకాలు, రైతు రుణాలు, ఉపాధి శిక్షణలు, గురుకుల, ఈఎంఆర్‌ఎస్ ప్రవేశాలు, ఉన్నత విద్యకు ఆర్థిక సహాయం, ఆశ్రమ పాఠశాలల సమస్యలు, చేపల సంఘాల ఏర్పాటు తదితర అంశాలపై గిరిజనులు దరఖాస్తులు సమర్పించారు. ఈ దర్బార్‌లో 150కుపైగా అర్జీలు అందాయని, వాటన్నింటినీ ఆన్‌లైన్‌లో నమోదు చేసి విడతల వారీగా పరిశీలించి అర్హులైన వారికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు చేపడతామని డేవిడ్ రాజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవనాధికారి ఉదయ్ కుమార్, ఏఓ సున్నం రాంబాబు, ఏపీఓ పవర్ వేణు, మిషన్ భగీరథ ఏఈఈ వసుంధర, మేనేజర్ ఆదినారాయణతో పాటు వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## గిరిజన సేవలే లక్ష్యం

**ఐటిడిఏ ఉద్యోగులకు పీఓ రాహుల్ పిలుపు**

**సంక్షేమ పథకాలు సత్వరంగా అందించాలి**

**నూతన ఉద్యోగుల సంఘం ప్రతినిధులకు అభినందనలు**

భద్రాచలం, ఆగస్టు 3( ప్రభాతవార్త)

గిరిజనులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అవసరమైన సేవలు మరింత విస్తృతంగా, వేగంగా అందేలా ఐటిడిఏ ఉద్యోగులు కృషి చేయాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ సూచించారు. సోమవారం సాయంత్రం తన ఛాంబర్‌లో నూతనంగా ఏర్పాటైన తెలంగాణ రాష్ట్ర ఐటిడిఏ ఉద్యోగుల సంఘం ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడిన పీఓ రాహుల్, ఐటిడిఏ కార్యాలయానికి వచ్చే గిరిజనులకు యూనిట్ అధికారులు, సిబ్బంది త్వరితగతిన సేవలు అందించి వారి సమస్యలను సకాలంలో పరిష్కరించాలని కోరారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర ఐటిడిఏ ఉద్యోగుల సంఘంలో నూతనంగా ఎన్నికైన పదాధికారులు, సభ్యులకు ఆయన అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, సంఘం వైస్ ప్రెసిడెంట్ రాంబాబు, జాయింట్ సెక్రటరీ ప్రభాకర్ రావు, కోశాధికారి సంతోష్, ఆదినారాయణ, కార్యవర్గ సభ్యులు శ్రీమతి సంధ్య, సాయిచంద్‌తో పాటు ఐటిడిఏ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.



## మణుగూరు భవిష్యత్తుకు చారిత్రక అవసరం

**పీకే ఓసీ2 డీప్ సైడ్ బ్లాక్ సింగరేణికి దక్కడం హర్షనీయం**

**పినపాక ఎమ్మెల్యే ఎమ్మెల్యే పాయం**

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 03:

సింగరేణి మణుగూరు ఏరియాలోని ఓసీ2 డీప్ సైడ్ బ్లాక్‌ను వేలంలో సింగరేణి సంస్థ దక్కించుకోవడం ఈ ప్రాంత భవిష్యత్తుకు చారిత్రక అవసరమని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన సోమవారం మణుగూరులో విలేకరులతో మాట్లాడారు. ఈ బ్లాక్‌ను సింగరేణికే కేటాయించాలని గతంలో అసెంబ్లీలో ప్రస్తావించడంతో పాటు సీఎం, డిప్యూటీ సీఎం, జిల్లా మంత్రుల దృష్టికి తీసుకెళ్లామని, ఆ కృషి నేడు ఫలించిందని తెలిపారు. ఇందుకు సహకరించిన సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ బ్లాక్ వల్ల బొగ్గు ఉత్పత్తి పెరుగుతుందని, సంస్థకు దీర్ఘకాలిక భవిష్యత్తుతో పాటు వేలాదిమంది కార్మికులకు ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి కొనసాగుతుందని, స్థానిక యువతకు అవకాశాలు పెరుగుతాయని పేర్కొన్నారు. వ్యాపార, రవాణా రంగాలు అభివృద్ధి చెంది స్థానిక ఆర్థిక వ్యవస్థ బలోపేతమవుతుందన్నారు. రాబోయే రోజుల్లో మణుగూరు అభివృద్ధికి మరిన్ని పరిశ్రమలు, ఉపాధి అవకాశాలు తెచ్చేందుకు కృషి చేస్తామని ఆయన తెలిపారు.

# సీతారామ దొంగలు దొరికారు









**మట్టి లోడు తో పట్టుబడ్డ లారీ**

**లోడింగ్ ప్రాంతంలో రెండు ఎక్సవేటర్లు ,లారీ స్వాధీనం**

**పోలీసులకు పిర్యాదు చేసిన సీతారామ అధికారులు**

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 3

సీతారామ ప్రాజెక్టు లో దొంగతనానికి పాల్పడుతున్న మట్టి దొంగలు సోమవారం రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డారు. " ఇసుక రీచ్ లు నడవాలంటే సీతారామ చల్లగా ఉండాలి" అనే శీర్షిక న ప్రభాతవార్త లో గత నెల 26 న ప్రచురితమైన కథనంతో సీతారామ అధికారులు అప్రమత్తం అయ్యారు. వేలాది లారీల సీతారామ కాల్వల మట్టి, భారీ బౌల్డర్స్ ను ఇసుక రీచ్ లకు ,భారీ కాంట్రాక్ట్ లు చేస్తున్న బడా కాంట్రాక్టర్లకు లారీ రూ 13 వేల రూపాయలకు అమ్ముకున్న దొంగ కు సంబంధించిన యంత్రాలు ,లారీ ని సీతారామ అధికారులు సంఘటనా స్థలం వద్ద అధికారులు పట్టుకున్నారు. తమ పరిధిలో ఎటువంటి అనుమతులు లేకుండా మట్టి తరలించటాన్ని తీవ్రంగా పరిగణించిన సీతారామ అధికారులు పక్కా సమాచారంతో లోడింగ్ జరుతున్న మట్టి లారీని, లోడింగ్ కు ఉపయోగించిన రెండు ఎక్సవేటర్లు పట్టుకోగా ,లారీ డ్రైవర్, మిషన్ ఆపరేటర్ లు వాటిని అక్కడే వదిలి పారిపోయినట్లు అధికారులు తెలిపారు. ఈ సంఘటన పై అశ్వాపురం పోలీస్ స్టేషన్లో సీతారామ అధికారులు రాతపూర్వక పిర్యాదు చేసినట్లు తెలిపారు.

## అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

**-జిల్లా కలెక్టర్ దివాకర్ టి ఎస్.**

**-ప్రజావాణిలో ప్రజల అర్జీలను స్వీకరించిన జిల్లా కలెక్టర్**

కలెక్టరేట్, ఆగస్టు 3 (ప్రభాతవార్త)



ప్రజలు తమ సమస్యలు తెలిపి సమర్పించిన దరఖాస్తులను పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్ జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ, అదనపు కలెక్టర్ పి శ్రీనివాస్‌రెడ్డిలతో కలిసి ప్రజల అర్జీలను స్వీకరించారు. ఖానాపురం హవేలీ శివారు టేకులపల్లికి చెందిన వి.వెంకటయ్య ఈ నెల తనకు వృద్ధాప్య పింఛన్ డబ్బులు తమకు జమ కాలేదని, తమ బ్యాంకు ఖాతాలో ఆ డబ్బులు జమచేయాలని కోరి దరఖాస్తు చేసుకోగా, పిడి.ఆర్ డి ఒకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఖమ్మం నగరం 44వ డివిజన్ లెనిన్‌నగర్ చెందిన ఎస్ కె నాజియా తన కుమార్తె తలసేమియా వ్యాధితో బాధపడుతున్నారని, తమ కుమార్తెకు పింఛన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, పిడి డిఆర్డిఓ, సోర్సుకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం అర్బన్ మండలం కొత్తూరు గ్రామానికి చెందిన ఎం సూర్యప్రకాష్, రాపిరెడ్డి ఖమ్మం దేవరపల్లి హైవే ధంసలాపురం ఎంట్రీ ఎగ్జిట్ వద్ద ఉన్న తమ భూమికి దారి ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, పిడి ఎన్ హెచ్ అధికారులకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. నేలకొండపల్లి మండలం నాచేపల్లి గ్రామానికి చెందినవి రామకృష్ణ తాను పిజి చదువుతున్నాను తనకు కంటికి సంబంధించిన దివ్యాంగత్వం ఉందని, నాకు ఏదైనా ఉపాధి చూపించాలని కోరుతూ దరఖాస్తు చేసుకున్న జిల్లా ఉపాధి అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్, వీఆర్వో సిహెచ్ రామ్మూర్తి, జడ్పీ సీఈవో దీక్షా రైన, జిల్లా అధికారులు కలెక్టరేట్ పి ఓ శ్రీనివాస్ ప్రజలు పాల్గొన్నారు.

# జేవిఆర్‌ఓసిలో విజయోత్సవ సంబరాలు

**హాజరైన సింగరేణి జిఎం వెంకటాచారి**

సత్తుపల్లి ఆగస్టు 3 ప్రభాతవార్త

2025 సంవత్సరంలో జరిగిన 56వ వార్షిక రక్షణ పక్షోత్సవ పోటీలను సింగరేణి కంపెనీ వ్యాప్తంగా నిర్వహించిన ఈ పోటీల్లో ఓసీ కేటగిరీ!!1 విభాగంలో జేవిఆర్ ఓసీ మొదటి బహుమతి కైవసం చేసుకోవడం జరిగింది. రామగుండం। ఏరియాలో బహుమతి ప్రధానోత్సవం లో ట్రోఫీ సర్టిఫికెట్స్ తో బహుమతులను ప్రధానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా జేవిఆర్ ఓసీ లో సోమవారం విజయోత్సవ సంబరాలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి చీఫ్ గెస్ట్ గా ఏరియా జనరల్ మేనేజర్ సరికొండ. వెంకటాచారి , ప్రాజెక్ట్ ఆఫీసర్, జె వి ఆర్ ఓసీ ప్రహ్లాద్ , ప్రాజెక్ట్ ఇంజనీర్ జె వి ఆర్ ఓసీ డి శ్రీనివాస రావు , సేఫ్టీ ఆఫీసర్, ఎస్ఓఎం జె వి ఆర్ ఓసీ బి రాజేశ్వర రావు, జె విర్ ఓసీ సేఫ్టీ ఆఫీసర్ ఎస్ గోవింద్ , ఏఐటీయూసీ ఫిట్ సెక్రటరీ ఎస్ సుధాకర్ , ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్, బి. కోటేశ్వరరావు, వెల్ఫేర్ ఆఫీసర్ కె శ్రీనివాస్ , ఇతర అధికారులు కార్మికులు పాల్గొన్నారు.



# ఏకలవ్య పాఠశాలను సందర్శించిన ఎంపీడీవో సత్యనారాయణ

ములకలపల్లి ఆగస్టు 3 ప్రభాతవార్త :
మండల పరిధిలోని మూకమామిడి ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలను ఎంపీడీవో సత్యనారాయణ, పంచాయతీరాజ్ ఏఈ శ్రీనివాసరావు మరియు స్థానిక సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి తో కలిసి సోమవారం క్షేత్రస్థాయిలో సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని తరగతి గదులు, వంటగది, మరుగుదొడ్లు, మంచినీటి వసతులను వారు క్షుణ్ణంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు అందిస్తున్న భోజన నాణ్యతను, వంట గది పరిశుభ్రతను పరిశీలించారు. పాఠశాల నుంచి వచ్చే మురుగునీరు రైతుల పంట పొలాల కాలువలోకి వెళ్తుండటంతో ఎదురవుతున్న సమస్యను పరిశీలించిన ఎంపీడీవో, దీనికి తక్షణమే శాశ్వత పరిష్కారం చూపాలని పంచాయతీరాజ్ ఏఈ



శ్రీనివాసరావును ఆదేశించారు. అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ... విద్యార్థులకు పరిశుభ్రమైన వాతావరణం, మంచినీరు, నాణ్యమైన ఆహారం అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. పాఠశాలలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని, డ్రైనేజీ నీరు పొలాల్లోకి వెళ్లకుండా ప్రత్యామ్నాయ మార్గాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు. సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి మాట్లాడుతూ... డ్రైనేజీ సమస్యపై శనివారం స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ దృష్టికి తీసుకెళ్లగా, ఆయన వెంటనే స్పందించి సోమవారం అధికారులను పంపడం అభినందనీయమన్నారు. మన పిల్లల భవిష్యత్తు కోసం పాఠశాల అభివృద్ధి చాలా ముఖ్యమని, పంచాయతీ తరపున తగిన సహకారం అందిస్తామని చెప్పారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయ్ కుమార్ మరియు ఉపాధ్యాయులు పాఠశాలలో ఉన్న ఇతర సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురాగా, వాటిని ఉన్నతాధికారుల పరిశీలనకు తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# రహదారి నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

## కలెక్టర్‌కు సర్పంచ్ లావుడ్య పూర్ణ వినతి

లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 3 ప్రభాతవార్త:



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, లక్ష్మీదేవిపల్లి మండలం రేగళ్లపాడు (పెద్దతండా) గ్రామపంచాయతీ సర్పంచ్ లావుడ్య పూర్ణ సోమవారం జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం సమర్పించారు. రేగళ్ల నుండి కరకవాగు వరకు ఆర్ !! బి శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న రహదారి నిర్మాణ పనుల్లో షోల్డర్ల నిర్మాణానికి ప్రమాణాలకు విరుద్ధంగా చెరువు మట్టిని వినియోగిస్తున్నారని వినతిపత్రంలో పేర్కొన్నారు. నిబంధనల ప్రకారం రహదారి ఎంబాంక్‌మెంట్ నిర్మాణంలో అప్రూవ్డ్ బారో ఎర్త్ / సెలెక్టెడ్ ఎర్త్ మాత్రమే ఉపయోగించాలని, కానీ నాణ్యతలేని చెరువు మట్టిని వినియోగించడం వల్ల భవిష్యత్తులో రహదారి బలహీనపడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ అంశంపై సంబంధిత అధికారులతో వెంటనే క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించి, నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా పనులు చేపట్టేలా ఆదేశాలు ఇవ్వాలని సర్పంచ్ కోరారు. ప్రజాధనంతో నిర్మిస్తున్న రహదారులు దీర్ఘకాలం ప్రజలకు ఉపయోగపడేలా నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకూడదని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ గారు తగిన చర్యలు తీసుకుని, నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా రహదారి నిర్మాణ పనులు కొనసాగించేలా చర్యలు చేపట్టాలని సర్పంచ్ లావుడ్య పూర్ణ విజ్ఞప్తి చేశారు.

# మృతి చెందిన కార్మికుడికి పంచాయతీ ప్రభుత్వం నుండి ఆర్థిక భరోసా

ఆళ్లపల్లి 03 ఆగష్టు ప్రభాతవార్త:
మండల పరిధిలో రాయపాడు పంచాయతీ కార్మికుడు తుమ్మ రాంబాబు మృతి చెందడంతోఎంపీడీఓ శ్రీనివాస్ గ్రామపంచాయతీ సర్పంచ్ చిన్న పాపయ్య వారి కుటుంబాన్ని పరామర్శించారు. మృతుని అంత్యక్రియలకు గ్రామపంచాయతీ నుండి పదివేల రూపాయలు నగదును బాధ్యత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పంచాయతీలో పనిచేస్తూ విధి నిర్వహణలో భాగంగా రాంబాబు మృతి చెందడంతో చాలా బాధాకరమని అది తీరని లోటు అని గ్రామ శుభ్రతకు నిరంతరం శ్రమించిన ఆ కార్మికుని సేవలు మరవలేవని వారి కుటుంబంలో గ్రామపంచాయతీలో కార్మికులుగా తీసుకుంటామని ప్రభుత్వం తరపున స్థానిక అధికారులు వారి కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద మృతిని కుటుంబానికి అత్యవసర అవసరాల కోసం 20వేల రూపాయలు ఆర్థిక సహాయం కింద మంజూరు చేయడానికి ప్రతిపాదనలు పంపించామని అన్నారు. మృతుడి భూమి ఉండి పట్టా ఉంటే ఆ కుటుంబానికి రైతు బీమా పథకం వర్తింపజేసే విధంగా చూస్తామని కుటుంబ సభ్యులు త్వరగా బీమా పరిహారం కోసం తగిన పత్రాలు అందజేస్తే రైతు బీమా వచ్చే విధంగా చేస్తామని హామీ ఇచ్చారు

# 35 వ రోజు కేటీపీఎస్ ఉద్యోగులు నిరసనలు

పాల్వంచ టౌన్, ఆగస్టు 3 ప్రభాతవార్త:



తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు మేరకు, రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ లో ప్రైవేటీకరించే ప్రతిపాదనను వ్యతిరేకిస్తూ 35వ రోజు కేటీపీఎస్ లో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ సెంటర్ లో పెద్ద ఎత్తున ఉద్యోగులు నినాదాలు చేసి నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ఇంజనీర్లు, ఉద్యోగులు, కార్మికులు, ఆర్టిసన్లు పాల్గొని ప్రభుత్వ ప్రైవేటీకరణ విధానాలను తీవ్రంగా ఖండించారు. విద్యుత్ రంగంలో ప్రైవేటీకరణ వల్ల ప్రజలపై అదనపు ఆర్థిక భారం పడటమే కాకుండా, ప్రభుత్వ రంగ విద్యుత్ సంస్థల సామర్థ్యం, భద్రత మరియు ప్రజా ప్రయోజనాలు దెబ్బతినే ప్రమాదం ఉందని నాయకులు పేర్కొన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో జాక్ చైర్మన్ రాజేందర్, కన్వీనర్ ఎస్.కె. యస్సీన్, జేఏసీ నాయకులు ఉమామహేశ్వర రావు, బ్రహ్మాజీ, మడకం శ్రీనివాసరావు, రాజేష్, తిరుపతి, అఖిల్, మహేష్, రఘువీర్, డోలి శ్రీనివాస రావు, రాధాకృష్ణ, కేశబోయిన కోటేశ్వరరావు, వెంపటి వెంకటేశ్వర్లు, నరసింహారావు, సయ్యద్, చంద్ర శేఖర్, ప్రకాష్, పావని, లక్ష్మి, వాహిని పాల్గొన్నారు.

# 9న ఆదివాసి మహాసభకు అధిక సంఖ్యలో కదలండి

ఆళ్లపల్లి 03 ఆగస్టుప్రభాతవార్త:
మండల కేంద్రంలో మర్కోడు గ్రామపంచాయతీ పరిధిలో పెద్దూరు గ్రామంలో శ్రీ కొమరం వారి విల వెల్పుల శ్రీరెక్కల రామక్క ఆలయ సన్నిధిలో సోమవారం ఆదివాసుల తొమ్మిది తెగల సమన్వయకర్త చైర్మన్ చుంచురామకృష్ణ ఆధ్వర్యంలో ఆదివాసులు మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం చైర్మన్ చుంచు రామకృష్ణ మాట్లాడుతూ ఈనెల 9న ప్రపంచ ఆదివాసి దినోత్సవ సందర్భంగా రాజ్యాంగం కల్పించిన ఆదివాసి హక్కులను పరిరక్షించుకుందామని ఐదవ షెడ్యూల్ పీసా చట్టం అటవి హక్కుల చట్టం సంపూర్ణంగా అమలు చేసే విధంగా ప్రభుత్వాలను డిమాండ్ చేద్దామని ఆదివాసి హక్కులను కాలరాసే ప్రభుత్వాన్ని ఐక్యంగా పోరాడి మన హక్కులను మనం సాధించుకుందామని ఈనెల 9న కొత్తగూడెం జిల్లాలో జరగనున్న మహాసభకు ఆదివాసి ప్రజలు యువత ఉద్యోగులు మహిళలు ప్రజాస్వామ్య వాదులు మేధావులు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని ఈ మహాసభను విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పెనగట్ల పాపారావు ఏ డబ్ల్యు సి కార్యదర్శి జోగా రాంబాబు ఆదివాసి జె ఎ సి మండల అధ్యక్షులు పాయం రమేష్ నరసింహారావు సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# సీబీఎస్ఈ క్లస్టర్-7 క్రీడల్లో నవభారత్ విద్యార్థుల ప్రతిభ

## అథ్లెటిక్స్‌లో పతకాల పంట

## వాలీబాల్‌లో రన్నరప్‌గా నిలిచిన జట్టు

పాల్వంచ,ఆగస్టు 3,ప్రభాత వార్త:



సీబీఎస్ఈ ఆధ్వర్యంలో నిర్వహించిన క్లస్టర్-7 క్రీడా పోటీల్లో నవభారత్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచి పాఠశాలకు పేరు ప్రతిష్ఠలు తీసుకొచ్చారు. హైదరాబాద్‌లోని నల్లమల్లారెడ్డి ఫౌండేషన్ పాఠశాలలో జూలై 25 నుంచి 30 వరకు జరిగిన సీబీఎస్ఈ క్లస్టర్-7 అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన 455 పాఠశాలలు పాల్గొన్నాయి. ఈ పోటీల్లో నవభారత్ పబ్లిక్ స్కూల్ విద్యార్థిని ఆర్.అభిజ్ఞ అండర్-19 విభాగంలో 400 మీటర్ల పరుగు పందెంలో స్వర్ణ పతకం, 200 మీటర్ల పరుగు పందెంలో రజత పతకం సాధించింది. మరో విద్యార్థిని ఎన్. అనుశ్రీ అండర్-19 జావెలిన్ త్రోలో కాంస్య పతకం గెలుచుకుంది. ఈ విద్యార్థులకు ఫిజికల్ డైరెక్టర్ కమ్ అథ్లెటిక్స్ కోచ్ ఎస్.పవన్ కళ్యాణ్ శిక్షణ అందించారు. అదేవిధంగా గద్వాల్‌లోని ఎస్సార్ విద్యానికేతన్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో జూలై 29 నుంచి ఆగస్టు 1 వరకు జరిగిన సీబీఎస్ఈ క్లస్టర్-7 వాలీబాల్ టోర్నమెంట్‌లో తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన 320 జట్లు పోటీపడ్డాయి. అండర్-17 విభాగంలో నవభారత్ పబ్లిక్ స్కూల్ జట్టు అద్భుత ఆటతీరును ప్రదర్శించి ఫైనల్‌కు చేరి రన్నరప్‌గా నిలిచింది. జట్టులో లిఖిత్, హర్షిత్, శివరామకృష్ణ, ధార్మిక్, హృతిక్, నవాజ్, కృష్ణచైతన్య, హరీష్ సింగ్, చరితార్థ్, హర్షిత్ చరణ్, సాయి సూర్య, ఇశాంత్ సభ్యులుగా ఉన్నారు. ఈ జట్టుకు ఫిజికల్ డైరెక్టర్ అండ్ కోచ్ ఎన్.లక్ష్మి శిక్షణ అందించారు. విజేత విద్యార్థులను పాఠశాల హెచ్ఆర్ డీజీఎం అండ్ కరస్పాండెంట్ బి.శ్రీనివాసరావు, ప్రిన్సిపల్ ఎన్.వి.కె.ప్రసాద్, సీనియర్ జోన్ కోఆర్డినేటర్ గోమతి, ఫిజికల్ డైరెక్టర్లు, కోచ్‌లు ఎన్.లక్ష్మి, ఎస్. పవన్ కళ్యాణ్, టీమ్ మేనేజర్ బి. జనక్ సింగ్లను అభినందించారు. భవిష్యత్తులో జాతీయ స్థాయిలోనూ మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డికి కృతజ్ఞతలు..

## వేలాది కార్మికుల ఉపాధికి భరోసా లభించిందన్న బీఎంఎస్

## పికే!! డీప్ సైడ్ ఎక్స్టెన్షన్ సింగరేణికి దక్కడం బీఎంఎస్ పోరాట ఫలితం

పి. మాధవ నాయక్

కొత్తగూడెం, ఆగస్టు 3 ప్రభాతవార్త:



మణుగూరులోని పికే!! డీప్ సైడ్ ఎక్స్టెన్షన్ ప్రాజెక్టు వేలం ద్వారా సింగరేణి సంస్థకు దక్కడం కార్మికుల విజయంగా అభివర్ణిస్తూ, ఇది బీఎంఎస్ నిరంతర పోరాటానికి ఫలితమే అని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (ఏబీకేఎంఎస్-బీఎంఎస్) కార్యదర్శి, నేషనల్ డస్ట్ ప్రివెన్షన్ కమిటీ సభ్యుడు పి. మాధవ నాయక్ పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ... సింగరేణి ప్రయోజనాల పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేసిన బీఎంఎస్ జాతీయ నాయకుడు కే. లక్ష్మారెడ్డి, అలాగే కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డికి యూనియన్ తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రాజెక్టు సింగరేణికే దక్కేలా కేంద్ర మంత్రి ప్రత్యేక చొరవ చూపారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని చెబుతూనే, ఈ ప్రాజెక్టు వేలంలో జెన్‌కోను పోటీదారుగా నిలపడం కార్మికుల్లో ఆందోళనకు కారణమైందన్నారు. ఈ అంశాన్ని బీఎంఎస్ ఎప్పటికప్పుడు కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లిందని, మణుగూరు ప్రాంత భవిష్యత్తు, సింగరేణి అభివృద్ధి దృష్ట్యా ఈ ప్రాజెక్టు సంస్థకే కేటాయించాలని పలుమార్లు విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. జూలై 19, 20 తేదీల్లో కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి సింగరేణి ప్రాంతాల్లో పర్యటించిన సమయంలో కూడా పికే!! డీప్ సైడ్ ఎక్స్టెన్షన్ ప్రాజెక్టును సింగరేణికే కేటాయించేలా చర్యలు తీసుకోవాలని బీఎంఎస్ తరపున ప్రత్యేకంగా కోరినట్లు వెల్లడించారు. ప్రస్తుతం ఈ ప్రాజెక్టు సింగరేణికి దక్కడం వల్ల మణుగూరు ప్రాంత అభివృద్ధితో పాటు వేలాది మంది కార్మికుల ఉపాధికి భరోసా లభించిందని, సింగరేణి భవిష్యత్తును కాపాడేందుకు రాజకీయాలకు అతీతంగా బీఎంఎస్ చేసిన పోరాటానికి ఇది నిదర్శనమని పి. మాధవ నాయక్ పేర్కొన్నారు.